కొమ్ము శ్రీనివాస్ 9666 023180, 8096 660656

తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
తెలుగు-వెలుగు
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 8096660656

సంపుటి :03, సంచిక :29 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం మే 12, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

# పిఓకెపై మోడీ సంచలన వ్యాఖ్యలు..

## - జెడి వాన్స్‌కు ప్రధాని స్పష్టం



**న్యూఢిల్లీ:మే11(తెలుగు - వెలుగు):** పాకిస్తాన్ మళ్లీ దాడి చేస్తే.. భారత్ ప్రతిస్పందన మరింత వినాశకరమైనదిగా, బలంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్‌తో చెప్పినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. పాకిస్తాన్‌తో ఉద్రిక్తతలను తగ్గించే ఒప్పందంపై జరిగిన చర్చల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆదివారం జెడి వాన్స్ ఫోన్ చేసి మాట్లాడారు.పాకిస్తాన్ భారతదేశంపై దాడి చేస్తే, ఈసారి మరింత బలంగా దాడి చేస్తామని మోడీ చెప్పినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కాశ్మీర్‌పై భారత్ వైఖరి స్పష్టంగా ఉందని, పాకిస్తాన్ నుండి పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పిఓకె) తిరిగి తీసుకురావడం మాత్రమే మిగిలి ఉందని ప్రధాని తెలిపారు. భారత్–పాకిస్తాన్ మధ్య ఎవరూ మధ్యవర్తిత్వం వహించాలని మేం కోరుకోవడం లేదని.. ఆపరేషన్ సిందూర్ ముగియలేదని చెప్పారు. పాకిస్తాన్ కాల్పులు జరపకపోతే, భారత్ కూడా సంయమనం పాటిస్తుందని ప్రధాని, జెడి వాన్స్ తో చెప్పినట్లు తెలుస్తోంది.



## ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్:మే11(తెలుగు - వెలుగు):** తెలంగాణలో టిజి ఎప్‌సెట్ 20 25 ఫలితాల విడుదల చేశారు. ఆదివారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఎప్‌సెట్ ఫలితాలను విడుదల చేశారు. ఎప్‌సెట్ లో విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితా నేరుగా వారి సెల్‌ఫోన్లకు పంపించారు. ఏప్రిల్ 29 నుంచి ఈ నెల 4వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో ఎప్‌సెట్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఇంజనీరింగ్ విభాగం పరీక్షలకు 2,07,190 మంది విద్యార్థులు హాజరుకాగా, అగ్రికల్చర్, ఫార్మా విభాగం పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 81,198 మంది విద్యార్థులు హాజరయ్యారు.



## ఘోర ప్రమాదం

### - లోయలో పడ్డ బస్సు.. 21 మంది దుర్మరణం

**కొలంబో:మే11(తెలుగు - వెలుగు):** శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. కోట్మలేలోని కరండీ ఎల్లా నుంచి 78 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తు లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 21 మంది ప్రాణాలు కోల్పోగా.. 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్లడం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనస్థలికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిని చికిత్స కోసం స్థానిక ఆస్పత్రికి తీసుకువెళ్లారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఆపరేషన్ సింధూర్‌తో ప్రపంచానికి సందేశం ఇచ్చాం: యోగి



## సీతారామ ప్రాజెక్టుపై కాంగ్రెస్ దుష్ప్రచారం: హరీష్ రావు





## భారత్-పాకిస్థాన్ మధ్య మరోసారి శాంతి చర్చలు

**న్యూఢిల్లీ:11(తెలుగు - వెలుగు):**పహల్గామ్ ఉగ్రవాడికి ప్రతీకరంగా భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ దాడి తర్వాత ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. అయితే అమెరికా కలుగజేసుకొని రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిర్చింది. అయినప్పటికీ పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మార్చుకోలేదు. సరిహద్దుల వెంబడి కాల్పులు ప్రారంభిచది. వీటిని భారత్ సమర్థవంతంగా తిప్పకొడుతోంది.అయితే ఈ క్రమంలో కాల్పుల విరమణ, తదనంత పరిస్థితిపై భారత్, ఫాకిస్థాన్ మధ్య చర్చలు జరుగనున్నాయి. సోమవారం మధ్యాహ్నం మధ్యాహ్నం 12 గంటలకు హాట్‌లైన్‌లో ఇరుదేశాల డిజిఎంఒలు మాట్లాడు కోనున్నారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, వాటిని తగ్గించేకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ఈ కాల్‌లో మాట్లాడుకోనున్నారు.

# ఆపరేషన్ సిందూర్‌పై చర్చ పెట్టాలి..

## - ప్రధానికి రాహుల్, ఖర్గే లేఖ



**న్యూఢిల్లీ:మే11(తెలుగు వెలుగు):**పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖలు రాశారు. పహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్ వంటి అనేక అంశాలపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చించాలని ప్రధాని మోడీని కోరారు.“తాజా పరిణామాల దృష్ట్యా, పహల్గామ్ ఉగ్రవాదం, ఆపరేషన్ సిందూర్, మొదట వాషింగ్టన్ డిసి నుండి, తరువాత భారత్, పాకిస్తాన్ ప్రభుత్వాలు కాల్పుల విరమణ ప్రకటనలు చేయడం, ఆ తర్వాత పరిస్థితులపై చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలనే అన్ని ప్రతిపక్ష పార్టీల ఏకగ్రీవ

వివరాలు 2లో

## ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకే ఆపరేషన్ సిందూర్: డిజిఎంఓ



**న్యూఢిల్లీ:మే11(తెలుగు - వెలుగు):** ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ నిర్వహించినట్లు డిజిఎంఓ రాజీవ్ ఘాయ్ తెలిపారు. ఆదివారం ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ సంయుక్త మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ ఘాయ్ మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబసభ్యుల ఆవేదనను దేశం మొత్తం చూసిందని.. ప్రతీకారంగా ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేశామని చెప్పారు. ఉగ్రవాద శిబిరాలను మాత్రమే టార్గెట్ చేశామని.. అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీ లాంటివారికి శిక్షణ ఇచ్చిన ప్రాంతాలపై దాడి చేశామని తెలిపారు.“ఉగ్రవాద శిబిరాలపై దాడిని వీడియో తీసి విడుదల చేశాం. 9 ఉగ్రవాద శిబిరాల్లో వంద మందికిపైగా ఉగ్రవాదులు చనిపోయారు. పాకిస్తాన్ మాత్రం సామాన్యులు, ప్రార్థనా స్థలాలు, స్కూళ్లను టార్గెట్ చేసింది. నిన్న పాక్ డిజిఎంఓ నాతో మాట్లాడి కాల్పుల విరమణకు ప్రతిపాదిం చారు. కాల్పుల విరమణ అంగీకారం కుది రాక కూడా నిన్న రాత్రి పాక్ ఉల్లంఘనలకు పాల్పడింది. దానిపై పాక్ డిజిఎంఓ వివరణ అడిగాం.. మరోసారి కాల్పుల విరమణను ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇవాళ కనుక పాక్ దాడులకు దిగితే.. వాటిని ఎదుర్కొనేందుకు ఫ్రీహ్యాండ్ ఇచ్చారు” అని రాజీవ్ ఘాయ్ తెలిపారు.



## సుపరిపాలనలో సాంకేతికత పరివర్తన శక్తిని పెంపొందిస్తున్నాం: చంద్రబాబు

**అమరావతి:మే11(తెలుగు - వెలుగు):** సాగు నుంచి ఎఐ వరకు.. సాంకేతికత జీవితాలను మారుస్తోందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. సుపరిపాలనలో సాంకేతి కత పరివర్తన శక్తిని పెంపొందిస్తున్నామని సిఎం అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా ఆవిష్కరణ స్ఫూర్తి కొనసాగిస్తామని చెప్పారు. ఆవిష్కరణలు పురోగతికి ఇంజిన్.. మానవాళి సాంకేతికత దాని ఇంధనంమని తెలియజేశారు. మానవాళి అతిపెద్ద సవాళ్లను పరిష్కరిస్తోందని, క్వాంటం వ్యాలీతో సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి కట్టుబడి ఉన్నామని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం: రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ:మే11(తెలుగు - వెలుగు):**ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులకు గట్టి జవాబు ఇచ్చామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆదివారం ఉత్తర్ ప్రదేశ్ లో బ్రహ్మోస్ తయారీ యూనిట్ ను రాజ్‌నాథ్ సింగ్ వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నామని చెప్పారు. కేవలం పాకిస్తాన్ సరిహద్దే కాదు.. రావల్పిండి పైనా దాడి చేశామన్నారు. బ్రహ్మోస్ క్షిపణితో శత్రువుకు మన శక్తిని తెలియజేశామని అన్నారు. 40 నెలల్లోనే బ్రహ్మోస్ ప్రొడక్షన్ యూనిట్‌ను పూర్తి చేశారని ఇంత తక్కువ సమయంలో ఈ యూనిట్ సిద్ధం చేసిన వారికి అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు.కాగా.. దాదాపు

వివరాలు 2లో

## ఆపరేషన్ సిందూర్‌పై చర్చ పెట్టాలి..

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థనను లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు ఇప్పటికే మీకు మళ్ళీ లేఖ రాశారు. రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడిగా, నేను ఈ అభ్యర్థనకు మద్దతుగా లేఖ రాస్తున్నాను" అని మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు."పహల్గామ్ ఉగ్రవాద దాడి, ఆపరేషన్ సిందూర్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదట ప్రకటించిన కాల్పుల విరమణ గురించి ప్రజలు, ప్రజా ప్రతినిధులు చర్చించడం చాలా ముఖ్యం. ఇది రాబోయే సవాళ్లను ఎదుర్కోవడానికి మన సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శించడానికి కూడా ఒక అవకాశం అవుతుంది. మీరు ఈ డిమాండ్‌ను త్వరగా పరిశీలిస్తారని నేను విశ్వసిస్తున్నాను" అని రాహుల్ గాంధీ అన్నారు.కాగా, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత ఆర్మీ దాడి చేసింది. తర్వాత పాకిస్తాన్ భారత్ పై దాడులు చేసింది. భారత్ ఆర్మీ కూడా తిరిగి దాడులు చేసింది. అనంతరం కాల్పుల విరమణకు ఇరుదేశాలు అంగీకరించిన సంగతి తెలిసిందే.

## ఆపరేషన్ సింధూర్‌తో ప్రపంచానికి సందేశం ఇచ్చాం: యోగి



**లక్నో మే11(తెలుగు - వెలుగు):** ఆపరేషన్ సింధూర్ వేళ అందరూ బ్రహ్మోస్ శక్తిని చూసుంటారు అని యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. ఆదివారం లక్నోలో బ్రహ్మోస్ క్షిపిణి తయారీ కేంద్రం ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నిరు. ఈ కేంద్రాన్ని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. యోగి మాట్లాడుతూ.. బ్రహ్మోస్ శక్తి గురించి తెలియాలి అంటే.. పాక్ ప్రజలను ఆడగాలని చమత్కరించారు.ఏ ఉగ్రదాడినైనా.. యుద్ధ చర్యగా పరిగణిస్తామని ప్రధాని ప్రకటించిన విషయాన్ని యోగి గుర్తు చేశారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా అణచివేసే వరకూ సమస్య పరిష్కారం కాదని అన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలంటూ.. మోదీ నాయకత్వంలో అందరూ ఏకగ్రీవంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి భారత్ సందేశం ఇచ్చిందని పేర్కొన్నారు.

## సీతారామ ప్రాజెక్టుపై కాంగ్రెస్ దుష్ప్రాచారం: హరీష్ రావు



**హైదరాబాద్:మే11(తెలుగు - వెలుగు):** సీతారామ ప్రాజెక్టుకు జలవనరుల సంఘం అనుమతులు ఉన్నాయని బిఆర్ ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. అబద్ధాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అదే అబద్ధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందని హరీష్ రావు ధ్వజమెత్తారు. సీతారామ ప్రాజెక్టుపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. సీతారామ ప్రాజెక్టు పై కాంగ్రెస్ దుష్ప్రాచారం చేస్తుందని, ఉత్తమ్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బిఆర్ ఎస్ హయాంలోనే 90 శాతం పనులు పూర్తి చేశామని హరీష్ రావు పేర్కొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం: రాజ్‌నాథ్ సింగ్

(మొదటి పేజీ తరువాయి)

రూ.300 కోట్ల ఖర్చుతో బ్రహ్మోస్ ప్రొడక్షన్ యూనిట్ ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనికోసం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఉచితంగా 80 హెక్టార్ల స్థలాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యోగి మాట్లాడుతూ.. బ్రహ్మోస్ క్షిపణి పనితీరు ఎలా ఉంటుందో పాకిస్తాన్‌ను అడగండని చమత్కరించారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి భారత్ సందేశం ఇచ్చిందని చెప్పారు.




# విద్యుత్ షాక్ తో ఇద్దరు దుర్మరణం

**జడ్చర్ల,మే11(తెలుగు - వెలుగు):** విద్యుత్ షాక్‌తో ఇద్దరు దుర్మరణం పాలైన ఘటన ఇది. వ్యవసాయ పొలంలో కరెంట్ స్తంభాలు పాతుతుండగా విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఈ ఘటన జడ్చర్ల మండల పరిధిలోని కావేరమ్మ పేటలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. కావేరమ్మపేటకు చెందిన రైతు ఆంజనేయులు తన వ్యవసాయ పొలంలో విద్యుత్ స్తంభం కింద పడడంతో రైతు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. విద్యుత్ స్తంభా ల మరమ్మతు కోసం ప్రైవేట్ కరెంట్ ఉద్యోగి అయిన బండమీద పల్లి గ్రామానికి చెందిన మనీష్ కుమార్ విద్యుత్ స్తంభాలను మరమ్మతులు చేస్తు న్నాడు. అతడికి సహాయం చేద్దామని రైతు ఆంజనేయులు ట్రాక్టర్ దగ్గరకు వెళ్ళాడు. ఈ క్రమంలోనే వీరు సరి చేస్తున్న స్తంభానికి విద్యుత్ సర ఫరా కావడంతో రైతు ఆంజనేయులుతో పాటు కాంట్రాక్ట్ ఉద్యోగి అయిన మనీష్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందారు. అదే



సమయంలో అక్క డే ఉన్న ఇరుగు పొరుగు వ్యవసాయ పొలాల రైతులు ట్రాక్టర్‌ను ముట్టుకునే క్రమంలో వారికి అర్థింగ్ రావడంతో వాళ్లు వదిలించుకొని చూసే లోపే ఇద్దరు కింద పడిపోయారని ప్రత్యక్ష సాక్షులైన రైతులు వెల్లడించారు.కాగా విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేసిన గాని మరమ్మతు చేస్తున్న విద్యుత్ స్తంభాలకు విద్యుత్ సరఫరా ఎలా అవుతుందని మృతుల కుటుంబ సభ్యులు, స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే రెండు ప్రాణాలు బలి అయ్యాయని ఇలాంటి పనులు విద్యుత్ శాఖ అధికారులతో పాటు కాంట్రాక్టర్ దగ్గరుండి చేయించాల్సింది పోయి ఇష్టానుసారంగా వ్యవహరించడం ద్వారానే ఈ ఘటన చోటుచేసుకుందని స్థానికులు ఆరోపించారు. ఈ విష యం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విద్యుత్ సరఫరా గల కారణాలను ప్రమాదం జరిగిన తీరును పంచనామా నిర్వహించారు. కాగా ఈ ఘటన జరిగి రెండు గంటలైనా కూడా విద్యుత్ శాఖ అధికారులు ఘటనా స్థలానికి రాకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి రెండు ప్రాణాలు బలి రావడంతో పాటు రెండు కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చింది.

# ఈ నెల 13న పాలిసెట్ పరీక్ష



**హైదరాబాద్:మే11(తెలుగు - వెలుగు):**రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం(మే 13) పాలిటెక్నిక్ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా 276 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ తెలిపారు. పాలిసెట్ – 2025కు రాష్ట్రవ్యాప్తంగా 1,06,716 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పాలిసెట్ పరీక్ష జరుగుతుందని, విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి ఒక గంట ముందుగానే అంటే ఉదయం 10 గంటలకే అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.పరీక్ష ప్రారంభం అయిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రంల్లోకి అనుమతించమని స్పష్టం చేశారు. పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులలో హాల్ టికెట్‌పై ఫోటో ప్రింట్ కానివారు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటో, ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు తమ వెంట పెన్సిల్, ఏరాజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కానీ అనుమతించబడవని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని, వ్యవసాయం, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని తెలిపారు.

## మురళీనాయక్ కుటుంబానికి రూ. 50 లక్షల ఆర్థిక సాయం: పవన్ కల్యాణ్



**అమరావతి:మే11(తెలుగు - వెలుగు):** మురళీనాయక్ కుటుంబానికి వ్యక్తిగత సాయం చేస్తానని ఎపి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చానన్నారు. మురళీనాయక్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. మురళీ నాయక్ పార్థివదేహానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ నివాళులర్పించారు. అనంతరం మురళీ నాయక్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మురళీనాయక్ కుటుంబానికి రూ. 50 లక్షల ఆర్థిక సాయం చేస్తానని తెలిపారు. మురళీనాయక్ కుటుంబానికి ఐదెకరాలు, 300 గజాల ఇంటి స్థలం కేటాయించామని, మురళీనాయక్ కుటుంబానికి రూ.25 లక్షల వ్యక్తిగత సాయం చేస్తానని పవన్ హామీ ఇచ్చానని తెలియజేశారు. మురళీ కుటుంబానికి ఎలాంటి సాయం కావాలన్నా 3 పార్టీలు సిద్ధమని అన్నారు. మురళీ నాయక్ కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## జీవన్ రెడ్డినే అసలైన కాంగ్రెస్ వాది.. మంత్రి దామోదర రాజనర్సింహ సంచలన వ్యాఖ్యలు

**జగిత్యాల మే11(తెలుగు - వెలుగు):**కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అని, అసలైన కాంగ్రెస్ వాది ఆయనే అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంచలన వ్యాఖ్యలు చేశారు.రెండు రోజుల జగిత్యాల జిల్లా పర్యటన నిమిత్తం శనివారం రాత్రి ధర్మపురి విచ్చేసిన మంత్రి రాజనర్సింహ ఆదివారం ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైద్య సేవలు, ఆసుపత్రుల బలోపేతంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటికి ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్‌లతో కలిసి మంత్రి రాజానర్సింహ చేరుకొని కొంత సేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా విలేకరులు జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిల మధ్య వార్ నడుస్తుందన్న ప్రశ్నలకు మంత్రి రాజానర్సింహ సమాధానమిస్తూ మేము జీవన్ రెడ్డి అన్న శిష్యులం, ఆయన కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కు, పెద్ద అసెట్ అంటూ వ్యాఖ్యానించారు. అసలు, సిసలైన కాంగ్రెస్ వాది జీవన్ రెడ్డి, మేము ఆయన శ్రేయోభిలాషులం. పార్టీలో అందరికంటే సీనియర్ నాయకులు, పార్టీకి మంచి సలహాలు, సూచనలు ఇస్తారు. మంచి ఆలోచనపరుడని జీవన్ రెడ్డి గురించి మంత్రి రాజానర్సింహ మాట్లాడారు. మేము ఆయన కంటే పార్టీలో జూనియర్లమని స్పష్టం చేశారు. జీవన్ రెడ్డి గురించి పార్టీ ఆలోచిస్తుందని, ఆయనకు మంచి జరగాలనే ప్రయత్నం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్య, నక్క జీవన్, రఘువిర్ గౌడ్, గుండా మధు, గిరిధర్, బొల్లి శేఖర్, నాగరాజు, తదితరులున్నారు.



## లైక్స్ కోసం ప్రాణాలతో చెలగాటమా..: సజ్జనార్ సీరియస్



**హైదరాబాద్:మే11(తెలుగు -వెలుగు):** సోషల్ మీడియాలో లైక్స్, వ్యూస్ పెంచుకొనేందుకు ఎంత పిచ్చి పని చేయడానికైనా.. వెనుకాడటం లేదు కొందరు నెటిజన్లు. లైక్స్, వ్యూస్ మోజులో పడి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చాలానే జరిగాయి. లైక్స్ కోసం సాహసాలు చేయవద్దని చెప్పినా.. కొందరు ఆ మాటలను పెడచెవిన పెడుతున్నారు. తాజాగా ఇలాంటి ఓ వీడియోని ఆర్టిసి ఎండి సజ్జనార్ 'ఎక్స్' పోస్ట్‌లో పోస్ట్ చేశారు.ఈ వీడియోలో ఓ యువకుడు ట్రైన్ వస్తుండగా.. పట్టాల మధ్యలో పడుకొని ఆ రైలు వెళ్లిపోయాక లేస్తాడు. పైకి లేచి ఏదో ఘన కార్యం సాధించిన వాడిలా కేకలు వస్తాడు. ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. దీన్ని షేర్ చేసిన సజ్జనార్ "ఫేమస్ కోసం ఇలా ప్రాణాలతో చెలగాటం ఆడటం పిచ్చితనం! సోషల్ మీడియాలో వ్యూస్, లైక్స్ కోసం విలువైన ప్రాణాలను పణంగా పెట్టాలా!? ఏదో ఘనకార్యం వెలగబెట్టినట్లు ఆ పట్టరాని సంతోషం ఎందుకు.. ఇలాంటివి మీకు సరదాగా అనిపించొచ్చు.. కానీ జరగరాని ప్రమాదం జరిగితే ఏమవుతుందో ఆలోచించండి" అంటూ పోస్ట్ చేశారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరిస్తాం: సీతక్క

**హైదరాబాద్:మే11(తెలుగు - వెలుగు):** పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రీ సీతక్క, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. సీతక్క మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం విధ్వంసం అందరికీ తెలుసునని, ప్రభుత్వ పథకాలను కార్యదర్శులు ప్రజల దగ్గరకు చేర్చాలని సూచించారు. గతంలో గ్రామాలలో విఆర్ఎ, విఆర్ఒలు ఉండేవారని, వాళ్లు చేసే పనులు కూడా పంచాయతీ కార్యదర్శులపై పడడంతో పని ఒత్తిడి పెరిగిందన్నారు. పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను పరిష్కరిస్తామని, కొంచెం సమయం పడుతుందని సీతక్క తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖలో చిక్కులు ముడులు లేకుండా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. నెలలో రెండో, నాలుగో శుక్రవారం అధికారులతో సమావేశాం ఏర్పాటు చేస్తామని సీతక్క వివరించారు. ఈ నెల 25 వరకు రెగ్యులరైజేషన్, ప్రమోషన్, నాలుగు సంవత్సరాల సర్వీసు గురించి అధికారులతో తాము చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం, 12 మే 2025







## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు

**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పలు వివాహ వేడుకులకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పెదపూడి మండలం గొల్లల మామిడాడకు చెందిన రావులపాలెంలో జరిగిన మనోజ్ కృష్ణారెడ్డి సుజిత వివాహానికి, వేంద్రలో జరిగిన సాయిరామ్ విజయ దుర్గ వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## బీజేపీ చేర్యాల పట్టణ కమిటీ కార్యవర్గ నియామకం

**చేర్యాల,మే 11 (తెలుగు-వెలుగు):** బీజేపీ చేర్యాల పట్టణ కమిటీ కార్యవర్గాన్ని నియమించినట్లు అధ్యక్షులు కర్క తిరుపతి రెడ్డి ఒకప్రకటనలోతెలిపారు. పట్టణ ఉపాధ్యక్షులుగా కొట్టే చంద్రమౌళి, వలిమే బాపురావు, మిట్టపల్లి వెంకట్ రెడ్డి, వలిమే సావిత్రి, ప్రధాన కార్యదర్శులు గా పంగ సిద్దులు, కలకుంట్ల మనీష్, కార్యదర్శులు గా తుప్పతి రమేష్, వెలుగల వినయ్, పంగ ప్రదీప, బి. పద్మ, కోశాధికారి గా తడ్క లక్ష్మణ్ లతో పాటు కార్యవర్గ సభ్యులను నియమించినట్లు తెలిపారు.

## TS EAMCETలో షాద్ నగర్ విజ్ఞాన్ కాలేజ్ విద్యార్థిని చందనకు 1500 టాప్ ర్యాంక్



ఈరోజు విడుదలైన తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో షాద్ నగర్ విజ్ఞాన్ జూనియర్ కాలేజ్ విద్యార్థిని ఆర్. చందన గారు 1500 టాప్ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటారు. బైపీసీ రెండవ సంవత్సరం చదువుతున్న చందన గారి ఈ విజయానికి కాలేజ్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసి ఆమెను ప్రత్యేకంగా అభినందించి స్వీట్లు తినిపించారు.ఈ సందర్భంగా మాట్లాడిన చందన గారు – "నాకు ఈ ర్యాంక్ రావడానికి నిరంతరంగా ప్రోత్సహించిన నా విద్యాప్రతిష్టానం మరియు అధ్యాపక బృందానికి మరియు ప్రిన్సిపాల్ వి.విశ్వనాథ్ గార్లకు నా ప్రత్యేక ధన్యవాదాలు," అంటూ చెప్పారు.విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంలో షాద్ నగర్ విజ్ఞాన్ కాలేజ్ మరోసారి తమ కృషిని రుజువు చేసుకుంది.

## అనంతపద్మనాభ ఆలయంలో బంగారం చోరీ!



కేరళలోని అనంత పద్మనాభస్వామి ఆలయంలో బంగారం చోరీకి గురైనట్లు తెలుస్తోంది. 100 గ్రాముల బంగారం మాత్రమే చోరీకి గురైనట్లు వార్తలు వచ్చాయి. బంగారు పూత కోసం ఆలయంలో ఉంచిన సుమారు 12 పవనాల (ఒక్కో పవనం 8 గ్రాములకు సమానం) గోల్డ్ కనిపించకుండా పోయిందని ఆయా వార్తా నివేదికల్లో పేర్కొన్నారు. చోరీ వివరాలు తెలుసుకునేందుకు CCTV ఫుటేజీలను పరిశీలిస్తున్నామని పోలీసులు చెప్పినట్లుగా ఓ వార్తా పత్రిక పేర్కొంది.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నేడు యధావిధిగా పిజిఆర్ఎస్

- వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ ద్వారా పౌర సేవలు : కలెక్టర్ పి.ప్రశాంతి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** ప్రజా సమస్యలు పరిష్కార కోసం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ నేడు (సోమవారం)జిల్లాలో యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం "1100" మీకోసం కాల్ సెంటర్ కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు,నమోదైన మీ అర్జీ యొక్క స్థితిగతులు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.జిల్లా కలెక్టరేట్ లో,డివిజన్, మునిసిపల్,మండల కేంద్రాల్లో సోమవారం ఉదయం10 గంటల నుంచి మ.1.00 వరకు ప్రజల నుంచి పిజిఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు.ప్రత్యేక అధికారులు,జిల్లా,డివిజన్ మండల,మునిసిపల్ క్షేత్ర స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె స్పష్టం చేశారు.ప్రజలు వ్యయ ప్రయాసలు పడి ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి ఫిర్యాదు చేయవలసిన అవసరం లేకుండా "1100" టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా తమ సమస్యలను తెలియ చేయడం ద్వారా కూడా పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.మీకోసం ద్వారా నమోదు చేసిన ఫిర్యాదు యొక్క స్థితి తెలుసుకునే అవకాశం ఉందన్నారు.సత్వర పౌర సేవలను పొందేందుకు ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009 ను తమ సెల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే పలు పౌర సేవలు అందుబాటులో తీసుకుని రావడం జరిగిందనీ పేర్కొన్నారు. నీటి తీరువా,తదితర పన్నుల చెల్లింపులు కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా చెల్లించే అవకాశం ఉందన్నారు.రెవెన్యూ పరమైన సేవలు అందుబాటులోకి రావడం వల్ల అధికారులు చుట్టూ తిరిగే అవసరం లేకుండా మీ మొబైల్ ఫోన్ కే ఆయా సేవలు అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు.

## రాజ్యాధికారం దిశగా కదం తొక్కుతున్న మహిళలు

- ఫరూక్ నగర్ మండల జాతీయ బీసీ సేన మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ
- జలజ ఆధ్వర్యంలో కందివనం గ్రామంలో బిసి సేన గ్రామ కమిటీల ఎన్నిక



రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలం కందివనం గ్రామంలో ఏర్పాటు చేసిన జాతీయ బీసీ సేన మహిళా కమిటీ ల ఎన్నిక కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, జిల్లా నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు అనంతరం నియోజకవర్గ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్, బీసీ సేన ఫరూక్నగర్ అధ్యక్షుడు మేకల వెంకటేష్ నియోజకవర్గ మహిళా నాయకురాలు స్రవంతి,, సరస్వతి కలిసి గ్రామ కమిటీల ఏర్పాటు చేసి నియామక పత్రాలను సంబంధిత కమిటీలకు అందజేయడం జరిగింది . కమిటీ 1. అక్షరాలుగా కావాలి అనురాధ ప్రధాన కార్యదర్శిగా జట్టిగారి యాదమ్మ మరో 10 మంది కమిటీ సభ్యులను అదేవిధంగా కమిటీ 2. మహిళా అధ్యక్షురాలుగా మల్కాపురం అండలు ప్రధాన కార్యదర్శిగా కావాలి అనురాధతో పాటు ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కమిటీని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ మహిళలు ఆర్థిక విద్య సామాజిక రాజకీయ రంగాలలో రాణించి సమాజ ఉన్నతికి పాటుపడే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు బీసీలు వెనుకబాటుతనానికి గ్రామాలలో అవగాహనరాహిత్యం వల్లనే అభివృద్ధికి నోచుకోవడం లేదని అందరూ సంఘటితంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు ప్రతి మహిళ ప్రతిబిసి రాజ్యాధికారం దిశగా ఆలోచించి అడుగులు వేయాలి అన్నారు ఐకమత్యంతోనే అందలం ఎక్కువ గల శక్తి బీసీలకు ఉందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమం చేయడం జరిగింది.




రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసిన TGEAPCET –2025 ఫలితాలలో విశ్వ భారతి కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసిన TGEAPCET –2025 ఫలితాలలో విశ్వ భారతి కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.. రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసిన ఫలితాలలో.. మా కళాశాల విద్యార్థులు..1. స్ఫూర్తి.. ( 2522D16027 ) రాష్ట్రస్థాయిలో 5841 ర్యాంక్ సాధించగా..2. శ్రీ భవాని.. ( 2522M02099 ) రాసస్థాయిలో 7169 ర్యాంకు సాధించింది. కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక తరగతుల ద్వారా ( కోచింగ్ ) పై ర్యాంకులు సాధించిన విద్యార్థులను.. అందుకు సహకరించిన తల్లిదండ్రులను మరియు ఉపన్యాసకులను కళాశాల ప్రిన్సిపల్ వి. శివకుమార్ మరియు మేనేజ్మెంట్ అభినందించారు

## విమర్శకుల్లో భారతీయత శాతం ఎంత!

భారత్ మరియు పాకిస్తాన్ మధ్య కాల్పులు విరమణ ఒప్పందం జరిగినప్పటికీ, ఉగ్రవాదుల పట్ల ప్రతిఘటన జరుగుతూనే ఉంది, ఒక బాంబుకి 100 బాంబుల రీతిలో ప్రతిఘటన భారత్ చేస్తూనే ఉంది, ఆపరేషన్ సింధూర్ ప్రారంభమైనప్పటి నుంచి భారత్ ప్రతిఘటన మాత్రమే చేస్తుంది యుద్ధం కాదు. పెహల్గాం ఘటనకి ప్రతిఘటనగా ఉగ్రవాద శిబిరాలపై భారత్ దాడి చేసి వాళ్ళని మట్టు పెట్టింది.సరిహద్దులో భారత పౌరులపై కాల్పులు జరిపినందుకు పాకిస్థాన్లోని ప్రధానమైనటువంటి ఆర్మీ ,ఎయిర్ఫోర్స్ ,నేవీ, ఇన్స్టలేషన్స్ పై దాడి చేసి ప్రతిఘటనని మాత్రమే తెలిపింది. ఇది తెలుసుకోకుండా ప్రతి ఒక్క ఔలౌకి గాళ్ళు ఆఫ్ నాలెడ్జ్ మాటలు రాతలతో భారత్ నిర్ణయాలపై విమర్శలు చేస్తున్నారు. జాతీయవాదుల ముసుగు వేసుకొని ప్రజల మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారు. ఇలాంటి వారి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండండి. వారి దేశభక్తిని వ్యక్తపరిచే క్రమంలో వాళ్ల రాజకీయ బానిసత్వం కూడా వ్యక్తం అవుతూ ఉంటుంది గమనించండి .భారత మాజీ ప్రధానుల కాలంలో జరిగినటువంటి యుద్ధం గురించి ప్రస్తావిస్తూ ఇప్పటి పరిస్థితులను ముడిపెడుతూ ఉన్నారు, మాజీ ప్రధానుల కాలంలో కూడా ఆ యుద్ధాల్లో భారత్ పై చేయి సాధించింది. ఇక్కడ ఒక పార్టీ దొంగ అని కాదు, ఇంకో పార్టీ లంగా అని కాదు. ఇది రాజకీయం కాదు. 1971 కాలం నాటి యుద్ధానికి 2025 లో యుద్ధం జరిగితే ఉండే పరిస్థితులకు చాలా వ్యత్యాసం ఉంది . కేవలం భారత్ ప్రతిఘటనకే బంకర్స్ లో దాక్కుని ప్రపంచంలోని అన్ని దేశాల బూట్లు నాకి సోషల్ మీడియా వేదికగా ముష్టి ఎత్తుకున్న పాక్ స్థాయి ఏ పాటిది భారత్ ముందర? మీరు ఇవ్వాళ ఈ విధంగా అనేక రకాల వేదికల నుండి మీ అభిప్రాయాలను విమర్శలను, వ్యక్తపరుస్తున్నారు అంటే దానికి (ఆధారం ఈ దేశం భారతదేశం గా హిందుస్థాన్ గా ఉంది కాబట్టే ఇలా మాట్లాడగలుగుతున్నారు) ఈ దేశమైతే భారతదేశమే కానీ మనలో భారతీయత ఎంత శాతం ఉంది అని మిమ్మల్ని మీరు ఒకసారి ప్రశ్నించుకుంటే తెలుస్తుంది, అసలు మీరు ఏం మాట్లాడుతున్నారో ,ఏ కోణంలో చూస్తున్నారో? బట్టలూడదీసి మతం ఏమిటి అని నిర్ధారించుకుని కాల్చి చంపుతున్నప్పుడు పక్కన రోధిస్తున్న భారతీయ మహిళలను అడగండి ఆపరేషన్ సింధూర్ మొదలుపెట్టి ఈ దేశం ఏమి చేస్తుందో చెబుతారు. ఉగ్రవాద భూతం పాకిస్తాన్ ఆర్మీ రూపంలో మృత్యువై మీదకొస్తుంటే మీసం మేలేసి సరిహద్దు గీత మీద తొడగొట్టి సింహాల వలే పోరాడుతున్న భారత వీర సైనికులను అడగండి ఈ దేశం ఏ ధర్మం మీద నిలబడి ప్రతిఘటిస్తుందో చెబుతారు. ఈ పోరాటంలో వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలను అడగండి మా కొడుకులు చనిపోలేదు ఈ భారతీయ ఆత్మలో నిలిచిపోయారు అని గర్వంగా చెబుతారు. ఈ దేశం సరిహద్దుల మీద నిలబడి పోరాడే అవకాశం మనకు ఎలాగూ లేదు కనీసం ఈ దేశం లోపలైన మనం పోరాడదాం. సంఘటితం అవుదాం, భారత్ అంతర్గతంగా పటిష్టంగా ఉంది అని ప్రపంచానికి చాటుదాం. రిజర్వేషన్ల కోసం ఒక్కటిగా పోరాడి కులాలుగా విడిపోయే ఈ జనం మనసుల్లో జాతీయతను నింపుదాం.భావప్రకటన బానిసత్వాన్ని గెలుద్దాం జాతి సమైక్యతను కాపాడుదాం – జర్నలిస్ట్ జగదీష్

## జిల్లేడుచౌదర్ గూడా మండల్ బీసీ సేన మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మహిళ గ్రామ కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా కమ్మరి స్వాతికి నియామక పత్రాన్ని అందజేసిన జయ శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదర్ గూడా మండలం పద్మారం గ్రామంలోజాతీయ బీసీ సేన మండల అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామ కమిటీ ఎన్నికకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ పాల్గొన్నారు బీసీ సేన కమిటీ మహిళా ఉపాధ్యక్షురాలుగా సాహెబ్ గారి పద్మమ్మ ప్రధాన కార్యదర్శిగా సరస్వతి సహాయ కార్యదర్శిగా జయమ్మను కోశాధికారిగా కావలి అమృతమ్మను ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యులు చెన్న బాలరాజ్ ఫరూక్నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ పాల్గొని వారు మాట్లాడుతూ బీసీలు ఆర్థికంగా సామాజికంగా విద్య రాజకీయాలలో రాణించి బీసీల హక్కులను సాధించుకోవడానికి జాతీయ బీసీ సేనయొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు గ్రామాలలో బీసీలు ఐకమత్యంగా ఉండి తమ హక్కులను సాధించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగడానికి ప్రయత్నించాలన్నారు బీసీలు వెనుకబాటుతనానికి అందరూ సంఘటితంగా లేకపోవడం కారణమన్నారు ప్రతి బీసీ కుల మతాలకతీతంగా తమ హక్కులను సాధించుకునే విధంగా ప్రయత్నం చేయాలని చట్టసభల్లో బీసీల స్థానాలు పెంచాలని బీసీల రిజర్వేషన్ల ప్రాతిపదికన సీట్లను కేటాయించాలని వారు అన్నారు బీసీలకు ఎలాంటి సమస్య వచ్చినా జాతీయ సేన అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు యువకులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## రియల్ హీరో సుధీర్ బాబు

- కృష్ణ మహేష్ ప్రజా సేన జాతీయ అధ్యక్షులు ఎండి ఖాదర్ గోరి
- హీరో సుధీర్ బాబును కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఖాదర్ గోరి

టాలీవుడ్ హీరో విలక్షణ నటుడు సుధీర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని కృష్ణా మహేష్ ప్రజాసేన జాతీయ అధ్యక్షులు ఎండి ఖాదర్ గోరి శుభాకాంక్షలు తెలియజేశారు. కృష్ణ మహేష్ అభిమానులైన ఖాదర్ గోరితో పాటు దిడ్డి రాంబాబు తదితర అభిమానులతో కలిసి హీరో సుధీర్ బాబుకు పూల బొకే అందజేసి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా హీరో సుధీర్ బాబును ఉద్దేశించి ఖాదర్ గోరి మాట్లాడుతూ.. జటా ధర సినిమా త్వరలోనే విడుదల అవుతుందని ఎంతో గొప్పగా ఈ సినిమా ఉండబోతుందని సుధీర్ బాబుకు హీరోగా మంచి పేరు తెస్తుందని పేర్కొన్నారు. టాలీవుడ్ లో విలక్షణ నటుడిగా మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించి మామకు తగ్గ అల్లుడిగా సూపర్ స్టార్ కృష్ణ పేరుకు తగ్గట్టు మంచి సినిమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. సినిమా ఇండస్ట్రీలో హీరో సుధీర్ బాబుకు మంచి ఫాలోయింగ్ ఉందని అనేక సినిమాలు నిర్మాతలకు ఆర్థికంగా సహకరిస్తాయని బాక్సాఫీస్ వద్ద మంచి రికార్డు ఉంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సినిమాలు తీసి సినీ కళామతల్లి సేవలో తరించాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఖాదర్ గోరి అన్నారు



### ప్రధాని మోదీ ఎమర్జెన్సీ మీటింగ్.. ప్లాన్- B

# ఇదేనా..? ఈ రాత్రి పాక్‌కు చుక్కలే..



భారత్- పాకిస్థాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఎమర్జెన్సీ మీటింగ్ నిర్వహించారు. ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ఈ భేటీ జరిగింది.రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, డిఫెన్స్ చీఫ్ అనిల్ చౌహాన్ తో పాటు త్రివిధ దళాల అధినేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. భారత్- పాకిస్థాన్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.భారత్- పాకిస్థాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ జరిగిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారికంగా వెల్లడించిన కొద్ది సేపటికే పాకిస్థాన్ తన దొంగ బుద్ధిని ప్రదర్శించింది. కాశ్మీర్, నాగ్రోటా ప్రాంతాల్లో మళ్లీ దాడులకు పాల్పడింది. దీంతో ఈ విషయాన్ని ప్రధాని మోదీ సీరియస్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఈ భేటీ కీలకం కానుంది. పాకిస్థాన్ ను మరోసారి నిలువరించాలన్న దానిపై త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోదీ చర్చిస్తున్నారు. పాకిస్థాన్ పై మరోసారి కీలక నిర్ణయం తీసుకునే దిశగా ఈ సమావేశం సాగుతోంది.ప్రధాని నరేంద్ర మోదీ ఎమర్జెన్సీ మీటింగ్ పై ఇప్పుడు యావత్ భారతావని ఆసక్తిగా ఎదురుచూస్తోంది. నమ్మించి మోసం చేసిన పాకిస్థాన్ కు మరోసారి దీటుగా సమాధానం చెప్పాలని నెటిజెన్లు డిమాండ్ చేస్తున్నారు. యుద్ధాన్ని కొనసాగించాలని అంటున్నారు. దీంతో ప్రధాని మోదీ భేటీ కీలకం కానుంది.

# పుల్వామా దాడిలో మా పాత్ర ఉంది.. పాకిస్థాన్ సైన్యం సంచలన ప్రకటన

- 2019 భారత పారా మిలటరీ సిబ్బందిపై ఉగ్రదాడి
- 40 మంది భారత సైనికుల మృతి
- దాడిలో తమ హస్తం లేదని ఇప్పటి వరకు పాక్ బుకాయింపు
- ఇప్పుడు బహిరంగంగా అంగీకరించిన పీఏఎఫ్ ఎయిర్ వైస్ మార్షల్




**పాక్ ద్వంద్వ వైఖరి మరోమారు బట్టబయలు**

2019లో జమ్మూకశ్మీర్‌లోని పుల్వామాలో 40 మంది భారత పారామిలటరీ సిబ్బంది మృతికి కారణమైన భీకర ఉగ్రదాడి వెనుక తమ సైన్యం హస్తం ఉందని పాకిస్థాన్ సైనిక ఉన్నతాధికారి ఒకరు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏళ్ల తరబడి బుకాయిస్తూ వచ్చిన పాకిస్థాన్ ఎట్టకేలకు అంతర్జాతీయ మీడియా సమక్షంలో ఈ నిజాన్ని అంగీకరించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.విలేకరుల సమావేశంలో పాకిస్థాన్ వైమానిక దళానికి (పీఏఎఫ్) చెందిన పబ్లిక్ రిలేషన్స్ డైరెక్టర్ జనరల్, ఎయిర్ వైస్ మార్షల్ ఔరంగజేబ్ అహ్మద్ మాట్లాడుతూ.. పుల్వామాలో తమ వ్యూహాత్మక చాకచక్యాన్ని వారికి (భారత్ కు) చాటి చెప్పడానికి ప్రయత్నించామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాకిస్థాన్ సైన్యానికి చెందిన ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పీఆర్) డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి, నౌకాదళ ప్రతినిధి కూడా పాల్గొన్నారు.ఔరంగజేబ్ అహ్మద్ మాట్లాడుతూ.. పాకిస్థాన్ గగనతలం, భూభాగం, జలాలు లేదా ప్రజలకు ముప్పు వాటిల్లితే రాజీపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. దేశానికి తాము రుణపడి ఉన్నామని చెప్పారు. పాకిస్థానీ ప్రజలు తమ సాయుధ బలగాలపై ఉంచిన నమ్మకాన్ని తాము ఎల్లప్పుడూ, అన్ని పరిస్థితుల్లోనూ కాపాడతామని స్పష్టం చేశారు. పుల్వామాలో మా వ్యూహాత్మక చాకచక్యంతో దాన్ని తెలియజేయడానికి ప్రయత్నించామని, ఇప్పుడు, తమ కార్యాచరణ పురోగతిని, వ్యూహాత్మక చతురతను ప్రదర్శించామని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు పుల్వామా దాడిలో పాక్ ప్రమేయాన్ని అంగీకరించడమే కాకుండా, ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ దాడి విషయంలో కూడా పాకిస్థాన్ అనుసరిస్తున్న వైఖరిని చెప్పకనే చెబుతున్నాయి.

**గతంలో పాక్ బుకాయింపులు**

పుల్వామా దాడి జరిగిన నాటి నుంచి పాకిస్థాన్ తమ ప్రమేయం లేదని వాదిస్తూ వచ్చింది. జైషే మహ్మద్ (జేఈఎం) ఉగ్రవాద సంస్థ ఈ దాడికి బాధ్యత వహించినప్పటికీ, నాటి పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. కానీ, తమ సైనిక ప్రమేయాన్ని తిరస్కరించారు. భారత్ అనేక ఆధారాలు సమర్పించినప్పటికీ పాకిస్థాన్ వాటిని తోసిపుచ్చుతూ వచ్చింది. దాడి చేసిన ఆత్మాహుతి దళ సభ్యుడు ఆదిల్ అహ్మద్ దార్‌ను జైషే మహ్మద్‌తో ముడిపెడుతూ భారత్ ఇచ్చిన నివేదికను కూడా పాక్ పట్టించుకోలేదు ఎన్నో సంవత్సరాలుగా దాచిపెడుతూ వచ్చిన నిజాన్ని పాకిస్థాన్ సైనిక అధికారి స్వయంగా, బహిరంగంగా కెమెరాల ముందు అంగీకరించడం ద్వారా పుల్వామా దాడి విషయంలో పాకిస్థాన్ ద్వంద్వ వైఖరి మరోసారి బట్టబయలైంది. ఈ తాజా అంగీకారం ఇరు దేశాల మధ్య సంబంధాలపై ఎటువంటి ప్రభావం చూపుతుందో చూడాలి.

# ఐపీఎల్: అదొక్కటే పెద్ద సమస్య




పాక్‌తో యుద్ధం, ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ 2025 ఆగిపోయింది. ధర్మశాలలో జరుగుతున్న మ్యాచ్‌ని అర్థాంతరంగా ఆపేసి, ఆటగాళ్ల రక్షణే తమ ధ్యేయమని బీసీసీఐ చాటి చెప్పింది. ఆ తరవాత ఈ టోర్నీని నిరవధికంగా వాయిదా వేసింది. 'వాయిదా' అనే మాట వినగానే విదేశీ ఆటగాళ్లు తమ దేశాలకు పయనమయ్యారు. ఇప్పుడు ఉద్రిక్తత తగ్గింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలూ అంగీకరించాయి. ఐపీఎల్ కొత్త షెడ్యూల్ ప్రకటించడమే తరువాయి.మే 15 నుంచి ఐపీఎల్ తిరిగి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. షెడ్యూల్ ప్రకారం మే 25న ఫైనల్ జరగాల్సివుంది. అయితే వారం రోజుల పాటు ఐపీఎల్ మ్యాచ్‌లు జరక్కపోవడంతో ఈ షెడ్యూల్ మారొచ్చు. ఇంకా పదహారు మ్యాచ్‌లు జరగాలి. అవన్నీ 10 రోజుల్లో తేలే వ్యవహాం కాదు. కాకపోతే%% విదేశీ ఆటగాళ్లని ఇప్పుడు వెనక్కి తిరిగి తీసుకురావడమే కష్టం. ఎందుకంటే దాదాపు 80 శాతం విదేశీ ఆటగాళ్లు తమ తమ దేశాలకు వెళ్లిపోయారు. ఇక్కడ ఉన్నది 20 శాతమే. వాళ్లు కూడా ఈరోజో.. రేపో.. అన్నట్టు చూస్తున్నారు. తమ దేశాలకు వెళ్లిపోయిన ఆటగాళ్లని తిరిగి తీసుకురావడానికి ఫ్రాంచైజీలు చాలా శ్రమిస్తున్నాయి. ఇప్పటికే ఫ్రాంచైజీలు 'తిరిగి రావాలి' అంటూ ఆటగాళ్లని కోరాయి. కానీ.. ఆటగాళ్లు మాత్రం ఇప్పుడు వెనకడుగు వేస్తున్నారు. 'మే 25 దాటితే.. మేం ఐపీఎల్ లో కొనసాగలేం' అంటూ ఆటగాళ్లు పరోక్షంగా ఫ్రాంచైజీలకు అల్టిమేట్టం జారి చేసినట్టు తెలుస్తోంది. ఎందుకంటే మే 25న ఫైనల్ జరగాలి. ఆ తరవాత ప్రతీ ఆటగాడికీ తమకంటూ ఓ షెడ్యూల్ ఉంటుంది. ముఖ్యంగా ఆసీస్, ఇంగ్లండ్ ఆటగాళ్లు వెనక్కి వచ్చేట్టు కనిపించడం లేదు. కొన్ని ఐపీఎల్ జట్లు విదేశీ ఆటగాళ్లని ఎక్కువగా నమ్ముకొన్నాయి. అలాంటి జట్లు ఇప్పుడు కష్టాల్లో పడినట్టే. ఏదోలా ఐపీఎల్ ముగిస్తే చాలు అనుకొంటే మాత్రం ఈనెల 15 నుంచి ఆట మొదలైపోతుంది. విదేశీ ఆటగాళ్లు కూడా కావాలంటే మాత్రం ఈ యేడాది సెప్టెంబరు వరకూ ఆగాలి. ఈ విషయంలోనే ఐపీఎల్ యాజమాన్యాలు తర్జనభర్జనలు పడుతున్నాయి.

# పాక్‌లో ఏం జరుగుతోంది..? పాలకుడు ప్రధానా లేక సైన్యాధ్యక్షుడా..?

- కాల్పుల విరమణ ఒప్పందానికి ప్రధాని షహబాజ్ షరీఫ్ ఆమోదం
- ఒప్పందాన్ని లెక్కచేయని సైన్యాధ్యక్షుడు అసిమ్ మునీర్
- భారత సరిహద్దు గ్రామాలపై డ్రోన్ దాడికి సైన్యానికి ఆదేశాలు



పాకిస్థాన్ లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వానికి, సైన్యానికి మధ్య సయోధ్య లేదని మరోసారి తేలిపోయింది. భారత్ తో ఉద్రిక్తతల వేళ ప్రధాని షహబాజ్ షరీఫ్, సైన్యాధ్యక్షుడు అసిమ్ మునీర్ మధ్య విభేదాలు బయటపడ్డాయి. ఓవైపు కాల్పుల విరమణకు అంగీకరించి, మధ్యవర్తిత్వం చేసిన దేశాలకు షరీఫ్ ధన్యవాదాలు చెబుతుండగా.. మరోవైపు, పాక్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడిచింది. శ్రీనగర్ లో డ్రోన్ దాడికి పాల్పడింది. దీంతో అసలు పాకిస్థాన్ ను పాలిస్తున్న ప్రధానా లేక సైన్యాధ్యక్షుడా అనే సందేహాలు రేకెత్తుతున్నాయి. శనివారం సాయంత్రం ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు తొలుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ద్వారా వెల్లడించారు. ఆ తర్వాత కొద్దిసేపటికే పాకిస్థాన్ నుంచి 'కాల్' వచ్చినట్లు భారత్ కూడా ధృవీకరించింది. దీంతో ఇరుపక్షాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. అయితే, ఈ ఒప్పందం ఎంతోసేపు నిలవలేదు.కాల్పుల విరమణ జరిగిన కొన్ని గంటలకే పాకిస్థాన్ సైన్యం డ్రోన్ల ద్వారా పౌర ప్రాంతాలపై దాడికి పాల్పడింది. పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, "ప్రాంతీయ శాంతి కోసం అమెరికా చొరవ చూపినందుకు" కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్ (ట్విట్టర్) లో పోస్ట్ చేశారు. రాత్రి 8:38 గంటలకు ఆయన ఈ సందేశం పంచుకోగా, ఆ తర్వాత కొద్ది నిమిషాలకే పాక్ సైన్యం సరిహద్దు మీదుగా డ్రోన్లను పంపి దాడులకు తెగబడింది.పాకిస్థాన్ నుంచి వచ్చిన ఈ రెండు పరస్పర విరుద్ధమైన చర్యలు ఆ దేశంపై నమ్మకం ఉంచలేమని నిరూపించాయి. గతంలో కూడా పాకిస్థాన్‌లో పాలకపక్షానికి, సైన్యానికి మధ్య విభేదాలు తలెత్తిన సందర్భాలు, సైనిక తిరుగుబాట్లు జరిగిన చరిత్ర ఉంది. ప్రస్తుత ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ కూడా కఠిన వైఖరి కలిగిన వ్యక్తిగా పేరుంది. భారత్-పాక్ ఉద్రిక్తతల సమయంలో కీలక నిర్ణయాలు మునీర్ తీసుకుంటున్నట్లు సమాచారం. పహల్గామ్ దాడికి కొద్ది రోజుల ముందు కూడా కాశ్మీర్‌ను పాకిస్థాన్ "జీవనాడి" అని మునీర్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలే ఉగ్రవాదులను రెచ్చగొట్టాయని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఆరోపించారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఏర్గట్ల (తెలుగు వెలుగు):** నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని తొర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న 2008-09 సంవత్సరం పూర్వ విద్యార్థులు అందరు కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు.కార్యక్రమం ప్రారంభంలో తమకు విద్యార్థులు నేర్పి దివంగతులైన గురువులకు,పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు శ్రద్ధాంజలి ఘటించి ఒక నిమిషం మౌనం పాటించారు.16 సంవత్సరాల తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, తోటి మిత్రులను ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ, క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పినఆనాటి గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇన్ని సంవత్సరాల తర్వాత చిన్ననాటి స్నేహితులంతా ఒకచోట కలవడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు.అనంతరం సహపంక్తి భోజనం చేసి సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలతో రోజంతా ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి,కిరణ్,బషీర్,అమర్,అంజద్,ఈశ్వర్ లు పాల్గొన్నారు.





## కొనసాగనున్న సింధూ జలాల ఒప్పందం రద్దు

సింధూ నదీ జలాల ఒప్పందం రద్దు నిర్ణయం కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ ఒప్పందంపై కాల్పుల విరమణ సమయంలో ఎటువంటి ముందస్తు లేదా అనంతర షరతులు లేవని స్పష్టం చేశాయి. భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు అంగీకారం కుదిరిన నేపథ్యంలో కేంద్రం ఈ వివరణ ఇచ్చింది. కాగా, పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్.. పాక్ను దెబ్బకొట్టేందుకు సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే.

## ప్రతి రౌండ్లోనూ పాక్ ఓడిపోయింది: ప్రధాని



త్రివిధ దళాల అధిపతులతో జరిగిన భేటీలో పాకిస్థాన్తో యుద్ధంపై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత ఆర్మీ చేసిన దాడులతో పాక్ పూర్తిగా ధ్వంసమైందని పేర్కొన్నారు. మనం చేసిన యుద్ధంలో ప్రతి రౌండ్లోనూ పాక్ ఓడిపోయిందని తెలిపారు. పాక్ ఎయిర్బస్లపై మనం చేసిన దాడులతో వాళ్లు అసలు యుద్ధంలోనే లేరనే విషయం అర్థమైందన్నారు. అటు ఆపరేషన్ సింధూర్ ముగియలేదని పేర్కొన్నారు.

## సీజ్ఫైర్కు మోదీని ఒప్పించింది ఇతడేనా?



సీజ్ఫైర్కు PM మోదీని ఒప్పించింది US వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ అని CNN పేర్కొంది. భారత్, పాక్ మధ్య పరిస్థితులు చేయిదాటిపోతున్నాయని శుక్రవారమే USకు ఇంటెలిజెన్స్ సమాచారమిచ్చినట్లు తెలిపింది. 'వాన్స్ దీనిపై ట్రంప్తో మాట్లాడిన తర్వాత మోదీకి ఫోన్ చేశారు. సుదీర్ఘంగా చర్చించి సీజ్ఫైర్కు ఒప్పించారు' అని వెల్లడించింది. కాగా పహల్గామ్ అటాక్ సమయంలో వాన్స్ ఫ్యామిలీతో కలిసి INDలోనే ఉన్న విషయం తెలిసిందే.

## యూపీ లక్నోలో బ్రహ్మోస్ తయారీ యూనిట్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన రాజ్‌నాథ్ సింగ్...




300 కోట్ల ఖర్చుతో బ్రహ్మోస్ ప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటు 80 హెక్టార్ల స్థలాన్ని ఉచితంగా ఇచ్చిన యోగి ప్రభుత్వం....

## 'ఆపరేషన్ సిందూర్' ఇంకా ఆగలేదు: IAF




'ఆపరేషన్ సిందూర్' ఇంకా కొనసాగుతోందని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్రకటించింది. దీనిపై పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని పేర్కొంది. 'ఆపరేషన్ సిందూర్'పై ఊహాగానాలను నమ్మవద్దని కోరింది.'ఆపరేషన్ సిందూర్'లో తమకు ఇచ్చిన పనిని విజయవంతంగా పూర్తి చేశామని IAF పేర్కొంది. భారత్-పాక్ మధ్య సీజ్ ఫైర్ కుదిరిన వేళ ఇండియన్ ఎయిర్ఫోర్స్ చేసిన ఈ ప్రకటన సంచలనంగా మారింది.ఖ

# ఈ సృష్టిలో ఏమిచ్చినా అమ్మ రుణం తీర్చుకోలేనిది

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- "యూవైసి" ఫౌండేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఎఫ్ సిఎన్ ఫౌండేషన్ లో "యూవైసి" మొదటి కార్యక్రమం ప్రారంభోత్సవం
- మాతృ దినోత్సవం సందర్భంగా వృద్ధ మహిళలకు చీరల పంపిణీ - అన్న వితరణ
- సామాజిక సేవ కార్యక్రమాలతో అలరించాలని ఎమ్మెల్యే శంకర్ పిలుపు
- యువైసీ ఫౌండేషన్ కార్య నిర్వాహకులకు ఎమ్మెల్యే అభినందనలు








హాజరైన మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ప్రముఖ మహిళా న్యాయవాదులు సబియా సుల్తానా, యాస్మిన్, ఆలియా సుల్తానా తదితర నేతలు అమ్మ.. జీవితం అంతా మార్గం చూపే ప్రేమకి, త్యాగానికి ప్రతీక. ఈ లోకంలో ప్రతి ఒక్కరి తొలి గురువు తల్లే. పుట్టిన నాటి నుంచి నడక నేర్పే వరకూ ప్రతి అడుగులో అమ్మ పాలుపంచుకుంటుంది. తల్లి ప్రేమకు సమానమైనది మరొకటి లేదని అనడంలో సందేహం లేదనీ తల్లి మన కోసం చేసే త్యాగాలను, ఆమె నిరంతర ప్రేమను గుర్తుచేసుకుంటూ మాతృ దినోత్సవం అనేది ఒక ప్రత్యేకమైన రోజు ఆరోజును పురస్కరించుకుని మాతృమూర్తులను సన్మానించుకొని నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి ప్రారంభించుకుంటున్న యునైటెడ్ యూత్ కరేజ్ ఫౌండేషన్ (యువైసీ) అభివృద్ధి సాధించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. మాతృ దినోత్సవ సందర్భంగా యువైసి ఫౌండేషన్ లోగోను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లాంచనంగా ప్రారంభించారు. యునైటెడ్ యూత్ కరేజ్ ఫౌండేషన్ తొలి కార్యక్రమాన్ని స్థానిక ఎఫ్ సీఎన్ ఫౌండేషన్ ద్వారా ప్రారంభించడం ఫౌండేషన్ లోని వృద్ధులకు భోజన సౌకర్యం కల్పించి చీరలను పంపిణీ చేయడం గొప్ప విషయం అని తొలి కార్యక్రమమే తనను ఎంతగానో ఆకట్టుకుందంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ జెడ్పిటిసి విశాలా శ్రావణ్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సంఘ సేవకురాలు ఆలియా సుల్తానా, సీనియర్ నేతలు రఘునాయక్ మహమ్మద్ ఇబ్రహీం ఫౌండేషన్ సూచన సలహాదారులు ప్రముఖ మహిళా న్యాయవాదులు సబియా సుల్తానా, యాస్మిన్ ఇంకా షాద్ నగర్, కొత్తూరు, నందిగామ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

**ప్రతి మహిళలో అమ్మను చూడాలి**

ఈ సృష్టిలో అమ్మను మించిన శక్తి మరొకటి లేదని, ఆ దైవానికి సమానమే అమ్మా అని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ప్రతి మహిళలో అమ్మను చూసుకోవాలని కోరారు. ప్రతీరోజూ అమ్మకు మనం కృతజ్ఞతలు చెప్పాల్సిందే.. ఈ రోజు ఇంకా ప్రత్యేకంగా అమ్మ కోసమే అని. ఈ సందర్భాన్ని సద్వినియోగం చేసుకొని అమ్మకు అభినందనలు తెలియజేయడం మన బాధ్యత అని. ఈ రోజున మనం తల్లుల్ని గౌరవించి.. వాళ్ల ప్రేమకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెప్పాలనీ అమ్మ మనకు దేవుడిచ్చిన బహుమతి అని గుర్తుపెట్టుకోవాల్సిన రోజు ఇదనీ పిలుపునిచ్చారు. ఈనాడు ఎంతోమంది సమాజంలో కన్న తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల్లో వదిలేసి ఎక్కడో విదేశాల్లో పిల్లలు ఉంటున్నారని అలాంటి వారి పరిస్థితి ఎంతో బాధ కల్గిస్తుందని అన్నారు.

**మంచి కార్యక్రమాలు చేయండి అండగా ఉంటా**

మంచి కార్యక్రమాలు యుఐసి ఫౌండేషన్ ద్వారా చేపెడితే ప్రభుత్వ సహకారంతోపాటు తన సహకారం కూడా ఎల్లవేళలా యువతకు అండగా ఉంటానని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఇలాంటి మంచి మార్గంలో నడుస్తూ పదిమందికి సేవ చేస్తే బాగుంటుందని సూచించారు. యువైసీ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు గొప్పగా ఉండాలని కోరారు. ఎన్నో వయప్యాసులకు వచ్చి ఫౌండేషన్ ను ప్రారంభించిన యువకులు అనునిత్యం కార్యక్రమాలను లక్ష్యంగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఫౌండేషన్ అంటే ఫోటోలు దిగి పత్రికల్లో వార్తలు రాసేవరకే ఉండకూడదని అనునిత్యం మంచి సేవా కార్యక్రమాలు చేపడితేనే ఫౌండేషన్ గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఎఫ్ సీఎన్ ఫౌండేషన్ ఎంతో గొప్ప కార్యక్రమాలు చేస్తుందని అనాథ వృద్ధులను అక్కున చేర్చుకుని చేస్తున్న సేవలు ఎన్నటికీ మర్చిపోలేని ఫౌండేషన్ నిర్వాహకులు గీతా థామస్ చిత్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

**అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి విశాల, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్**

ఎఫ్ సిఎన్ ఫౌండేషన్ లో మాత దినోత్సవాన్ని పురస్కరించుకొని నూతనంగా ప్రారంభించిన యువైసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమాన్ని కిషన్ పేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాల శ్రావణ్ రెడ్డి దంపతులను ఫౌండేషన్ నిర్వాహకులు మాతృ దినోత్సవ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించి పూల బొకే అందజేశారు.

**యువైసీ ఫౌండేషన్ లక్ష్యం..**

షాద్ నగర్ లో యుఐసి ఫౌండేషన్ లోగోను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లాంఛనంగా ప్రారంభించగా ఫౌండేషన్ అధ్యక్షులుగా మహమ్మద్ ఉస్మాన్, జనరల్ సెక్రెటరీ షేక్ అక్రమ లాల, అధికార ప్రతినిధి షేక్ సోహెల్, జాయింట్ సెక్రెటరీ షోయబ్ మతానీ, కోశాధికారిగా అబ్దుల్ ముతలిబ్ జామి, కార్యవర్గ సభ్యులుగా సయ్యద్ సయీద్, అజ్మత్, మహమ్మద్ అర్బాజ్, ఫిరోజ్, మహమ్మద్ వహబ్ సకీబి, ఫరీద్ తదితరులు ఫౌండేషన్ లో ఉన్నారు. అదేవిధంగా ఫౌండేషన్ సూచన సలహాదారులుగా ప్రముఖ మహిళ న్యాయవాదులు సబియా సుల్తానా, యాస్మిన్ లను ఎమ్మెల్యే శంకర్ అభినందించారు. ఫౌండేషన్ లక్ష్యం ఎంతో గొప్పదని విద్యా వైద్య కార్యక్రమాలతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలను లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు ఈ సమావేశంలో ప్రకటించారు.

**మహిళలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుభాకాంక్షలు**

మాత దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, సబియా సుల్తానా, ఆలియా సుల్తానా, యాస్మిన్ లకు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మాతృమూర్తుల దీవెనలు ఎల్లప్పుడూ తమ వెంట ఉండాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో అలియా సుల్తానా ఏదో ఒక రాగం పిలిచింది ఈ వేళ అంటూ పాట పాడి అలరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విశాల, శ్రావణ్ రెడ్డి, సబియ సుల్తానా, ఆలియా సుల్తానా, యాస్మిన్, కాంగ్రెస్ నాయకులు రఘునాయక్, మహమ్మద్ ఇబ్రహీం, అగ్గనూర్ బస్వం, కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, సయ్యద్ ఖదీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## సీజ్ ఫైర్.. సమాధానం లేని ప్రశ్నలెన్నో!

భారత్, పాక్ కాల్పుల విరమణకు అంగీకరించడంపై చాలా మంది తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఏం సాధించామని యుద్ధం ఆపారంటూ ప్రశ్నిస్తున్నారు. 'ఆపరేషన్ సిందూర్' చేపట్టడానికి కారణమైన పహల్గామ్ టెర్రర్ అటాక్ బాధితులకు న్యాయం జరిగిందా? ఆ ఉగ్రవాదులు అంతమయ్యా రా? POKను భారత్ స్వాధీనం చేసుకుందా? మరో ఉగ్రదాడి జరగకుండా US హామీ ఇస్తుందా? చనిపోయిన మన ప్రజలు, సైనికులు తిరిగి వచ్చారా? అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు.

## సంతోషకరమైన రోజు: తాను అభివృద్ధి చేసిన ఆకాష్ క్షిపణి వ్యవస్థ పాక్ దాడిని అడ్డుకోవడంపై తెలుగు శాస్త్రవేత్త

భారత్పై గురువారం పాకిస్థాన్ దాడి చేసిన రోజును తన జీవితంలో అత్యంత సంతోషకరమైన రోజుగా ప్రఖ్యాత తెలుగు శాస్త్రవేత్త ప్రహ్లాద రామారావు పేర్కొన్నారు. అయితే, ఆ సంతోషం పాక్ దాడి చేసినందుకు కాదు, పాక్ డ్రోన్లు, క్షిపణులను ఆకాష్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ పేల్చేసినందుకు. 15ఏళ్ల క్రితం ఈ వ్యవస్థను రామారావు అభివృద్ధి చేశారు. "నా బిడ్డ కచ్చితత్వంతో పనిచేయడం చూసి నాకు కన్నీళ్లు ఆగలేదు" అని ఆయన చెప్పారు.రామారావు ఆకాష్కు ప్రాజెక్ట్ డైరెక్టర్. అబ్దుల్ కలామ్ నేరుగా ఆయన్ను నియమించారు.




## కరాచీ బేకరీ పై దాడి...నేమ్ బోర్డు ధ్వంసం


- బేకరీ పేరు మార్చాలంటూ శంషాబాద్‌లో నిరసన
- సిటీలో పాకిస్తాన్ ఆనవాళ్లు ఉండొద్దంటూ నినాదాలు
- 'కరాచీ' పేరును కవర్లతో కప్పేసిన బేకరీ యాజమాన్యం
- శంషాబాద్‌లోని కరాచీ బేకరీపై శనివారం స్థానికులు, బీజేపీ నాయకులు దాడి చేశారు.




నేమ్ బోర్డును ధ్వంసం చేశారు. వెంటనే బేకరీ పేరును మార్చాలని డిమాండ్?చేశారు. సిటీలో పాకిస్తాన్?ఆనవాళ్లు ఉండకూడదని, అక్కడి సిటీ పేరు అయిన కరాచీని తొలగించాలన్నారు. బార్డర్?లో దేశం కోసం సైనికులు పోరాడుతుంటే శత్రుదేశానికి సంబంధించిన పేరును బేకరీకి ఎలా ఉంచుతారని ప్రశ్నించారు. పాకిస్తాన్ ముర్దాబాద్.. హిందుస్తాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. బేకరీకి జాతీయ జెండాను ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న ఎయిర్ పోర్టు పోలీసులు అక్కడికి చేరుకుని నిరసనకారులను అడ్డుకున్నారు. ఈ క్రమంలో కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. రేపటిలోగా బోర్డును తొలగింపజేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. బేకరీ పేరు మార్చకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆ తర్వాత బేకరీ యాజమాన్యం నేమ్?బోర్డును నల్లటి కవర్లతో కప్పేశారు.

## భారత్‌కి దొంగ దెబ్బ కొట్టే అలవాటు లేదు.. జగదీశ్వర్ గౌడ్

- చెప్పి చేసింది.ఇది పాకిస్తాన్ మీద యుద్ధం
- కాదు,టెర్రరిస్టులను అంతం చేసే ప్రక్రియ మాత్రమే...
- యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి ధైర్య సైనికుడితో మా హృదయం నిలుస్తుంది



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి:** ,పాకిస్తాన్ కాల్పుల విరమణ ఉల్లంఘనను తీవ్రంగా ఖండిస్తున్నాము అని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్..కాశ్మీర్‌లో శనివారం రాత్రి పాకిస్తాన్ కాల్పుల విరమణను ఉల్లంఘించడంతో రెండు దేశాల మధ్య కుదిరిన ఓపందాన్ని పాకిస్తాన్ ఉల్లంఘించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరాలనిఈరోజు మాదాపూర్ డివిజన్ పరిధిలోని శ్రావణి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పహాల్గం ఉగ్రవాదుల దాడిపై నిరసన,మరణించిన వారికి "సంతాప" ర్యాలీ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు,హాస్పిటల్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి పాల్గొని ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించరు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్

## రంగారెడ్డి రీజియన్ గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం నందు ప్రవేశం

రంగా రెడ్డి జిల్లా లో 2025-26 విద్యా సంవత్సరానికి తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల, కొత్తూరు నందు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో సిఇసి , హెచ్ఇసి గ్రూపులలో ప్రవేశము కొరకు 2024-25 విద్యా సంవత్సరము పదవ తరగతి లో ఉత్తీర్ణత పొందిన బాలురకు తేదీ.15.05.2025 ఉదయం 11.00 గంటలకు పివిటిజి కళాశాల(బాలురు) హయత్ నగర్ లో కౌన్సిలింగ్ నిర్వహించబడును. అట్టి కౌన్సిలింగ్ కు హాజరగు విద్యార్థులు 1.బదిలీ ధృవీకరణ పత్రము. 2. పదవ తరగతిలో సాధించిన మార్కుల మేమో (2024-25), 3. స్టడీ మరియు కండక్ట్ సర్టిఫికేట్. 4. కుల ధృవీకరణ పత్రము, 5. ఆదాయ ధృవీకరణ పత్రము (2024-25, గ్రామీణ ప్రాంతమునకు సంభందించిన వారు రూ. 1,50,000/-మరియు పట్టణ ప్రాంతమునకు సంభందించిన వారు రూ.2,00,000/- కు మించరాదు). 6. ఆధార్ జిరాక్స్ మరియు స్పోర్ట్స్, అర్ఫాన్, PHC ధృవీకరణ పత్రములు, 3 కలర్ ఫోటోలు, రెండు జతల నకలు కాపీలుతో హాజరు కాగలరని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ పాఠశాల/కళాశాల , కొత్తూరు ప్రిన్సిపల్ శ్రీ బి.బాలాజీ గారు తెలిపారు. కాబట్టిసిఇసి, హెచ్ఎసి, గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్ల యందు ప్రవేశం పొందగోరే బాలురు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ కొత్తూరు మండల గిరిజన బాలుర సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు

## ఎమ్మెల్యే అబద్ధపు ప్రచారంతో మానసిక వేదనలో ప్రజలు : మాజీ ఎమ్మెల్యే సత్తి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి బలభద్రపురంలో క్యాన్సర్ మహమ్మారి విజృంభిస్తుందని వ్యాఖ్యలు చేయడంతో మీడియా ఛానల్స్ నిజమని భావించి ఆ వార్తకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని అనపర్తి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అబద్ధపు ప్రచారంతో బలభద్రపురం ప్రాంత ప్రజలు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని తెలిపారు. కొంతమంది గ్రామం విడిచి వెళ్లిపోయారని వ్యాపారాలు, భూముల విలువలు పడిపోయాయని మాజీ ఎమ్మెల్యే సత్తి విమర్శించారు. ఈనెల 8వ తేదీన గర్భిణీ స్త్రీ వచ్చి మా అత్తయ్య ఇల్లు బలభద్రపురంలో ఉంది అక్కడికి వెళ్ళవచ్చా అని అడిగిందంటే అక్కడి దుస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. బలభద్రపురంలో క్యాన్సర్ కేసులు జాతీయ సగటుతో పోలిస్తే చాలా తక్కువని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రకటించారని మాజీ ఎమ్మెల్యే వివరించారు. గ్రాసిమ్ ఇండస్ట్రీ నుంచి ముడుపుల కోసమే ఇటువంటి ప్రచారంలో ఎమ్మెల్యే నిమగ్నమయ్యారని ఆరోపించారు. ఒక బాధ్యతాయుత ప్రజా ప్రతినిధిగా వ్యవహరించాలే తప్ప అబద్ధపు ప్రచారం మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి సూచించారు.

# దారి తెన్నూ లేని దిక్కుమాలిన దేశం

ఒక దేశంపై బాంబులేయడానికి యుద్ధ విమానమెక్కి శత్రుదేశం సైనికుడు ఆ దేశంలోకి ప్రవేశించాడు. అతడి టైమ్ బాగోలేక ఆ విమానం క్రాష్-ల్యాండ్ అయి ఆ శత్రు దేశంలో పడిపోయింది. అతడు ప్రాణాలతో శత్రు సైన్యానికి చిక్కాడు. ఇప్పుడు అతను సజీవంగా స్వదేశానికి చేరే అవకాశం ఎంత?పేపర్ పైన ఉన్న జెనీవా ఒప్పందాలు, అంతర్జాతీయ మానవహక్కుల రూల్స్ సరే.. అతన్ని చిత్ర హింసలు పెట్టి చంపేసి, క్రాష్ ల్యాండింగ్ సమయంలోనే చనిపోయాడని చెప్పడం, లేదా సెల్ లో స్నానానికి ఇచ్చిన తువ్వాలుతో ఉరివేసుకున్నాడని చెప్పి, ప్రపంచాన్ని నమ్మించడం ఎంత సేపు.. అసలు ఓ దేశం పై బాంబులేయడానికి వచ్చిన వ్యక్తిని ప్రాణాలతో వదిలిపెట్టమని గట్టిగా చెప్పేంత నీతిమంతులు ఎవరు ఉన్నారు గనక..? అయినప్పటికీ, భారత వైమానిక దళ కెప్టెన్- అభినందన్ పాక్ ఆర్మీ కి చిక్కి కూడా సురక్షితంగా వెనక్కి వచ్చాడు. దీనికి ఏకైక కారణం - అప్పటి పాక్ ప్రధాని - ఇమ్రాన్ ఖాన్. భారత్ వైపు పాక్ శాంతి హస్తం చాపుతుందనేదానికి గుర్తుగా అభినందన్‌ని వదిలిపెడుతున్నట్లు ఇమ్రాన్ ఖాన్ అప్పట్లో ప్రకటించాడు.ప్రస్తుతం ఉన్న పాకిస్తాన్ ప్రధాని ఓ జోకర్. అభినందన్ లాంటి పరిస్థితి ప్రస్తుతం వస్తే, ఆ జోకర్ ప్రధాని వేషాలు మామూలుగా ఉండవు. కానీ, ఇమ్రాన్ ఖాన్ ఎలాంటి హంగూ-ఆర్భాటాలు లేకుండా, అభినందన్ ని గౌరవంగా బార్డర్ దాటించాడు. ఇమ్రాన్ ఖాన్ మూడేళ్ళపాలనలో ఇలాంటి గొప్ప విషయాలు చాలా కనిపిస్తాయి. తన దేశం ఆర్థికంగా దివాలా అంచున ఉందనే విషయాన్ని గుర్తించి, చాలా దిద్దుబాటు చర్యలు చేపట్టాడు. విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తూ అధునాతన యూనివర్సిటీల్ని నెలకొల్పే ప్రయత్నాలు చేశాడు. తమదేశం తీవ్రవాదం కారణంగా చాలా నష్టపోయిందనే విషయాన్ని బాహాటంగానే ప్రకటించి, ఇకపై ఎలాంటి తీవ్రవాదాన్నీ తాము ప్రోత్సహించబోమని కరాఖండీగా చెప్పడమే కాకుండా ఆ దిశగా చర్యలు కూడా తీసుకున్నాడు.వరల్డ్ ఇస్లామోఫోబియా డే ను ఐక్యరాజ్యసమితి అధికారికంగా ప్రకటించేలా చాలా కృషి చేశాడు. సౌదీ లాంటి సంపన్న దేశాలు చేయలేకపోయిన పని ఇది. ఇండోనేషియా-మలేసియా-టర్కీ లాంటి దేశాలతో కలిసి, వరల్డ్ ముస్లింస్ కి గల్ఫ్ దేశాలు మాత్రమే పెద్దదిక్కనే మోనోపలీకి గండి కొట్టేలా పావులు కదిపాడు. అటు ఆఫ్ఘనిస్తాన్ యుద్ధంలో అమెరికా కు అన్నివిధాలుగా సహాయం చేసికూడా మాకు మిగిలిందేంటని అమెరికా,నాటో దేశాల్ని నిలదీయడమే కాకుండా, రష్యా తో కూడా సత్సంబంధాల్ని నెలకొల్పుకున్నాడు. ఇంత తెలివి,క్లారిటీ,ధైర్యం ఉన్న నాయకుడు రూల్ ప్రకారమైతే సద్దాం, గడాఫీల్లా ఉరికంభం ఎక్కాలి.. కానీ, ఇతనికి ఇంకా నూకలు రాసిపెట్టి ఉండటంతో జైల్లో పడ్డాడు. 2024 లో జరిగిన ఎన్నికల్లో,ఇమ్రాన్ ఖాన్ జైల్లో ఉండి కూడా, ఎలాంటి ప్రచారం లేకుండానే ఇతని పార్టీ మెజారిటీ స్థానాలు గెలిచింది. అక్కడి ప్రజల్లో ఇతని క్రేజ్ కి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలి. ప్రజామోదం ఉన్న నాయకుడు ప్రధాని అయితే ఆర్మీ పప్పులుడకవనే కారణంతో అతన్ని మాత్రం జైల్లోనే మగ్గేలా చేస్తున్నారు. అక్కడి పాలనను నడిపేది ఆర్మీ, ఆ ఆర్మీని నడిపేది అమ్రికా గూఢాచార సీఐఏ. తాము అమ్రికా,బ్రిటన్ లాంటి దేశాలకోసం గత మూడు దశాబ్దాలుగా డర్టీ వర్క్(తీవ్రవాదం) చేస్తున్నామని, ఇటీవల పాక్ రక్షణమంత్రి స్కై న్యూస్ ఇంటర్వ్యూలో బాహాటంగానే చెప్పిన విషయం గమనార్హం. అంటే, ఇండియా డీల్ చేసేది మామూలు రోగ్ కంట్రీతో కాదు, ప్రపంచంలో పెద్దన్నలకు డర్టీ పనులు చేసిపెట్టే రోగ్ కంట్రీతో. ఈ విషయం అర్థమవుతే, ఆ రోగ్ కంట్రీకి అవసరమైనప్పుడు, దానిని ఆదుకోవడానికి పెద్దన్నలు ఎంటరవుతాయనే విషయం కామన్సెన్స్ ఉన్నోల్లందరికీ అర్థమవుతుంది. నిన్నటి IMFఅప్పు దానికి చక్కటి ఉదాహరణ. ఇలాంటి రోగ్ కంట్రీతో డీల్ చేయాలంటే ముందు చూపు,దీర్ఘకాలిక వ్యూహాలు ఉండాలి. మన 56 ఇంచి యొక్క ముందు చూపు, రాబోయే రాష్ట్ర ఎన్నికలకు మించి ఉండదనే విషయం బుద్ధిజీవులందరికీ తెలిసిందే. కానీ, సోకాల్డ్ లిబరల్ మేధావులు కూడా, ఆ విషయం తెలీనట్లు, గుర్తులేనట్లు,మర్చిపోయినట్లు నటిస్తూ - అన్ని లక్షల మంది సైనికుల మధ్య తీవ్రవాదులు ఎక్కడినుండీ ఊడిపడ్డారనే ప్రశ్నను కాసేపు పక్కనపెట్టి, "ఇలాంటి సమయంలో ప్రభుత్వానికి మద్దతివ్వాలనే పవిత్రకార్యాన్ని" భుజాలకెత్తుకోవడమే అసలు విషాదం. వరుణ్ గ్రోవర్ - ఫేమస్ సినిమా కథా/గేయ రచయిత, మరియు స్టాండప్ కమేడియన్. ఇటీవల ఓ షోలో, ఓ మాట చెప్పాడు. అది -"భారత దేశం ఈ అధ్వాన్న దశలో ఉండటానికి ప్రధాన కారణం ఇక్కడి "లిబరల్సే". ఇతర దేశాల్లో,సమాజాల్లో లిబరల్స్ లిబలర్ గా ఉంటారు,ఆలోచిస్తారు. ఇక్కడ మాత్రం అస్తమానం తాము లిబరల్ అని నిరూపించుకునే ప్రయత్నాల్లో బిజీగా ఉంటారు" - అని చెప్పాడు. గత నాలుగు రోజులుగా కొందరు లిబరల్స్ వేషాలు దీనిని ధృవీకరిస్తున్నాయి.

## "ఇండియా పాకిస్తాన్ వ్యవహారాల్లో తల దూర్చితే అమెరికా నోరుమూసుకుని కూర్చోదు. ఇండియాకు తగిన గుణపాఠం చెప్పుతాం"

**- రిచర్డ్ నిక్సన్, అమెరికా అధ్యక్షుడు.**

" ఇండియా అమెరికాను స్నేహితునిగా పరిగణిస్తోంది. యజమానిగా కాదు. తన భవితవ్యాన్ని లిఖించుకోగల శక్తి ఇండియాకు ఉంది. పరిస్థితులను బట్టి ఎవరితో ఎలా వ్యవరించాలో మాకు తెలుసు."**- ఇందిరాగాంధీ, భారత ప్రధాని.**
1971 లో అమెరికా అధ్యక్ష భవనం వైట్హౌస్ లో ఇరువురు నేతల మధ్య ముఖాముఖి జరిగిన సంభాషణల్లో ఇది చిన్న భాగం. దీని తర్వాత జరగవలసిన భారత-అమెరికా సంయుక్త పత్రికా సమావేశాన్ని ఏకపక్షంగా రద్దు చేసి ఇందిరాగాంధీ తనకే సాధ్యమైన ఠీవి తో వైట్ హౌస్ నుంచి బయటకు వచ్చింది.డ్కోలు చెప్పేందుకు కారువరకు వచ్చిన అప్పటి అమెరికా విదేశాంగ కార్యదర్శి, జాతీయ భద్రతా సలహాదారు హెన్రి కిస్సింజర్ ఇందిరా గాంధీ కారు ఏక్కుతుండగా " మేడం అధ్యక్షునితో మీరు కొంత సహనంగా వ్యవహరించి ఉండాల్సిందని అనుకోవటం లేదా" అని అడిగినప్పుడు " మీ సలహాకు ధన్యవాదాలు. ఒక అభివృద్ధి చెందుతున్న దేశంగా అకృత్యాలపై పోరాడేందుకు తగినంత దృఢంగా నిటారుగా మా వెన్నెముక ఉంది. వేలమైళ్ళ దూరంనుండి ఏదేశాన్నైనా శాసించే రోజులు గతించాయని మేము రుజువు చేస్తామ"ని ఇందిరాగాంధీ అన్నారని హెన్రి కిస్సింజర్ తన ఆత్మకథలో రాశారు.తర్వాత ఇందిరాగాంధీ ప్రయాణించిన ఎయిర్ ఇండియా బోయింగ్ పాలం ( ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ) లో దిగంగానే ఇందిరాగాంధీ నాటి ప్రతిపక్షనేత అటల్ బిహారీ వాజపేయి ని తక్షణం తన నివాసానికి పిలిపించుకున్నారు.ఒక గంట ఏకాంత చర్చల అనంతరం వాజపేయి హడావిడిగా వెళ్లిపోయారు. ఆ తర్వాత తెలిసింది ఐక్యరాజ్యసమితిలో భారత్ కు వాజపేయి ప్రాతినిధ్యం వహించనున్నారని.బి.బి.సి ప్రతినిధి డోనాల్డ్ పాల్ " ఇందిరాజి మిమ్మల్ని బలమైన ప్రత్యర్థిగా భావిస్తారు కదా! అయినప్పటికీ ఈ ప్రభుత్వ విధానాన్ని సమర్థిస్తూ ఐక్యరాజ్యసమితి లో మీరు గొంతు చించుకోగలనని భావిస్తున్నారా?" అని వాజపేయిని ప్రశ్నించాడు.దానికి " ఒక తోటలో గులాబీ ఉంటుంది. ఒక లిల్లీ కూడా ఉంటుంది. రెండూ తానే అందమైనదాన్ని అనుకుంటాయి. ఐతే తోట సంక్షోభంలో పడినప్పుడు మొత్తం తోట అందాన్ని కాపాడుకోటానికి రెండూ ఒకటిగానే ఉంటాయి. తోటను కాపాడుకొనేందుకు ఈరోజు ఇక్కడికి వచ్చాను. ఇదే భారత ప్రజాస్వామ్యం" అని వాజపేయి సమాధానం.తర్వాతి చరిత్ర తెలిసిందే ! అమెరికా పాకిస్థాన్ కు 270 పాటన్ టాంక్ లు పంపింది. ప్రపంచ మీడియా ప్రతినిధులను పిలిచి తమ టాంక్ లు ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసినవని అందువల్ల వాటిని ధ్వంసం చేయటం సాధ్యం కాదని ప్రదర్శించుకుంది. అమెరికా ఆంతర్యం విదితమే ! ఇండియాకు మరే దేశమూ సహాయం చేయకూడదని ప్రపంచ దేశాలకు అదొక హెచ్చరిక.అక్కడితో అమెరికా ఆగిపోలేదు.భారత దేశానికి చమురు సరఫరా చేసే ఏకైక అమెరికా కంపెనీ బర్మాషెల్ కంపెనీని సరఫరా నిలిపివయమంది. భవిష్యత్ లో కూడా భారత్ తో వ్యాపారం చేయరాదని శాసించింది.తర్వాతి చరిత్ర ఎదురు తిరగటమే! ఇందిరాగాంధీ అద్భుత దౌత్యనీతి వల్ల యుక్రెయిన్ నుండి చమురు సరఫరా జరిగింది.ఒకరోజు యుద్ధంలోనే 270 టాంకులు ధ్వంసమయ్యాయి. ధ్వంసమైన టాంక్ లను ఇండియా కు తెచ్చి ప్రదర్శించారు. రాజస్థాన్ లోని మండే ఎడారులు అమెరికా ప్రతిష్ట భంగ పాటుకు నేటికీ సాక్షీభూతంగా నిలుస్తున్నాయి. పద్దెనిమిది రోజుల యుద్ధం 1.5 లక్షల పాకిస్తానీయులను యుద్ధఖైదీలుగా పట్టుకోవటంతో ముగిసింది.లాహెూర్ జైలునుండి ముజిబుర్ రెహ్మాన్ విడుదలయ్యారు.మార్చి నెలలో బంగ్లాదేశ్ ను స్వతంత్రదేశంగా గుర్తిస్తూ ఇందిరాగాంధీ పార్లమెంట్ లో ప్రకటించారు.వాజపేయి ఇందిరాగాంధీని "దుర్గామాత" అని సంబోధించారు.ఈ సంఘటనలు దీర్ఘకాలిక ప్రయోజనాలు కల్పించాయి.- ఇండియా సొంత చమురు సంస్థ ఇండియన్ ఆయిల్ రూపుదిద్దుకొంది.- ఒక బలమైన దేశంగా ఇండియా ప్రపంచానికి చాటి చెప్పింది.-అలీన దేశాల కూటమిని ఇండియా ముందుండి నడిపింది. ఈ కూటమికి తిరుగులేని నాయకుడిగా రూపొందింది.శక్తివంతమైన ఆకాలం , ఆనాటి సంఘటనలు కాలగర్భంలో కలిసిపోయాయి.నిజమైన చరిత్ర ఇప్పటికీ మార్గదర్శిగా ఉంటుంది.నాటినుండి ఇండియా ఏభై సంవత్సరాలు గడిపేసింది. ఒకవిధమైన అలసట స్వభావం గోచరిస్తోంది..పరిస్తితులను పోల్చి చూసుకోండి

## బాల సంస్కార్ 2025 వేసవి శిక్షణ శిబిరం విద్యార్థుల భవిష్యత్తుకు దోహదం...




**● శిబిరముగింపు కార్యక్రమంలో సీఏ నిరంజన చారి,గాజుల రవీందర్, మధుసూదన్ రావు ...**

**కరీంనగర్,మే11:** మాధవ సేవా సమితి కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల సంస్కార్ 2025 వేసవి శిక్షణ శిబిరం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదం చేస్తుందని సి ఏ నిరంజనా చారి, బాల సంస్కార్ నిర్వాహకులు మధుసూదన్ రావు, ప్రధానవక్త గాజుల రవీందర్ తెలిపారు. ఆదివారం రోజున కరీంనగర్ పట్టణంలోని మాధవ నిలయంలో బాల సంస్కార్ 2025 వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం జరిగింది. ఇట్టి ప్రోగ్రాంకు ముఖ్య అతిథులుగా వక్తలుగా హాజరైన వారు మాట్లాడుతూ 10 రోజులపాటు జరిగిన బాల సంస్కార్ వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులు నేర్చుకున్న వివిధ అంశాలు, విషయాలు ఎంతగానోఉపయోగపడతాయన్నారు. ముఖ్యంగా ఆసనాలు, సూర్య నమస్కారం, దేశభక్తి పాటలు, సంస్కృతంలో స్వీయ పరిచయం, భజన, పిల్లల మధ్య సఖ్యత,జట్టు విధానం లాంటివి విద్యార్థులను ఉన్నత మార్గం వైపు నడిపిస్తాయన్నారు. ఏ దేశంలో లేని విధంగా మన భారతదేశంలో విద్యార్థుల అభివృద్ధిలో తల్లి పాత్ర కీలకంగా ఉంటుందని, తల్లి అంకితభావం గర్వకారణం లాంటిదన్నారు. ఉద్యోగుల కు తీరిక లేక నైతికతకు, విలువలకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి శిక్షణ శిబిరాలు విలువలు నైతికతను పెంపొందించడానికి తోడ్పాటును అందిస్తాయన్నారు. విలువలు అనేవి చెప్పడం ద్వారా రావని, గ్రహించడం ద్వారా ఎదుటివారిని చూసి అనుకరించడం ద్వారా అభివృద్ధిలోకి, ఉన్నత స్థితికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. తాతలనాటి తరతరాల, సంస్కృతి సాంప్రదాయాల గురించి తల్లితండ్రులు పిల్లలకు తెలియజేయాలని , విలువల గురించి చెప్పాలని తెలిపారు. మార్కులు కాదు , జ్ఞానం ముఖ్యమని, ఉన్నత చదువులు కాదు ఉన్నత విలువలు ముఖ్యమని చెప్పారు., ఐఐటీలు, విదేశాలకు వెళ్లాలని డబ్బుల సంపాదనలో పడి యంత్రాల వలె పనిచేస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుకు కావలసిన జ్ఞాన సముపార్జన,ధార్మిక విలువలు పెంపొందించడానికి తగిన కృషి చేయాలని తెలిపారు. సమాజంలో ఉన్న ప్రస్తుత విధానాలు , వింత పోకడలు, పద్ధతులు మార్చుకోకపోతే యువతరం భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈకార్యక్రమం లో పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ పది రోజులు జరిగిన బాల సంస్కార్ శిబిరం వల్ల తమ పిల్లల్లో సత్పరివర్తన తీసుకువస్తుందని ఆశ ఉందన్నారు. పిల్లలకు కుటుంబ విలువల గురించి తెలియజేయడంసంతోషకరమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఎప్పుడు జరగాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని మాతృహస్థ భోజనంతో ముగించారు. ఇట్టి కార్యక్రమంలో నగర కార్యవాహ చామ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




## నర్సింహా యాదవ్ కూతురు వివాహ మహోత్సవంలో పాల్గొన్న శ్రీవర్ధన్ రెడ్డి..



బిజెపి నాయకుడు పసుల నర్సింహా యాదవ్ కూతురు వివాహ మహోత్సవం లో మరియు వివిధ వివాహ మహోత్సవాలలో బిజెపి రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారితో పాటు దేపల్లి అశోక్ గౌడ్,వంశీ కృష్ణ,రఘురామ్ గౌడ్,మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద్ రెడ్డిని పరామర్శించిన నాగు



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న జనసేన అనపర్తి మండల అధ్యక్షులు ఎన్ ఆర్ కె ప్రసాద్ రెడ్డిని ఆదివారం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రావాడ నాగు పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇంకా కె.వి.రామా రావు, ముత్యాల చంటి, ర్యాలీ చంటి, గణేష్‌లు ఉన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యారులు సద్వినియోగం చేసుకోవాలి

**- రామన్నపేట ఎంఈఓ గవ్వ జ్యోతి**

**రామన్నపేట మే 11:** వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేట ఎంఈఓ గవ్వ జ్యోతి పత్రిక ప్రకటనలో తెలిపారు. మే నెల 15 వ తేది నుండి 15 రోజుల పాటు 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈ శిబిరంలో ఇండోర్, ఔట్ డోర్ క్రీడలు అలాగే స్పోకెన్ ఇంగ్లీషు, చిత్రలేఖనం తదితర విభాగాల్లో శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ శిబిరాన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామన్నపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంద్రపాలనగరం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లంకి లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా పాఠశాలల పరిసర ప్రాంత విద్యారులు ప్రధానోపాధ్యాయులను సంప్రదించి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**మహబూబాబాద్ మే 11:** మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని జమండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 సంవత్సరం విద్యార్థులు, గురువులకు జ్ఞాపకాలు అందించారు. విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఆదివారము పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగిందిపూర్వ విద్యార్థులు అంబాల శివకుమార్, అంబాల విజయ్, సూరబోయిన సుధాకర్, కప్పురపు అనిల్. సుధాకర్, రహీం. కాజా బాషా. అశోక్, రాజు,రమేష్,అమ్మాయిలు శ్రావణి జ్యోతి, స్వప్న, దివ్య, సృజన, కవిత తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ కమిటి - నీర్నెముల ( తాత్కాలిక కమిటీ) ఎన్నిక

**రామన్నపేట మే 11:**రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో నీటి సంరక్షణ కమిటీని ఏర్పాటు అయినది ఈ కమిటీ సలహాదారులుగాలి బోయిని ఆనంద్(మాజీ సర్పంచ్)ఆవుల నరసింహ(మాజీ సర్పంచ్) నాగటి ఉపేందర్ (మాజీ వైస్ ఎంపిపి) ఆవుల సత్యనారాయణ చల్ల సత్య ప్రకాష్(మాజీ ఉప సర్పంచ్)ఆవుల క్రాంతి కుమార్(యాదవ సంఘం అధ్యక్షులు)నోముల యాదగిరి(మాజీ వార్డు సభ్యులు) ఆవుల పర్వతాలు నోముల చిరంజీవిపెరుమండ్ల నవీన్ అధ్యక్షులు.నోముల ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు.చల్ల యాదయ్య మస్కు బాబు చల్లమల్ల గోవర్ధన్ ప్రధాన కార్యదర్శిలి ఆవుల భగవంతం సహాయ కార్య దర్శులు బోయిని మల్లేశం సుర్వి బాలరాజు నాగటి అంజయ్య కోశాధికారిబండ జగన్మోహన్ రెడ్డి కమిటీ సభ్యులుగాలి నోముల స్వామి సుర్వి సతీష్ నోముల శంకర్‌పల్లెర్ల రవీందర్ రెడ్డినోముల విష్ణు కోయగూరి బాలకృష్ణ సుర్వి మల్లేశం నోముల వంశీముత్యాల శివ ఆవుల శ్రీధర్‌సుర్వి నవీన్‌కట్ట కుమార్‌ముత్యాల రమేష్ దాసరి శ్రవణ్‌నోముల గణేష్‌బతిని ఉపేందర్‌గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రతి ఎకరానికి రెండు పంటలకు గోదారి జలాలు అందించే బాధ్యత నాది

**● ఘనపూర్ నుండి నవాబ్ పేట ప్రధాన కాలువ పూడికతీత పనుల పరిశీలన ● ఎండను సైతం లెక్క చేయకుండా క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే కడియం ● వేగంగా పూడికతీత, చెట్ల తొలగింపు పూర్తి చేయాలి**

**● జూన్ 30నాటికీ పనులు పూర్తి చేయాలి**

**● అధికారులు, కాంట్రాక్టర్ సమన్వయంతో సకాలంలో పూర్తి చేయాలి: ఎమ్మెల్యే కడియం శ్రీహరి**







**హనుమకొండ, మే 11:** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి రెండు పంటలకు గోదావరి జలాలు అందించే బాధ్యత నాదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.రఘునాథపల్లి మండలం శ్రీమన్నారాయణ పురం, కంచనపల్లి గ్రామాల వద్ద ఘనపూర్ నుండి నవాబ్ పేట ప్రధాన కాలువ పూడికతీత, చెట్ల తొలగింపు, లేవలింగ్ పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి నీటి పారుదల శాఖ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లు, స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కంచనపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఘనపూర్ నుండి నవాబ్ పేట ప్రధాన కాలువ మారమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాన కాలువతో పాటు 10డిస్ట్రిబ్యూటరీస్ లు, సబ్ కెనాల్స్ లలో పూడికతీత, చెట్ల తొలగింపు, లేవలింగ్ పనులు ముమ్మరంగా జరుతున్నాయని అన్నారు. శ్రీమన్నారాయణపురం వద్ద ఇసుక మేటల తొలిగింపు, చెట్ల తొలగింపు, కంచనపల్లి వద్ద కెనాల్ పై బ్రిడ్జ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ వర్షాకాలం, యాసంగి వరకు ఈ కాలువ ద్వారా రెండు పంటలకు సాగు నీరు అందిస్తానని వచ్చే యాసంగి వరకు మొత్తం కెనాల్ సిసి లైనింగ్ పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఒకసారి సిసి లైనింగ్ పూర్తి అయితే రానున్న 50 ఏళ్ల వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మన పంట పొలాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. కంచనపల్లి గ్రామంలో ఇప్పటికే సుమారు 85లక్షల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. కంచనపల్లి గ్రామానికి 60 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, రెండవ విడతలో మరో 40ఇల్లు మంజూరు ఇస్తానని తెలిపారు. కంచనపల్లి నుండి బాంజీపేట వరకు త్వరలోనే బీటి రోడ్డు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. దేనబండ నుండి కమలాపురం వరకు అదనపు విద్యుత్ పోల్స్ ఏర్పాటుకు ఎంపీ నిధుల నుండి మంజూరు ఇప్పిస్తానని అన్నారు. అన్ని పనులు ఒకేసారి చేయడం అంటే కష్టమని రానున్న 3ఏళ్లలో కంచనపల్లి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని వెల్లడించారు. నియోజకవర్గంలో గతంలో చేతకాని దద్దమ్మలు ఉండేవారని విమర్శించారు. 10ఏళ్ల బిఆరఎస్ పాలనలో ఒక్కరికీ ఒక ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. కానీ ఇందిరమ్మ రాజ్యంలో నియోజకవర్గానికి 3వేల 500ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయాని అన్నారు. కొంత మంది కావాలని రాజకీయం చేస్తున్నారని, అయినా చెత్త మాటలు మాట్లాడే వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. బిఆరఎస్ అధికారం కోల్పోయిన అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం పైన విష ప్రచారం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణలో బాగుపడ్డది ఒక్క కల్వకుంట్ల కుటుంబం మాత్రమేనని అన్నారు. ఒక్క వారికే వేల కోట్ల ఆస్తులు, వందల ఎకరాల భూములు, లగ్జరీ ప్యాలెస్ లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు ఎస్ఈ సుధీర్, ఈఈ వినయ్ బాబు, డీఈ రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ విద్యా కుసుమాలు రిఫాహ్ ఉర్ రెహమాన్,సాయి వివేకానంద...

**● ఎఫ్‌సెట్‌లో 309 ర్యాంకు, జేఈఈ మెయిన్స్ లో 99.58 పర్సెంటైల్ సాధించిన రెహమాన్**

**● ఎప్సెట్‌లో 777 ర్యాంకు, జేఈఈ మెయిన్స్ లో 99.41 పర్సెంటైల్ సాధించిన సాయి వివేకానంద ● ఐఐటిలో సీటు సాధించే దిశగా రెహమాన్, సాయి వివేకానందల ప్రయత్నాలు.**





**హుజురాబాద్,మే11:** హుజురాబాద్ పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఆదివారం వెల్లడైన టీఎస్ ఎప్సెట్ 2025 ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించారు. పట్టణానికి చెందిన మహ్మద్ రిఫాహ్ ఉర్ రెహమాన్ 309 ర్యాంకు , మంచికట్ల సాయి వివేకానంద 777 ర్యాంకు సాధించారు. రెహమాన్ ఈ ఏడాది జరిగిన జేఈఈ మెయిన్స్ లో 99.58 పర్సెంటైల్ సాధించగా సాయి వివేకానంద జేఈఈ మెయిన్స్ లో 99.41 పర్సెంటైల్ సాధించారు. రెహమాన్, సాయి వివేకానందలు జేఈఈ అడ్వాన్స్ భాగంగా ఐఐటి లో సీటు సాధించేందుకు కృషి చేస్తున్నారు. టీఎస్ ఎప్సెట్, జేఈఈ మెయిన్స్ లో మంచి ప్రతిభ కనబర్చిన వీరిని విద్యావేత్తలు, వ్యాపారులు, ప్రముఖులు అభినందిస్తున్నారు.

**రెహమాన్ కుటుంబ నేపథ్యం** రెహమాన్ తండ్రి లాల్ మహమ్మద్ స్థానికంగా పూర్వ హాకీ క్రీడాకారుడిగా ఉన్నాడు. అలాగే హనుమకొండలో ప్రయివేట్ అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. తల్లి సాజిదా బేగం భూపాలపల్లి మండలం రాంపూర్లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. రహమాన్ తాత రాజ్ మహమ్మద్ హుజురాబాద్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేసారు. బాబాయ్ ఉస్మాన్ పాషా కూడా ఉపాధ్యాయునిగా పనిచేసారు. రెహమాన్ పదోతరగతి వరకు వరంగల్ కేంద్రీయ విద్యాలయంలో, ఇంటర్మీడియట్ రెజోనెన్స్ కళాశాలలో చదివాడు.

**సాయి వివేకానంద నేపథ్యం ఇది..** సాయి వివేకానంద తండ్రి మంచికట్ల రవీందర్ స్థానికంగా వ్యాపారవేత్తగా ఉండగా, తల్లి అరుణదేవి హనుమకొండ ఎస్వీఎస్ కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తోంది. సాయి వివేకానంద ప్రాథమిక ఉన్నత విద్యను హనుమకొండ సాకేత హైస్కూల్‌లో ఇంటర్మీడియట్ హైదరాబాద్ లోని శ్రీ చైతన్య కళాశాలలో చదివాడు.

**రిఫాహ్ ఉర్ రెహమాన్, సాయి వివేకానందలకు అభినందనల వెల్లువ...** ఎప్సెట్ తో పాటు జేఈఈ మెయిన్స్ లో మంచి ప్రతిభ కనబర్చిన హుజురాబాద్ పట్టణానికి చెందిన రిఫాహ్ ఉర్ రెహమాన్, మంచికట్ల సాయి వివేకానంద లను తహసీల్దార్ పోతిరెడ్డి రవీందర్, పీఆర్టీయూ తెలంగాణా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావులకార్ వెంకటేష్, బీజేపీ సీనియర్ నేత గంగిశెట్టి రాజు, ఇన్ఫార్ సాఫ్ట్వేర్ వైస్ ప్రెసిడెంట్ గంగిశెట్టి రాఘవేందర్, ఫ్రాంక్లిక్ ఐటి మేనేజర్ భూపతి శ్రీనివాస్, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నేత గంగిశెట్టి రఘు, న్యాయవాది కేతిరి శ్రీనివాస్ రెడ్డి,ఎస్బిఐ సైదాపూర్ బ్రాంచ్ మేనేజర్ లింగాపురం చంద్రశేఖర్, మిడ్ మానేరు డీఈఈ బండారు సత్యనారాయణ, ఎస్సారార్ డిగ్రీ కళాశాల లెక్చరర్ రాజేంద్రం, ఎన్నారైలు నాగమల్ల శ్రీనివాస్, పసుల రమేష్, కుడికాల పుండరీకం, కందుకూరి రమేష్ బాబు,నసీర్, వేద పండితులు అనుముల ప్రవీణ్ శర్మ, ఉపాధ్యాయులు గోగుల కరంవీర్, బొమ్మకంటి మురళీధర్, రమణా రెడ్డి, రఘురాములు, పొన్నోజు సంతోష్ కుమార్, గోలి సురేష్, దేవోజుల శ్రీనివాస్, అక్కినపల్లి అనిల్, కటకం రాజు, నాగుల వెంకట రమణ, సముద్రాల వేణుగోపాల్, మంచికట్ల రవి, సబ్బని వేణుగోపాల్, బి ఆర్ ఎస్ నేత రావుల రాజలింగా రెడ్డి, ప్రొద్దుటూరు స్వామిరెడ్డి, దల్జీత్ సింగ్,గూడూరి కాంతా రెడ్డి, దూలం కిరణ్, లెంకలపల్లి కుమారస్వామి,మల్లా రెడ్డి, నల్ల సదయ్య, నార్ల శ్రీనివాస్, నెర్సు జగన్ మోహన్, నరహరి తిరుపతి రెడ్డి, అంగరిక రాజేంద్ర ప్రసాద్,ప్రతాప శ్రీనివాస్, స్పోర్ట్స్మెన్ గట్టు శ్రీధర్, నసీరోద్దిన్,కొమురవెల్లి శ్రీనివాస్, పెందోట కృష్ణమోహన్ తదితరులు అభినందించారు.

# డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న మైస ఉపేందర్ మాదిగ, నేతలు

**హనుమకొండ, మే 11 :** ధర్మసాగర్ మండలం కేశవనగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ, విగ్రహ కమిటీ నేతలు, నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మైస ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అయిన భారత దేశం నేటికి ఐక్యంగా ఉంది అంటే, భిన్నత్వంలో ఏకత్వం కొనసాగుతుంది అంటే దానికి కారణం అంబేద్కర్ రాజ్యాంగం మాత్రమేనని వివరించారు. దేశంలోని అన్ని మతాలకు, కులాలకు, వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించారాని తెలిపారు. సమాజంలో అంటరాని తనాన్ని, కులవివక్షకు గురవుతున్న వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించిన మహనీయులు అంబేద్కర్ అని కొనియాడారు. ఎమ్ హెచ్ పి ఎస్ నాయకులు, పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా బీజేపీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్ జన్మదిన వేడుకలు...



**కరీంనగర్ టౌన్ మే 11:** కరీంనగర్ పట్టణంలోని మార్కెట్ గ్రౌండ్లో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్ 50వ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం హనుమాన్ ఆలయంలో పూజలు చేసి, 120 మంది హనుమాన్ స్వాములకు అన్నదానం ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, స్వాముల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. అనంతరం ఎన్నం ప్రకాష్ కుటుంబాన్ని స్వాములు చల్లగా ఉండి ఉన్నత పదవులను అధిరోహించాలని దీవించారు.

## అమర జవాన్లకు సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శనతో ర్యాలీ



**యాదాద్రి మే 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించబడిన అమర జవాన్లకు సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శనతో ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది.యుద్ధభూమిలో వీరమరణం పొందిన అమర జవాన్లకు అశ్రు నివాళులు అర్పించి సంఘీభావంగా ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఊట్కూరి సురేష్ , తదితర ముఖ్య మండల పరిసర ప్రాంత నాయకులు, యువకులు, పట్టణ కేంద్ర నాయకులు, యువకులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా దేవాలయంలో పూజలు



**యాదాద్రి మే 11:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం కాటేపల్లి గ్రామంలో ఆదివారం రోజున మన దేశ సరిహద్దులో జరుగుతున్న ఆపరేషన్ సింధూర్ లో మన జవాన్లకు విజయం చేకూరాలని కోరుకుంటూ గ్రామ ప్రజల సమక్షంలో రాములవారి గుడి దగ్గర ఆర్మీ జవాన్ల శ్రేయస్సు,శక్తి విజయం కోసం విశ్రాంత సైనికులు ఏనుగు బాలకృష్ణ రెడ్డి, పచ్చిమట్ల హరికృష్ణ, పల్లపు కరుణాకర్, ఆధ్వర్యంలో పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ మంత్రి రాజు, బురెడ్డి జనమేంజయ్య రెడ్డి, పచ్చిమట్ల నర్సయ్య, పచ్చిమట్ల రాములు, వల్లాల సురేష్, దాసం నాగరాజు, వల్లాల నరేష్, గంధముల నాగరాజు, వల్లాల నాగరాజు, వద్దకొండ సాయి కిరణ్, వల్లాల బాల మల్లేష్, గ్రామ ప్రజలు, గ్రామ యువకులు, పాల్గొన్నారు

## సాయంకాలం వాకింగ్ చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న సామాన్యుడు

**- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**యాదాద్రి మే 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఉదయం నుండి సాయంత్రం వరకు అన్ని పర్యటనలు కార్యక్రమలు ముగించుకొని సాయంకాలము యాదగిరిగుట్ట పట్టణంలోని తన స్వగృహం నుండి చాయ్ హెూటల్ వరకు వాకింగ్ చేస్తు స్థానిక సమస్యలు తెలుసుకున్న సామాన్యుడు.సామాన్య వ్యక్తిగా జనంలో కలిసి జనం సమస్యలు తెలుసుకున్న జన సేవకుడు బీర్ల ఐలయ్య.

## పెద్ద పార్వతీపురంలోని జాతరలో పాల్గొని పూజలు నిర్వహించిన తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**యాదాద్రి మే 11:** పెద్ద పార్వతీపురం గ్రామంలో జరుగుతున్న శ్రీ రాధ, రుక్మిణి సమేత శ్రీ వేణుగోపాల స్వామి, శ్రీ శివ పార్వతుల కళ్యాణం మరియు శ్రీ నాగ దేవత జాతర మహెూత్సవాలలో బాగంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ప్రభు త్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని
## పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన

**ఇల్లందు, మే 09 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం చంద్రుతండా గ్రామ పంచాయతీ పరిధిలో గల చంద్రుతండా, రాజుతండా, సూర్యతండా, గోపియతండాలో పలువురి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి. అధికారులు వచ్చి మీకు ఇల్లు వచ్చాయి నిర్మాణానికి ఏర్పాట్లు చేసుకోమని పలువురికి చెప్పారు. దీంతో రాజుతండాకు చెందిన జరుపుల రమేశ్, అలాగే చంద్రుతండా, గోపితండాకు చెందిన పలువురు ఇంటి నిర్మాణానికి ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే తీరా ఇంటి నిర్మాణానికి ఏర్పాటు చేసుకున్న తర్వాత ఇందిరమ్మ కమిటీ అధికారులు వచ్చి మీకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని, రెండో లిస్ట్‌లో ఇస్తారని తెలిపారు. దీంతో పెద్ద పెద్ద బిల్డింగులు



ఉన్నవారికి మరో ఇల్లు కట్టుకునేందుకు ప్రభుత్వం మంజూరు చేయడాన్ని నిరసిస్తూ చంద్రుతండా పంచాయతీ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అధికార పార్టీ స్థానిక నాయకులు ఇందిరమ్మ ఇంటికి డబ్బులు తీసుకుని అనర్హులకు మంజూరు చేయిస్తున్నారని, ఇందిరమ్మ కమిటీని రద్దు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా
## రక్త నిల్వలు అందుబాటులో ఉంచాలి : డాక్టర్ రఘు

**నాగర్ కర్నూల్:** భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా రక్త నిల్వలనుఅధిక మొత్తంలో సేకరించి ఉంచాలని నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్ రఘుసూచించారు. ఈ నెల 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ఆస్పత్రిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రక్తనిల్వలను అధిక మొత్తంలో సేకరించి ఉంచాలని అన్నారు. అవసరమైతే సైనికులకు రక్తం నిల్వలను పంపిస్తామని తెలిపారు. రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సీ హనుమంతరావు పలుమార్లు రక్తాన్ని ఇస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. రక్తదానం చేయడం వల్ల దాతల్లో నూతన ఉత్తేజితం ఏర్పడుతుందని, రక్త కణాలు తిరిగి పునరుత్పత్తి అవుతాయని వెల్లడించారు .జిల్లా ఆస్పత్రిలో ప్రసవాలకు వచ్చిన గర్భిణులకు ,




ఆర్థోపెడిక్, సాధారణ శస్త్ర చికిత్సలకు రోగులకు నిత్యం పాజిటివ్ గ్రూపులతో పాటు నెగటివ్ గ్రూపు నిల్వలు కూడా అందుబాటులో ఉంచి ఉచితంగా అందజేస్తున్నామని వివరించారు. సాధారణ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ నుంచి కల్వకుర్తి అచ్చంపేట బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్ సెంటర్లకు కూడా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రక్త నిధి సేకరణ నర్సింగ్ సిబ్బందితో జరుగుతున్నట్లు జిల్లా నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జానకిదెవి, కార్యదర్శి యం. ఆనంద్, జోన్ సెవన్ ప్రెసిడెంట్ మన్మోహన్ రెడ్డి తెలిపారు. శిబిరంలో 40 మంది నర్సింగ్ ఆఫీసర్లు, 10మంది ఇతరులు రక్తదానం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ సి హనుమంతరావు, డాక్టర్ ప్రశాంత్, అజీమ్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ రోహిత్, డాక్టర్ అనిత, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు నిర్మల, అమృత, పద్మ ,సునీత, నర్సింగ్ ఆఫీసర్లు, మన్మోహన్ రెడ్డి రామాంజనేయులు, హరికృష్ణ, రాజశేఖర్, రాజు, మహేష్, పుష్పలత, చెన్నకేశవులు, ఉమాదేవి, సరస్వతి, జ్ఞానేశ్వరి, సువేద, రేవతి, కవిత, కిరణ్ బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్లు ఆంజనేయులు, ఫయాజ్ షాకీర్, పి.రామకృష్ణ, హెల్ప్ డెస్క్ ఇన్‌చార్జి టీయాదగిరి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో.. ఆరోగ్య
## మౌలిక సదుపాయాలపై జేపీ నడ్డా సమీక్ష

**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. సరిహద్దుల్లో సైనిక దాడులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా ఆ శాఖ సీనియర్ అధికారులతో శుక్రవారం సమావేశమయ్యారు. దేశంలోని ఆసుపత్రుల్లో ఆరోగ్య మౌలిక సదుపాయాల సంసిద్ధతను ఆయన సమీక్షించారు. దేశవ్యాప్తంగా హాస్పిటల్స్, ఆరోగ్య సౌకర్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ఆరోగ్య శాఖ అధికారులు కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు వివరించారు. కాగా, ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో పర్యాటకులతో సహా 26 మంది మరణించారు. దీనికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సైనిక దాడులను



భారత్ చేపట్టింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని 9 కీలక ఉగ్రవాద స్థావరాలు, శిక్షణ కేంద్రాలను ధ్వంసం చేసింది. సైనిక దాడుల్లో సుమారు వంద మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ నేపథ్యంలో సరిహద్దుల్లో పాక్ పాల్పడుతున్న దాడులను భారత్ తిప్పికొడుతున్నది.

# జూబ్లీహిల్స్‌లో వెస్ట్‌జోన్ ఆర్టీఏ కార్యాలయానికి స్థలం..
## వివాదాస్పదంగా ప్రభుత్వ నిర్ణయం

**బంజారాహిల్స్, మే 9:** ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే జూబ్లీహిల్స్ డివిజన్ పద్మాలయ అంబేద్కర్ బస్తీని అనుకుని ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలాన్ని పాతబస్తీకి చెందిన ఆర్టీఏ కార్యాలయం కోసం కేటాయించడం వివాదాన్ని రాజేసింది. పేదలు నివాసం ఉంటున్న ఫిలింనగర్ బస్తీల్లోని విద్యార్థుల కోసం జూనియర్ కాలేజీ, పేదల కోసం దవాఖాన నిర్మాణాల కోసం తాము ఎన్నో ఏండ్లుగా పోరాడుతుంటే ఖాళీ స్థలాలు లేవని చెప్పిన రెవెన్యూ అధికారులు.. వేరే నియోజకవర్గానికి చెందిన ఆర్టీఏ కార్యాలయానికి ఖరీదైన స్థలం ఎలా ఇస్తారంటూ స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ అభ్యంతరం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. షేక్‌పేట మండలం సర్వే నెంబర్ 403 టీఎస్-1, బ్లాక్ ఎఫ్, వార్డు 9లో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 78లో పద్మాలయ అంబేద్కర్ బస్తీని ఆనుకుని ఉన్న 1.30 ఎకరాల ఖాళీ స్థలంలో జూనియర్ కాలేజీ నిర్మించాలంటూ స్థానికులు ఎంతో కాలంగా డిమాండ్ చేస్తున్నారు. ఫిలింనగర్ 18 బస్తీల్లో సుమారు 1లక్షకు పైగా జనాభా ఉంటుందని, ఇక్కడ జూనియర్ కాలేజీ నిర్మిస్తే స్థానికులకు ప్రయోజనం ఉంటుందని ఇప్పటికే పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసారు. ఇదిలా ఉండా ఈ స్థలాన్ని వెస్ట్‌జోన్ ఆర్టీఏ కార్యాలయం నిర్మాణం కోసం కేటాయిస్తూ నెలరోజుల క్రితం జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం వివాదాస్పదంగా మారింది. ఈ నేపథ్యంలో కొన్నిరోజులుగా స్థలాన్ని చదును చేసేందుకు పనులు జరుగుతున్నాయి. కొండప్రాంతం కావడంతో మట్టి డంపింగ్ చేస్తూ స్థలాన్ని చదును చేస్తున్నారు. కాగా ఈ విషయంపై సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్‌తో పాటు స్థానికులు శుక్రవారం అక్కడకు వెళ్లి పనులను అడ్డుకున్నారు. పేద పిల్లల కోసం కాలేజీ నిర్మాణం చేయాల్సిన స్థలాన్ని వెస్ట్‌జోన్ ఆర్టీఏ




కార్యాలయానికి ఎలా ఇచ్చారంటూ కార్పొరేటర్ వెంకటేష్ రెవెన్యూ అధికారులతో పాటు ఆర్టీఏ అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించాలని, ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ప్రజల ఓట్లతో గెలిసిన దానం నాగేందర్ ఇక్కడి ప్రజలను గాలికి వదిలివేయడం దారుణమని ఆరోపించారు. పద్మాలయ అంబేద్కర్‌నగర్ బస్తీ పక్కనున్న 1.30 ఎకరాల స్థలాన్ని ఆర్టీఏ కార్యాలయానికి కేటాయిస్తూ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెస్ట్‌జోన్ ఆర్టీఏతో మాకేం సంబంధం..ప్రస్తుతం టోలీచౌకి సమీపంలోని నానల్‌నగర్‌లో ఓల్డ్ ముంబై రోడ్డుపై ఉన్న వెస్ట్‌జోన్ ఆర్టీఏ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతున్నందున తమకు స్థలం కేటాయించాలంటూ ఆరునెలల క్రితం జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ప్రభుత్వాన్ని కోరారు. దీంతో స్థలాన్ని చూడాలని కలెక్టర్ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ ఆర్డీవో, షేక్‌పేట తహసీల్దార్ పద్మాలయ అంబేద్కర్‌నగర్‌ను అనుకుని కేరళ భవన్ స్థలం పక్కనున్న 1.30ఎకరాల స్థలాన్ని సూచించారు. దీంతో ఈ స్థలాన్ని ఆర్టీఏ ఆఫీసు కోసం కేటాయించారు. కాగా తమకు ఎలాంటి సంబంధం లేని వెస్ట్‌జోన్ ఆర్టీఏ కార్యాలయం కోసం మా బస్తీని అనుకుని ఉన్న స్థలాన్ని ఎలా కేటాయిస్తారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వెస్ట్‌జోన్ ఆర్టీఏ పరిధిలోకి కార్వాన్, గోషామహల్, నాంపల్లి నియోజకవర్గాల పరిధిలోని అసిఫ్‌నగర్, గోల్కొండ, అహ్మద్‌నగర్, గోషా మహల్, జుమ్మెరాత్ బజార్, ఫస్ట్ లాన్సర్, మంగళ్‌హాట్, మాసాబ్ ట్యాంక్, రెడ్‌హిల్స్, టప్పా చబుత్రా, టోలీచౌకి, విజయనగర్ కాలనీ, మెహదీపట్నం ప్రాంతాలు వస్తాయి. ప్రస్తుతం ఓల్డ్ ముంబై రోడ్డులో ఉన్న వెస్ట్‌జోన్ కార్యాలయానికి ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పద్మాలయ అంబేద్కర్‌నగర్‌కు తరలించడం మానుకోవాలని, షేక్‌పేట, టోలీచౌకి, పరిసర ప్రాంతాల్లో ఖాళీ ప్రభుత్వ స్థలాల్లో ఆర్టీఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. వెంటనే స్థలం కేటాయింపును రద్దు చేయకపోతే నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు తక్కువగా ఉండడంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోయాయని, ఉన్న స్థలాలను వేరే వారికి కేటాయిస్తే ఊరుకునేది లేదని తేల్చిచెబుతున్నారు.

# పూరి జగన్నాథ్ ఆలయం వద్ద భద్రత కట్టుదిట్టం

**భువనేశ్వర్ :** భారత్ పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఒడిశాలోని పూరి జగన్నాథ్ ఆలయం వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు. ఆలయ పరిసరాల్లో పోలీసులు భారీగా మోహరించారు. ఎన్ఎస్‌జీ కమాండోలు ఆలయం వద్ద పరిస్థితిని సమీక్షించారు. ఆలయం చుట్టు, పరిసర ప్రాంతాల్లో నిఘా పెంచాలని, అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులు ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని పోలీసులు తెలిపారు. స్పెషల్ ఫోర్స్‌ను రంగంలోకి దించుతున్నట్లు పేర్కొన్నారు. పెట్రోలింగ్ వ్యవస్థను కూడా పెంచుతున్నామని చెప్పారు. పూరి ఆలయంతో పాటు సాంబాల్‌పూర్ జిల్లాలోని హీరాకుడ్ డ్యామ్ వద్ద పోలీసులు భద్రతను పెంచారు. ఇది ప్రపంచంలోనే అతి పొడవైన డ్యామ్. సరిహద్దుల్లో ఉద్రిక్తత నేపథ్యంలో ఈ డ్యామ్ వద్దకు పర్యాట



కులు ఎవర్నీ అనుమతించొద్దని అధికార యంత్రాంగం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయన్నారు. భువనేశ్వర్‌లోని బిజు పట్నాయక్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, జగత్‌సింగ్ పూర్‌లోని పారాదీప్ పోర్ట్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మరో వైపు బాలాసోర్ లోని డీఆర్‌డీవో వద్ద ఉన్నతాధికారులు అత్యున్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రక్షణ శాఖకు సంబంధించిన అంశాలపై చర్చించారు.

# పెరిగిన బాస్మతి బియ్యం ధరలు.. ఇండోపాక్ ఉద్రిక్తతల వల్ల కాదు !

**న్యూఢిల్లీ:** ఇటీవల బాస్మతి బియ్యం ధరలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఆల్ ఇండియా రైస్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సతీశ్ గోయల్ ఓ ప్రకటన చేశారు. బాస్మతి బియ్యానికి అధిక డిమాండ్ ఉందని, దాని వల్లే ఆ రైస్ రేటు పెరిగినట్లు వెల్లడించారు. ఇండోపాక్ ఉద్రిక్తతల వల్ల ఆ బియ్యానికి ధర పెరగలేదన్నారు. బాస్మతి రైస్‌కి చెందిన 1509, 1718 వెరైటీల ధరలు ఇటీవల మార్చి నెలలో పెరిగాయన్నారు. ఆ బియ్యానికి డిమాండ్ ఎక్కువగా ఉందన్నారు. ఇండోపాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో జరుగుతున్న రవాణా జాప్యం వల్ల బియ్యం ధర పెరగలేదన్నారు. సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్ దేశాల్లో బాస్మతి బియ్యానికి ఎక్కువ డిమాండ్ ఉందని, దాని వల్ల ఆ రేట్లు



పెరిగినట్లు చెప్పారు. ఇప్పటి వరకు బాస్మతి బియ్యం వాణిజ్యం ఎటువంటి ప్రభావం పడలేదన్నారు. ఆర్డర్‌లను చాలా స్మూత్‌గా డీల్ చేస్తున్నట్లు చెప్పారు. గత ఏడాది సెప్టెంబర్ 1509 బాస్మతి వెరైటీ బియ్యాన్ని కిలో రూ.62 కు అమ్మారని, ఆ తర్వాత వాటి ధరలు తగ్గాయని, పంట దిగుబడి పెరగడంవల్ల ధరలు తగ్గాయని ఏఐఆర్ఈఏ మాజీ అధ్యక్షుడు విజయ్ సేథియా తెలిపారు. ఫిబ్రవరి వరకు ఆ వెరైటీ ధర కిలో 52గా ఉందన్నారు. మార్చి నుంచి మాత్రం బియ్యం ధరలు పెరినట్లు చెప్పారు. ఇండో, పాక్ ఉద్రిక్తతలతో సంబంధం లేదన్నారు. 2024-25 సీజన్‌లో ఇండియా 60 లక్షల టన్నుల బాస్మతి బియ్యాన్ని ఎగుమతి చేశారని, ఇక పాకిస్థాన్ పది లక్షల టన్నుల బియ్యాన్ని షిప్పింగ్ చేసిందన్నారు.


# ఉపాధ్యాయ శిక్షణ తరగతులను ఒక పూట
## నిర్వహించాలి : టీఎస్ యూటీఎఫ్



**బోనకల్లు, మే 09 :** ప్రభుత్వం ఈ నెల 13వ తేదీ నుండి ఉపాధ్యాయులకు నిర్వహించే శిక్షణను ఎండల తీవ్రత దృష్ట్యా ఒక పూట మాత్రమే నిర్వహించాలని, అలాగే శిక్షణా కేంద్రంలో సరైన వసతులు కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ శుక్రవారం విద్యాశా ఖాధికారులకు విజ్ఞప్తి చేసింది. బోనకల్లులో జరిగిన కార్యకర్తల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడు తూం ఉపాధ్యాయులకు శిక్షణలు డివిజన్ కేంద్రాల్లో కూడా నిర్వహించాలని, ఉపాధ్యా యులందరూ సరైంది కాదన్నారు. ఉపాధ్యాయుల నివాస ప్రాంతాల ఆధారంగా వారికి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంపు కోసం ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా బడిబాట నిర్వహించాలని పిలుపు నిచ్చారు. పాఠశాలలు తెరిచేనాటికే పాఠ్యపుస్తకా లు, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్ అందిం చాలన్నారు. ప్రభుత్వం, అధికారులు, ఉపాధ్యా యులు సమన్వయంతో గ్రామాల్లో బడిబాట అందుబా టులో ఉన్న కేంద్రంలో శిక్షణకు హాజరయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సవి ఎండల తీవ్రత దృష్ట్యా జాగ్రత్తలు తీసుకుంటూ, ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శిక్షణలు నిర్వహించే విధంగా అధికారులు చూడాల న్నారు. ప్రభుత్వ పాఠశా లల్లో నమోదు పెంపు కోసం ఉపాధ్యా యులు స్వచ్ఛందంగా బడిబాట నిర్వహిం చాలని పిలుపు నిచ్చారు. పాఠశాలలు తెరిచేనాటికే పాఠ్యపుస్తకా లు, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్ అందిం చాలన్నారు. ప్రభుత్వం, అధికారులు, ఉపాధ్యా యులు సమన్వయంతో గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించా లన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వల్లంకొండ రాంబాబు, జిల్లా కార్యదర్శులు గుగులోతు రామకృష్ణ, బానోత్ రాందాస్, డీఎస్ నాగేశ్వరరావు, ఉద్దండ్ షరీఫ్, బానోత్

# ఆ పది నగరాలకు ఇండిగో
## విమానాలు రద్దు.. ఎందుకంటే?

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల వేళ ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ట్రావెల్ అడ్వైజరీ ప్రకటించింది. డ్రోన్లు, మిసైళ్ల దాడులు కొనసాగుతుండటంతో దేశంలోని పది నగరాలకు విమాన సర్వీసులను రద్దుచేసింది. ఉత్తర, పశ్చిమ భారతదేశంలోని నగరాలకు శనివారం అర్ధరాత్రి వరకు విమానాల రద్దు కొనసాగుతుందని వెల్లడించింది. దీనివల్ల శ్రీనగర్, జమ్ము, అమృత్‌సర్, లేహ్, చండీగఢ్, ధర్మశాల, బికనేర్, జోధ్‌పూర్, కిషన్‌గఢ్, రాజ్‌కోట్ సర్వీసులపై ప్రభావం ఉంటుందని తెలిపింది. ప్రయాణికులు సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదించాలని పేర్కొంది. పరిస్థితులను తాము ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని వెల్లడించింది. తదుపరి సమాచారం, విమానాల రాకపోకల్లో మార్పులు చేర్పులకు సంబంధించి ప్రయాణికులు అధికారిక చానల్స్ ద్వారా మాత్రమే తెలుసుకోవాలని సూచించింది. ప్రయాణికుల సంక్షేమ కోసమే ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. కాగా, పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, చండీగఢ్, జమ్ముకశ్మీర్, లడఖ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 24న విమానాశ్రయాలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తాత్కాలికంగా మూసివేసింది. ఈ క్రమంలో పలు విమానయాన సంస్థలు ప్రయాణికులకు అడ్వైజరీని జారీ చేశాయి. స్పైస్‌జెట్ ఎయిర్‌లైన్స్ జారీ చేసిన అడ్వైజరీలో ప్రయాణికులు తప్పనిసరిగా మూడుగంటల ముందుగానే ఎయిర్‌పోర్ట్‌లకు చేరుకోవాలని సూచించింది. అన్ని విమానాశ్రయాల్లో భద్రతా చర్యలు పెంచినట్లు పేర్కొంది. భద్రతా చర్యలు, చెక్-ఇన్, బోర్డింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రయాణికులు మూడుగంటల ముందుగానే ఎయిర్‌పోర్టులకు చేరుకోవాలని సూచించింది. అలాగే ఇండిగో సైతం సోషల్ మీడియా పోస్ట్‌లో ఈ అసాధారణ సమయంలో అన్ని విమానాశ్రయాలలో కఠినమైన భద్రతా చర్యలు




తీసుకుంటున్నామని తెలిపింది. తాజాగా పది పట్టణాలకు ఇండిగో తన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.

## జైసల్మేర్‌లో బాంబు వంటి వస్తువు గుర్తింపు..
## పరిశీలించిన పోలీసులు, భద్రతా దళాలు



**జైపూర్:** రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో బాంబు వంటి వస్తువును స్థానికులు గుర్తించారు. కిషన్‌ఘాట్ ప్రాంతంలోని నర్సరీ సమీపంలో శుక్రవారం ఉదయం దీనిని కనుగొన్నారు. సర్పంచ్‌కు ఈ విషయం తెలియజేశారు. ఆయన వెంటనే పోలీసులు, ఆర్మీ అధికారులకు సమచారం ఇచ్చారు. ముందు జాగ్రత్త కోసం ఆ ప్రాంతం వద్దకు ఎవరూ వెళ్లకుండా మూసివేశారు. అనంతరం స్థానిక పోలీసులు, భారత వైమానిక దళానికి చెందిన సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాంబు వంటి వస్తువును పరిశీలించారు. కాగా, గురువారం రాత్రి జైసల్మేర్‌తో పాటు పలు ప్రాంతాలపై డ్రోన్‌లు, క్షిపణులను పాకిస్థాన్ ప్రయోగించింది. భారత సైనిక దళాలు వీటిని కూల్చివేశాయి. ఈ నేపథ్యంలో పాక్ డ్రోన్‌కు చెందిన బాంబు భాగంగా దీనిని అనుమానిస్తున్నారు. నిర్వీర్యం చేసేందుకు బాంబు స్క్వాడ్ బృందం అక్కడకు చేరుకున్నది. మరోవైపు పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతమైన రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో బ్లాక్‌అవుట్ అమలులో ఉన్నది. ఈ ప్రాంతంలో భద్రతా చర్యలను ముమ్మరం చేశారు. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, భద్రతా సూచనలను పాటించాలని అధికారులు కోరారు

## రాష్ట్రం రాకముందున్న పరిస్థితులను మళ్లీ చూస్తున్నాం..గంగ్యాడ గ్రామస్థుల ఆరోపణ



**నవాబుపేట :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఉన్న విద్యుత్ సమస్య కాంగ్రెస్ పాలనలో మళ్లీ చూస్తున్నామని వికారాబాద్ జిల్లా గంగ్యాడ గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలుగా గ్రామంలో తీవ్రంగా ఉన్న విద్యుత్ సమస్యను తీర్చే నాథుడే లేక తమ బాధను ఎవరికి చెప్పుకోలేక సతమతమవుతున్నారు. సంబంధిత అధికారులు ఏఈ , లైన్‌మెన్‌కు వివరించినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. ఇంటి పన్నులు, ఇతర బిల్లులు సకాంలో చెల్లిస్తున్నా కరెంట్ సరఫరాను మాత్రం తీర్చడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీసీ కాలనీలో ఈ సమస్య మరింత జఠిలంగా ఉందని అధికారులకు చెప్పిన కూడా ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పరిస్థితి మరి దారుణంగా ఉందని విద్యుత్ సమస్యతో పంట సాగుకు రైతులు ముందుకు రావడం లేదని తెలిపారు. వేసవిలో రాత్రి, పగళ్లు కలిపి నాలుగు గంటలు కూడా కరెంటు సరఫరా కావడం లేదని అన్నారు. సబ్ స్టేషన్ కోసం ఎన్నో ప్రయత్నాలు చేసిన కూడా ఫలించడంఉందని అధికారులకు చెప్పిన కూడా ఫలితం లేకుండా లేదని, పూల్లపల్లి, నరేగూడం, గంగ్యాడ గ్రామాలకు కలిపి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని రైతులు, గ్రామస్థులు, చిరువ్యాపారులు పేర్కొన్నారు. మూడు గ్రామాలకు కలిపి ఒక సబ్ స్టేషన్‌ను నిర్మిస్తే విద్యుత్ సరఫరా సమస్య తీరుతుందని వెల్లడించారు. ఇటీవల గ్రామంలో గ్రామదేవతల జాతర సమయంలో జనరేటర్‌తో జాతర ఉత్సవాలను నిర్వహించుకున్నామని అన్నారు. సెల్‌ఫోన్ల ఛార్జింగ్ పెట్టుకోవడానికి కరెంట్ లేకుండా పోతుందని వివరించారు.

## బిలాస్‌పూర్‌లో బ్లాక్‌ఔట్.. రాత్రివేళ వాహనాల రాకపోకలపై నిషేధం



**బిలాస్‌పూర్:** దాయాది దేశాలపైన భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్థాన్‌లోని ముష్కర స్థావరాలపై భారత సైన్యం దాడులు నిర్వహించింది. దీంతో పాకిస్థాన్‌పై భారత్‌పై నిర్విరామంగా కాల్పులకు తెగడుతుతున్నది. దేశంలోని ప్రధాన నగరాలు, ఆర్మీ స్థావరాలే లక్ష్యంగా క్షిపణులను ప్రయోగిస్తున్నది. ఈ నేపథ్యంలో హిమాచల్‌ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ అధికారులు అప్రమత్తమయ్యారు. పంజాబ్ సరిహద్దుల్లో ఉండటంతో పాక్ దాడులు చేయవచ్చున్న ఉద్దేశంతో బ్లాక్‌ఔట్ ప్రకటించారు. ప్రజలు రాత్రివేళల్లో ఎట్టిపరిస్థితుల్లో లైట్లు వెలిగించకూడదని జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీచేశారు. ఇంటా బయట విద్యుత్ దీపాలు ఆర్పివేసే ఉంచాలని స్పష్టం చేశారు. అదేవిధంగా సురక్షితమైన ప్రదేశాల్లో ఉండాలని, అనవసరమైన ప్రయాణాలు పెట్టుకోకూడదని పేర్కొన్నారు. ప్రజల భద్రత, రక్షణే తమకు ప్రధాన లక్ష్యం అని వెల్లడించారు. వైమానిక దాడుల ముప్పును తప్పించుకునేందుకు ఆయా ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో బ్లాక్‌ఔట్ ప్రకటిస్తున్నామని జిల్లా మేజిస్ట్రేట్ రాహుల్ కుమార్ వెల్లడించారు. రాత్రి వేళల్లో ఇన్‌డోర్, ఔట్‌డోర్‌లో అన్ని లైట్లు బంద్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఇండ్లలోనే ఉండాలని, రాత్రి సమయంలో వాహనాల రాకపోకలు నిలిపివేస్తున్నామని చెప్పారు. దీనివల్ల అత్యవసర పరిస్థితుల్లో భద్రతా బళగాల రవాణా సులభతరమవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఉనా జిల్లాలో విద్యాసంస్థలను మూసివేశామని అధికారులు వెల్లడించారు.

## పాకిస్తాన్ అనుకూల పోస్ట్.. మెడికల్ స్టూడెంట్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు..!




**విజయపుర :** భారత్–పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య కర్నాటకలో ఓ మెడికల్ కాలేజీ విద్యార్థి సోషల్ మీడియాలో పాకిస్తాన్ అనుకూలంగా పోస్ట్ చేసిందుకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు. ఈ సోషల్ మీడియా పోస్టుపై హిందూ సంస్థలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. దాంతో పోలీసులు బీఎన్ఎస్ 152తో పాటు 197(3)(5) సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వివరించారు. సదరు విద్యార్థి ముంబయిలో ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. సదరు విద్యార్థిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. విద్యార్థి సోషల్ మీడియా పోస్ట్ వైరల్ కావడంతో హిందూ సంఘాల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. దాంతో విజయపుర పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. విజయ్‌పురలోని అల్ అమీన్ మెడికల్ కాలేజీ విద్యార్థి తసౌద్ ఫరూకీ షేక్ అనే విద్యార్థి సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. ఉద్రిక్తతల నేపథ్యంలో 'నా పాకిస్తానీ స్నేహితులకు.. భారత్ ఆక్రమిత కశ్మీర్, ఆజాద్ కశ్మీర్ ప్రజలు సైనిక, ప్రభుత్వ స్థావరాలకు దగ్గరగా వెళ్లొద్దు. మీరు 200 కిలోమీటర్ల సరిహద్దుకు దగ్గరగా నివసిస్తుంటే దూరంగా వెళ్లిపోయండి. అల్లా మనందరినీ భారత్ నుంచి రక్షించుగాక. అమీన్' అంటూ పాకిస్తాన్ జెండాను షేర్ చేసింది. ఆమె వాట్సాప్ స్టేటస్‌లోనూ ఇదే తరహాలో స్టేటస్ పెట్టింది. ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో సదరు విద్యార్థి క్షమాపణలు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. 'తన చర్యల కారణంగా బాధపడిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకంగా క్షమాపణలు కోరుతున్నాను. తాను భారతీయురాలినని.. నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. ఇది నా మాతృ భూమి. నేను భారత్‌లోనే పుట్టాను. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అవివేకం. మళ్లీ ఇలాంటి పనులు చేయను. అందరినీ క్షమాపణలు కోరుతున్నా. జై హింద్' అంటూ పోస్ట్ పెట్టిందని పోలీసులు వివరించారు. ప్రస్తుతం ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రాజౌరీ ఆర్మీ బ్రిగేడ్‌పై సూసైడ్ దాడి.. ఫేక్ న్యూస్ అని పేర్కొన్న ప్రభుత్వం




**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలో ఆర్మీ బ్రిగేడ్‌పై సూసైడ్ దాడి జరిగినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నది. పంజాబ్‌లోని జలంధర్‌పై డ్రోన్ అటాక్ జరిగినట్లు కూడా వస్తున్న వార్తలను ఫేక్ న్యూస్‌గా కేంద్రం ప్రకటించింది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్యూనిట్ దీనిపై వివరణ ఇచ్చింది. ఆర్మీ కంటోన్మెంట్‌పై ఫిదాయిన్ లేదా సూసైడ్ దాడి జరగలేదని పీఐబీ వెల్లడించింది. జలంధర్‌లో డ్రోన్ దాడి కేవలం వ్యవసాయ క్షేత్రంలోని మంటలు మాత్రమే అని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ చెప్పింది. జలంధర్ జిల్లా కలెక్టర్ ఎటువంటి డ్రోన్ దాడి జరగలేదని చెప్పినట్లు పీఐబీ పేర్కొన్నది. మే 8వ తేదీ రాత్రి పది గంటల నుంచి మే 9వ తేదీ ఉదయం 6.30 నిమిషాల వరకు మొత్తం ఏడు వీడియోలను పరిశీలించామని, ఫ్యాక్ట్ చెక్ చేసిన వీడియోలు, వాటి లింక్‌లను సేకరించినట్లు పీఐబీ తెలిపింది. ఇండియాపై మిస్సైల్ దాడి జరిగినట్లు ప్రచారం అవుతున్న ఓ పురాతన వీడియోపై కూడా పీఐబీ క్లారిటీ ఇచ్చింది. వాస్తవానికి ఆ మిస్సైల్ దాడి 2020లో లెబనాన్‌లోని బీరట్‌లో జరిగిన పేలుడు ఘటన అని ప్రభుత్వం పేర్కొన్నది. జమ్మూకశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలో ఆర్మీ బ్రిగేడ్‌పై సూసైడ్ దాడి జరిగినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నది. పంజాబ్‌లోని జలంధర్‌పై డ్రోన్ అటాక్ జరిగినట్లు కూడా వస్తున్న వార్తలను ఫేక్ న్యూస్‌గా కేంద్రం ప్రకటించింది. ఇండియన్ ఆర్మీ పోస్టును పాకిస్థానీ దళాలు ధ్వంసం చేసినట్లు ప్రచారం అవుతున్న మరో వీడియో కూడా ఫేక్ అని ప్రభుత్వం తేల్చింది. భారతీయ సైన్యంలో 20 రాజ్ బెటాలియన్ అనే యూనిట్ లేదని ఫ్యాక్ట్ చెక్ పేర్కొన్నది. కొందరు సోషల్ మీడియా ద్వారా, పాకిస్థాన్‌లోని ప్రధాన మీడియా కూడా.. భారత ప్రజల్లో భయాందోళనలు కలిగించే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు పీఐబీ తన స్టేట్మెంట్‌లో పేర్కొన్నది.

## సరిహద్దుల్లో ఉద్రిక్తత.. జమ్మూ, ఉదంపూర్ నుంచి ఢిల్లీకి మూడు ప్రత్యేక రైళ్లు



**న్యూఢిల్లీ** సరిహద్దుల్లో భారత్–పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నెలకొన్న విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ తర్వాత సరిహద్దుల్లో ఉద్రిక్తతలు మరింత పెరగడంతో అక్కడ చిక్కుకుపోయిన ప్రయాణికులను తరలించేందుకు రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. జమ్మూ, ఉదంపూర్ నుంచి మూడు ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు తెలిపింది. భద్రతా సమస్యలు పెరిగిన నేపథ్యంలో ప్రజల డిమాండ్ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. 12 అన్‌రిజర్వ్‌డ్, 12 రిజర్వ్‌డ్ కోచ్‌లతో కూడిన 04612 నంబరు గల రైలు ఉదయం 10.45 గంటలకు జమ్మూ నుంచి బయలుదేరుతుంది. వందే భారత్ రైలు 12.45 గంటలకు ఉదంపూర్ నుంచి బయలుదేరి జమ్మూ, పఠాన్‌కోట్ మీదుగా ఢిల్లీకి చేరుకుంటుందని చెప్పింది. పూర్తిగా రిజర్వ్ చేసిన ప్రత్యేక రైలు కూడా సాయంత్రం 7 గంటలకు జమ్మూ నుంచి బయలుదేరుతుందని రైల్వే తెలిపింది. రాత్రి 7 గంటలకు మరో 22 కోచ్‌లతో కూడిన రిజర్వ్‌డ్ ట్రైన్ ఢిల్లీకి బయలుదేరుతుందని వివరించింది. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని జమ్మూ, ఉదంపూర్ నుంచి ఢిల్లీకి మూడు ప్రత్యేక రైళ్లను నడపాలని భారత రైల్వే నిర్ణయించిందని రైల్వేస్ పేర్కొంది. ఇదిలా ఉండగా.. ఏపీలోని నెల్లూరు రైల్వేస్టేషన్‌లో పోలీసులు డాగ్‌స్క్వాడ్స్, జీఆర్‌పీ బృందం సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఏపీ డీజీపీ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. స్థానిక ఇన్‌స్పెక్టర్, ముగ్గురు టౌన్ ఇన్‌స్పెక్టర్లు, జీపీఆర్, ఆర్‌పీఎఫ్, దాదాపు వంద మంది పోలీసులు ముమ్మరంగా తనిఖీ చేశారు. ప్లాట్‌ఫారమ్, స్టేషన్ పరిసరాల్లో తనిఖీలు చేపట్టారు. గూడూరు, నెల్లూరు, కావలి, ఒంగోలు, చీరాల స్టేషన్లలోనూ తనిఖీలు జరిపినట్లు చెప్పారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భద్రత కట్టుదిట్టం




**హైదరాబాద్ :** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు వద్ద నిఘా పెంచారు. డేగ కళ్లతో సీఐఎస్ఎఫ్ బలగాలు విమానాశ్రయానికి భద్రత కల్పిస్తున్నాయి. శాంతి భద్రతల విభాగం, ఇంటెలిజెన్స్, ఎస్బీ పోలీసుల సమన్వయంతో భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ఎయిర్‌పోర్టు చుట్టూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులు 3 గంటల ముందే ఎయిర్‌పోర్టుకు రావాలని సూచించారు. పౌర విమానయాన శాఖ ఆదేశాలతో ప్రయాణికులను సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేస్తుంది. శ్రీనగర్, అమృత్ సర్, జోధ్‌పూర్, చండీగఢ్, రాజ్‌కోట్‌వెళ్లేవిమానాలనుర్దు చేశారు.

## మళ్లీ సైన్యంలో చేరేందుకు సిద్ధం.. మాజీ సైనికుల మనోగతం



**న్యూఢిల్లీ** ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్–పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతీకారం తీర్చుకోవాలన్న వాంఛతో భారత్‌పై క్షిపణుల దాడికి దిగింది. కానీ దుస్సాహసంతో కాలుదువ్విన పాకిస్థాన్‌కు భారత్ గట్టి గుణపాఠం చెబుతోంది. పాక్ దాడులను సమర్థంగా తిప్పికొడుతూ.. ఆపరేషన్ సిందూర్‌ను మరింత ముందుకు తీసుకెళ్తున్నది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌తో పోరుపై పలువురు మాజీ సైనికులు నమస్తే తెలంగాణతో తమ అభిప్రాయాలను పంచుకున్నారు. మళ్లీ సైన్యంలో చేరేందుకు సిద్ధం..2002లో ఆర్మీ ఎయిర్ డిఫెన్స్‌లో చేరాను. జమ్మూకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో 8 ఏండ్లు పనిచేసిన. పాకిస్థాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాద మూకల చర్యలను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా తిప్పికొట్టాం. 2019లో రిటైర్ అయ్యాను. ఇటీవల పహల్గాంలో ఉగ్రవాదుల దాడితో మనోవేదనకు గురయ్యా. ప్రస్తుతం ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు చేస్తున్నది. సైన్యం నన్ను పిలిస్తే సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నా. పాకిస్థాన్‌కు ఓటమి తప్పదుభారత్‌తో ఎప్పుడు పెట్టుకున్నా పాకిస్థాన్‌కు ఓటమి తప్పదు. మనం అన్ని రంగాల్లో బలంగా ఉన్నాం. మన ముందు పాకిస్థాన్ నిలబడలేదు. నేను 1980 నుంచి 1988 వరకు ఆర్మీలో పనిచేసిన. బార్డర్‌లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటారు. బార్డర్‌లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో 1985లో కౌంటర్ అటాక్‌లో రెండు బుల్లెట్ గాయాలు కావడంతో ఉద్యోగం వీడాల్సి వచ్చింది. ఆర్మీలో చేరి బార్డర్‌లో విధులు నిర్వహించడం అంటే గర్వంగా ఉంటుంది. భారత్ దాడి సరైనదే..ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ చేస్తున్న దాడి సరైందే. పాకిస్థాన్ కవ్వింపు చర్యలను చూస్తూ ఉపేక్షించేది లేదు. సైనికుడిగా పనిచేయాలనే కోరికతో నేను 2000 సంవత్సరంలో మిల్ట్రీలో చేరాను. 2007 వరకు పంజాబ్, జమ్మూకశ్మీర్‌లోని సరిహద్దుల్లో పనిచేశా. నిత్యం కూంబింగ్ జరిగేది. రోజూ పాకిస్థాన్ సైన్యం, ఉగ్రవాదులు కవ్వింపు చర్యలకు పాల్పడేవారు. జమ్మూకశ్మీర్‌లోని మచ్చల్ సెక్టార్ వద్ద జరిగిన కాల్పుల్లో నేను తీవ్రంగా గాయపడ్డా. హెలికాప్టర్‌లో దవాఖానకు తరలించారు. రెండు నెలలు చికిత్స పొంది మిల్ట్రీ నుంచి తిరిగి వచ్చేశా. భారత్‌ను పాక్ ఢీకొట్టలేదుభారత్‌ను ఢీకొట్టే సత్తా పాకిస్థాన్‌కు లేదు. భారత సైన్యం అన్ని రంగాల్లో బలంగా ఉంది. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనే సత్తా మనకు ఉంది. 1998 ఆగస్టు 19న ఇండియన్ ఆర్మీలో సైనికుడిగా చేరా. 1999 కార్గిల్ వార్ పాల్గొన్నా. జమ్మూకశ్మీర్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణ, మహారాష్ట్ర, ఢిల్లీలో 18 ఏండ్లపాటు విధులు నిర్వహించా. కార్గిల్ యుద్ధ సమయంలో సరిహద్దుల్లోని డేంజర్ జోన్‌లో ఏర్పాటు చేసిన పికెట్‌లో ఒక కమాండర్ ఆధ్వర్యంలో ఆరుగురు సెంట్రీలం పోస్టు డ్యూటీ, పెట్రోలింగ్, క్యూఆర్టీ, ఆర్‌వోపీ, అంబూస్‌లో డ్యూటీ చేసే వాళ్లం. రాత్రీపగలు వంతెనలు, రహదారులను క్షుణ్ణంగా పరిశీలించేవాళ్లం. శత్రువులు మన భూభాగం వైపు రాకుండా అర్ధరాత్రి చీకట్లో కిరోసిన్ దీపాలు పట్టుకొని కాపలా కాసేవాళ్లం. గడ్డకట్టే మంచులో బుకారీ (ఇనుప డబ్బా)లో రైలు బొగ్గుకు మంట పెట్టి దాని వేడికి అక్కడ నిలబడి డ్యూటీ చేసేవాళ్లం. నాడే పాకిస్థాన్‌ను ఖతం చేసే వాళ్లంరెండుసార్లు పాకిస్థాన్‌ను మట్టుబెట్టే దిశగా ముందుకు పోయామని, నాటి ప్రధానమంత్రుల ఆదేశాలతో వెనక్కి తగ్గాల్సి వచ్చిందని మాజీ సైనికుడు సంది పాపిరెడ్డి తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో పాపిరెడ్డి 'నమస్తే తెలంగాణ'తో తన అనుభవాలను పంచుకున్నారు. 1965లో ఎంతోమంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోయినప్పటికీ ధైర్యంతో ముందుకు వెళ్లి లాహోర్ దగ్గరకు చేరుకున్నాం. కానీ అప్పటి ప్రధాని ఆదేశాలతో వెనక్కి తగ్గాం. ఆ ఒక్కరోజు ప్రధాని ఆదేశాలు రాకుంటే లాహోర్‌ను మట్టుబెట్టేవాళ్లం. 1971లో కూడా పాకిస్థాన్‌తో రెండోసారి యుద్ధం చేయాల్సి వచ్చింది. 19 రోజులపాటు వారితో యుద్ధం చేశాం. 99వేల మంది పాకిస్థాన్ సైన్యాన్ని గ్వాలియర్ వద్ద బంధించి తీసుకొచ్చాం. వారిని అప్పటి ప్రధాని ఇందిరాగాంధీకి అప్పగిస్తే మూడు నెలల తరువాత వారిని పంపించారు. అప్పుడే పాకిస్థాన్‌ను ఖతం చేస్తే ఇప్పుడు ఈ బాధలు ఉండేవి కాదు.

తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక

# తుర్కియేకు చెందిన డ్రోన్లతో పాక్ దాడి..! వెల్లడించిన రక్షణ శాఖ



**న్యూఢిల్లీ :** భారత్‌లోని 36 ప్రాంతాల్లో పాకిస్తాన్ 300 400 వరకు డ్రోన్లు ప్రయోగించిందని విదేశాంగ శాఖ కార్యదర్శి, రక్షణ శాఖ ప్రతినిధులు తెలిపారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా దాడులు జరిగాయని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. రక్షణ శాఖ ప్రతినిధులు కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కీలక వివరాలు వెల్లడించారు.ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియేకు చెందిన ఆసిస్‌గార్డ్ సోంగర్ అనే డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిసింది. పాక్ నుంచి వచ్చిన డ్రోన్లను చాలా వరకు ధ్వంసం చేశాం. భటిండా సైనిక కేంద్రంపై దాడికి ప్రయత్నించారు. ప్రయాణికుల విమానాశ్రయా న్ని పాక్ సైనికులు రక్షణగా వాడుకున్నారు. మన సైనికుల మౌలిక వసతులు దెబ్బతీసేందుకు యత్నించారు. సరిహద్దు వెంబడి భారీస్థాయిలో కాల్పులకు దిగారు. పాక్ దాడులను మన రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా తిప్పికొట్టింది. పాక్ వినియోగించే డ్రోన్ల ప్రయోగ కేంద్రాన్ని ధ్వంసం చేశాం. భారత బలగాల ప్రతి దాడుల్లో పాక్ భారీగా నష్టపోయింది. పాక్ తన పౌర విమానాశ్రయాలను ఇంకా మూసివేయలేదు. తమ దాడులకు భారత్ నుంచి ప్రతిస్పందన ఉంటుందని తెలిసీ పౌర విమానాలను రక్షణ కవచంగా పాకిస్తాన్ వాడుకుంటోంది. ఇది భారత్ పాక్ మధ్య అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో వెళ్లే విమానాలతో పాటు అక్కడి పౌర విమానాలకు సురక్షితం కాదు. అంతరాజతీయ విమానాలను దృష్టిలో ఉంచుకుని భారత వాయుసేన పూర్తి సంయమనంగా వ్యవహరించాలి అని పేర్కొన్నారు.రాత్రి పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది అని విక్రం మిస్రీ తెలిపారు. పలు నగరాలు లక్ష్యంగా డ్రోన్లతో దాడికి దిగింది పాకిస్తాన్. దాయాది దేశం దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టాం. పూంఛ్‌లోని గురుద్వారాపై దాడి చేయడం దారుణం. ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా పాకిస్తాన్ దాడులు చేస్తోంది. ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోంది. భారత్ ప్రతి దాడులతో పాక్‌కు భారీ నష్టం జరిగింది. పాక్ సైనికుల కాల్పుల్లో ఇద్దరు పాఠశాల విద్యార్థులు మరణించారు. సరిహద్దుల్లో పాక్ సైన్యం ప్రయోగించిన క్షిపణి శకలాలు కనిపించాయి. కర్తార్‌పూర్ కారిడార్‌ను తాత్కాలికంగా మూసివేశామని వారు తెలిపారు.

# ఓబుళాపురం మైనింగ్ కేసులో శిక్ష.. గాలి జనార్దన్ రెడ్డి శాసన సభ్యత్వం రద్దు

**బెంగళూరు:** కర్ణాటకకు చెందిన మైనింగ్ వ్యాపారి, బీజేపీ ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి (%+ఖశ్రీఅ ఱుఖఱుతీఎష్ఘుఅ =వ౧౧౦%) శాసనసభ సభ్యత్వం రద్దయింది. అనంతపురం జిల్లా ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో హైదరాబాద్ సీబీఐ కోర్టు ఆయనను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. గాలి జనార్దన్ రెడ్డి సహా ఐదుగురికి ఏడేండ్ల జైలు శిక్ష విధించింది. ఈ నేపథ్యంలో ఆయన శాసనసభ సభ్యత్వం రద్దు చేస్తూ కర్ణాటక అసెంబ్లీ ప్రకటించింది. ఈ మేరకు కర్ణాటక విధాన సభ కార్యదర్శి ఎంకే విశాలాక్షి ఉత్తర్వులు జారీ చేసింది.'హైదరాబాద్‌లోని సీబీఐ కేసుల ప్రధాన ప్రత్యేక న్యాయమూర్తి కోర్టు, సీసీ నెం.1 ఆఫ్ 2012లో గంగావతి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కర్ణాటక శాసనసభ సభ్యుడు జి. జనార్దన్ రెడ్డిని మే 6న దోషిగా నిర్ధారించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(1)(ఇ), ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 8 నిబంధనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నాం. ఇది శిక్ష పడిన నాటి నుంచే అమలులోకి వస్తుంది. జనార్దన్ రెడ్డికి విధించిన శిక్షపై ఉన్నత న్యాయస్థానం స్టే విధించకపోతే.. విడుదలైన నాటి నుంచి మరో ఆరేండ్లపాటు అనర్హత కొనసాగుతుంది' అని అందులో పేర్కొన్నారు. గాలి జనార్దన్ రెడ్డిపై అనర్హత వేటు వేసిన తక్షణమే అసెంబ్లీలో ఒక స్థానం ఖాళీ అయ్యిందంటూ నోటిఫికేషన్ విడుదల చేసింది.ఓఎంసీ కేసులు ప్రధాన నిందితుడిగా ఉన్న గాలి జనార్దన్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీలో చేరారు. దీంతో గంగావతి నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించారు. అయితే ఓబుళాపుర కేసులో ఓఎంసీ కంపెనీ, బీవీ శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దన్ రెడ్డి, వీడీ రాజగోపాల్, కె.మెఫజ్ అలీఖాన్‌ను హైదరాబాద్ సీబీఐ కోర్టు దోషులుగా తేల్చింది. గాలి జనార్దన్ రెడ్డి సహా ఐదుగురికి ఏడేళ్ల జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే ఒక లక్ష రూపాయల జరిమానా విధించింది.ఓఎంసీ ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌పై 2009లో నాటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. 2011లో మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసింది. అనంతరం ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మీ, గాలి జనార్దన్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు మెఫజ్ అలీఖాన్, అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నిందితులుగా చేర్చింది. మొత్తంగా ఈ కేసులో 9 మందిని నిందితులుగా చేర్చింది.కర్ణాటకకు చెందిన మైనింగ్ వ్యాపారి, బీజేపీ ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి శాసనసభ సభ్యత్వం రద్దయింది. అనంతపురం జిల్లా ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో హైదరాబాద్ సీబీఐ కోర్టు ఆయనను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. ఏ1గా బీవీ శ్రీనివాసరెడ్డి, ఏ2గా గాలి జనార్దన్ రెడ్డి, ఏ3గా గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్, ఏ4గా ఓఎంసీ మైనింగ్ కంపెనీ, ఏ5గా లింగారెడ్డి, ఏ6 ఐఏఎస్ శ్రీలక్ష్మీ, ఏ7గా మెఫజ్ అలీఖాన్, ఏ8గా మాజీ ఐఏఎస్ కృపానందం, ఏ9గా సబితా ఇంద్రారెడ్డి పేర్లను చేర్చింది. ఈ కేసులో భాగంగా నాంపల్లి సీబీఐ కోర్టు 219 మంది సాక్షులను విచారించింది. 3400 పత్రాలను పరిశీలించింది.



# ఏపీ జవాన్ కశ్మీర్‌లో వీర మరణం.. తెలంగాణ గిరిజన తండా పెళ్లి వేడుకలో కొవ్వొత్తులతో నివాళి



**మరికల్ :** దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న సైనికుల సేవలు నిత్యం స్మరణీయం. శత్రుదేశాలు, ఉగ్రవాదుల పోరులో ప్రాణాలు కోల్పోయ్యే అమరవీర సైనికులకు దేశ ప్రజలిచ్చే గౌరవం అనిర్వచనీయం. పాకిస్తాన్ సరిహద్దులో ప్రాణాలకు ఒడ్డి పోరాడిన ఏపీలోని సత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ మురళీ నాయక్ నిన్న కశ్మీర్‌లో చొరబాటు దారుల కాల్పుల్లో వీరమరణం పొందారు.ఆ సైనికుడి సేవలను స్మరించుకుంటూ తెలంగాణకు చెందిన ఓ గిరిజన నూతన దంపతులు వినూత్న తరహాలో పెళ్లి పందిరిలో నివాళి అర్పించారు. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన మరికల్ మండలంలోని బుడ్డగాని తండాకు చెందిన అనిల్ కుమార్, రక్షిత వివాహ వేడుకలో కొవ్వొత్తులు వెలిగించి మురళి నాయక్ అమర్‌హై అంటూ నివాళి అర్పించారు.దేశ రక్షణలో ప్రాణ త్యాగం చేసిన మురళి నాయక్ మరణం వృథాగా పోదంటూ , పాక్‌కు భారత్ సరియైన గుణపాఠం చెబుతుందని తండావాసులు పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుడి సేవలను కొనియాడారు. జై జవాన్ జై కిసాన్ అంటూ గ్రామస్థులు నినాదాలు చేశారు.

# నా రక్తమూ మరుగుతున్నది.. 1965 ఇండియా పాక్ యుద్ధంలో పాల్గొన్న తెలంగాణ బిడ్డ కెప్టెన్ లింగాల పాండురంగారెడ్డి స్పెషల్ ఇంటర్వ్యూ



**హైదరాబాద్,:** పహల్గాం ఉగ్ర దాడిని చూస్తే తన రక్తం మరుగుతున్నదని 1965 ఇండియా–పాకిస్థాన్ యుద్ధంలో నేరు గా పాల్గొన్న తెలంగాణ బిడ్డ కెప్టెన్ లింగాల పాండురంగారెడ్డి 'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూలో చెప్పారు. నాడు ఆయన పాకిస్థాన్ బులెట్లకు ఎదురొడ్డి మరీ శత్రు సైనికులను సంహరించారు. నేటి యుద్ధం సందర్భంగా ఆనాటి తెగువను 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా మరోసారి ఆయన స్మరించుకున్నారు.ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత మీకు ఏమనిపించింది?ఆ రోజు నా మనసు ఎంత బాధపడిందో నాకే తెలుసు. కొత్తగా పెండ్లయిన జంటను విడదీసి మరీ కాల్చి చంపారని తెలిసిన తర్వాత ఈ వృద్ధాప్యంలోనూ ఓ సైనికుడిగా నా రక్తం మరిగింది.ఒక్కసారిగా నేను అనుభవించిన యుద్ధం కండ్లముందు కదలాడింది. అమాయకులను మతం అడిగి మరీ కాల్చారని టీవీల్లో బాధితులు చెప్పింది విన్న తర్వాత నా మనసు కలిచివేసింది. ఆ దురాగతానికి మన వాళ్ల ప్రతీకారచర్య తప్పకుండా ఉంటుందని అనిపించిం ది. సామాన్య ప్రజలను చంప డం పెద్ద పొరపా టు. ఏకే 47తో అమాయలను మతం అడిగి చంప డం అమానుషం, అనాగరికం కిందకే వస్తుంది. దానికి వాళ్లు కచ్చితంగా అనుభవిస్తారు.'ఆపరేషన్ సిందూర్'తో మీ మనసు శాంతించిందా?%–% 'ఆపరేషన్ సిందూర్'తో నేనొక్కడ్నే కాదు, యావత్ భారతం కొంత శాంతించింది. కానీ, శాశ్వత శాంతి కావాలని దేశం మొత్తం కోరుకుంటున్నది. అమాయకులు యుద్ధంలో బలికూడదనే ప్రాథమిక సూత్రం పాటించాలి. మన సైన్యం కూడా ఆపరేషన్ సిందూర్‌లో అదే చేసింది. ఇప్పటికి ఈ ప్రతీకార చర్య సమర్థనీయమే. పాకిస్థాన్ వంటి దేశంతో యుద్ధమంటే ఒకేసారి కొట్టిపడేయాలి. దశలవారీగా యుద్ధం చేయాలనుకోవడం మంచిది కాదు. త్రిముఖ వ్యూహంతో ఒకేసారి కొట్టాలి.మనోళ్ల సన్నద్ధత ఎలా ఉందనిపిస్తున్నది?మన వాళ్లు చాలా తెలివితో ఆలోచిస్తున్నారు. చాలా గొప్ప విషయం. చాలా సంమయనంతో ముందుకు వెళ్తున్నారు.. అది అభినందించదగిన అంశం. అలా చేయడమంటేనే ముందస్తు సన్నద్ధతో ఉన్నారని అర్థం. ఎలా వెళ్లాలి? సర్‌ప్రైజ్‌గా ఎలా కొట్టాలి? ఎంత గట్టిగా కొట్టాలి? ఎంత తెలివిగా తిరిగి రావాలి? అనే వ్యూహం అందుకు తగిన సాంకేతిక పరిజ్ఞానం మన దగ్గర చాలా ఉంది. అందులో ఎలాంటి అనుమానం లేదు. వాళ్ల ప్రణాళిక వాళ్లకు ఉన్నది. ఈ విష యం మీద మేం తక్కువగా మాట్లాడాలి. 'ఆపరేషన్ సిందూర్'తో దేశమంతా ఒక్కటే మాట మాట్లాడింది. సైనికుడిగా నేను గర్విస్తున్నాను ఇప్పటి యుద్ధ వాతావరణాన్ని చూస్తుంటే మీకు ఎలా అనిపిస్తున్నది?ప్రస్తుతం మనం మాట్లాడుకుంటున్న యుద్ధం మీడియా క్రియేట్ చేసిందే. ఏవేవో గ్రాఫిక్స్ పెట్టి.. మన దేశ సరిహద్దుల్లో యుద్ధం జరుగుతున్నట్టు క్రియేట్ చేస్తున్నారు. ఇలా చేయడమంటే ప్రత్యర్థులను మనమే అప్రమత్తం చేసినట్టు అవుతుంది. మనవాళ్లు ప్రతీకార దాడి చేశారు. అది కూడా సాధారణ పౌరులపై కాదు. కేవలం ఉగ్రవాదులు ఉన్న స్థావరాలపైనే దాడులు జరిగాయి. దానిని ఆధారం చేసుకొని కొన్నిచోట్ల పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నట్టు తెలుస్తున్నది.వారికి గుణపాఠం చెప్పొద్దంటారా?అది నూటికి నూరుపాళ్లు జరగాలి. ఇప్పటికే గుణపాఠం చెప్పాం. మళ్లీ కవ్వింపు చర్యలకు పాల్పడితే ఈ సారి మనవాళ్లు చాలా గట్టిగానే కొడతారు. ఆ దెబ్బకు పాక్ విలవిల్లాడటం ఖాయం. చేసేది చేస్తూనే ఉండాలి. కానీ చెప్పుకోవాల్సిన అవసరం లేదు. వెళ్లాలి.. కొట్టాలి.. రావాలి. ఇలాంటప్పుడు ఇజ్రాయెల్ వంటి టెక్నిక్‌ను మనం ఉపయోగించుకోవాలి. వాళ్లు కూడా అంతే టార్గెట్ ఫిక్స్ చేస్తే మాటలు ఉండవు. అన్నీ చేతలే. అమెరికా బిన్‌లాడెన్‌ను కొట్టినట్టు కొట్టాలి. మనవాళ్లు కూడా ఆ టెక్నిక్‌ను ఉపయోగించాలి. ఇప్పుడు కొట్టినదానికంటే మరింత టెక్నిక్‌తో ఫినిష్ చేయాలి.మీ కాలికి ఇంకా నాటి యుద్ధం మిగిల్చిన జ్ఞాపకం ఉన్నట్టుంది? క్లుప్తంగా చెప్తారా?1961లో నా మొదటి పోస్టింగ్ డెహ్రాడూన్. మాది ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ దగ్గర నేరుమాల గ్రామం. 1965 ఇండో–పాక్ వార్ ఖేమకరణ్ సెక్టార్‌లో జరిగినప్పుడు నేరుగా యుద్ధంలో పాల్గొన్నా. ఇప్పుడున్న మేజర్ జనరల్ రావత్‌తో కలిసి పనిచేశా. మా ఇద్దరిదీ ఒకటే రైఫిల్. అక్కడ సిఫాయిలు మొత్తం గూర్ఖాలే ఉంటారు. ఆఫీసర్లుగా మేము ఉంటాం. అప్పుడు 22 రోజులపాటు యుద్ధం చేశాం. నా కుడి కాలికి బుల్లెట్ తగిలింది. చివరి యుద్ధం 1971లో జరిగింది.ఆర్మీలో తెలుగువాళ్లు తక్కువున్నట్టున్నరు?అవును. మన ఇండియన్ ఆర్మీలో తెలుగు రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం చాలా తక్కువ. అయితే, మనవాళ్లకే ధైర్యం ఎక్కువ. అందరికంటే చాలా సాహసవంతులు. ఏపీ, తెలంగాణ సైనికులు చాలా ధైర్యవంతులు, తెలివిగల వాళ్లు కూడా. మిగతావారితో పోల్చితే మన వారికి పట్టుదల, మొండితనం చాలా ఉంటుంది. మన తెలుగు రాష్ట్రాల నుంచి ఆర్మీలో ఎక్కువ ప్రాతినిధ్యం ఉండాలి.ఖర్జూరపండ్లు, రొట్టె తిని మాత్రమే యుద్ధం చేశారని విన్నాం నిజమేనా?అప్పట్లో మేం యుద్ధంలో ఉన్నప్పుడు విజయంపైనే మా దృష్టంతా ఉండేది. ఏం తింటున్నామో, తాగుతున్నామో కూడా తెలిసేది కాదు. ఫుడ్ ఎప్పుడు వస్తుందో కూడా తెల్వకపోయేది. బుల్లెట్లతో పాటు రొట్టె, ఖర్జూర పండ్లు, మామిడికాయ పచ్చడి తీసుకెళ్లే వాళ్లం. ఫుడ్ లేని పక్షంలో రొట్టె మామిడికాయపచ్చడి వేసుకొని తిని వెళ్లేవాళ్లం. ఒక్కోరోజు ఖర్జూరపండ్లు తిని కొట్లాడేవాళ్లం. తెలుగువాడు తెలుగువాడే. అప్పట్లో మా ధైర్యమే వేరు. నాతో పాటు ఆ యుద్ధం చేసిన వారిలో ముగ్గురం బతికే ఉన్నాం.అప్పటి యుద్ధ సాంకేతికత.. ఇప్పటి సాంకేతికత చూస్తే మీకు ఏమనిపిస్తుంది?యుద్ధ పరికరాల్లో అంచనా వేయలేనన్ని మార్పులు వచ్చాయి. యుద్ధపరంగా సాంకేతికతను సమకూర్చుకోవడంలో, అత్యాధునిక ఆయుధాలను తయారు చేసుకోవడంతో మనకు మనమే సాటి. సైనికుల్లో ఎడ్యుకేషన్ పెరిగింది. టెక్నాలజీని బాగా వాడుతున్నారు. యుద్ధంలో ఆర్టిఫిషియల్ సాంకేతికత పెరిగింది. యుద్ధమంటే ఇప్పుడు మరోలా ఉంటున్నది. మిగతా దేశాలతో పోల్చితే భారత్ చాలా మెరుగ్గా ఉంది. కాబట్టి కొడితే ఒకేసారి గట్టిగా కొట్టాలనేది నా అభిప్రాయం. చర్యకు ప్రతిచర్య తప్పదు.. జైహింద్.అప్పటి యుద్ధానికి, ఇప్పటి యుద్ధాలకు మీరు ఎలాంటి తేడా గమనించారు?అప్పుడు సైనికులే ఫేస్ టు ఫేస్ యుద్ధాలు చేసేవారు. చనిపోతే యుద్ధాల్లో సైనికులు చనిపోయేవారు. ఏ దేశాలు కూడా పౌరుల జోలికి వెళ్లేవి కాదు. చాలా తక్కువ ఘటనల్లో అప్పుడు సాధారణ పౌరులు చనిపోయిన ఘటనలు ఉన్నాయి. కానీ, ఇప్పుడు యుద్ధం వేరు. యుద్ధం డెఫినిషన్ వేరు. ఇప్పుడు యుద్ధం జరిగితే సాధారణ పౌరులు ఎక్కువగా చనిపోయే అవకాశం ఉంది. భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉంది. 1965లో యుద్ధం చేసినప్పుడు మేం సైనికులుగానే తలపడ్డాం.ఒకవేళ పాకిస్తాన్ నేరుగా యుద్ధానికి వస్తే పరిస్థితి ఏంటి? ఎలా ఎదుర్కొంటే త్వరగా విజయం సాధించొచ్చు?పాకిస్తాన్ నేరుగా యుద్ధానికి వస్తే ఆ దేశానికి పెను నష్టం వాటిల్లుతుంది. మన దగ్గరున్న ఆయుధ సంపత్తి, సాంకేతిక పరిజ్ఞానం ముందు ఆ దేశం ఎటూ తలపడబోదు. మన మీదకు నేరుగా వస్తే మాత్రం నాది ఒక్కటే సూచన. త్రివిధ దళాలు ఒకేసారి యుద్ధరంగంలోకి దిగితే చాలా త్వరగా విజయం మనం సొంతం అవుతుంది. మన వైపు నష్టం తక్కువగా ఉంటుంది. అటువైపు పూర్తిగా తుడిచిపెట్టుకొని పోతుంది. ఆ విషయం పాక్‌కు కూడా తెలుసు. ఇప్పటికే మనవాళ్లు నైతికంగా నీళ్లు, ఎగుమతులు, దిగుమతులు, వాణిజ్యం వంటి అన్నింటిని ఆపేసి పరోక్షయుద్ధంలో విజయం సాధించారు కూడా.

# తొర్రూరులో రోడ్డెకిన రైతులు ధాన్యాన్ని తగులబెట్టి నిరసన



**తొర్రూరు,మే 9:** కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు రోడ్కెక్కిన ఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. తొర్రూరు మండలం హరిపిరాల, కరాల గ్రామాల రైతులు రెండు ట్రాక్టర్లలో ధాన్యంతో తొర్రూరులోని గాంధీ చౌరస్తాకు చేరుకుని రాస్తారోకో నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటా వేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధాన్యాన్ని తగులబెట్టి నిరసన తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గం అంతటా ఇదే పరిస్థితి ఉన్నా స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సేద్యం పిచ్చయ్యకు చెందిన ఆరెకరాల భూమిలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా, భూమిని ఖాళీ చేయాలని చెబుతున్నాడని రైతులు వివరించారు. ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో వడ్లను ఎటు తీసుకెళ్లాలని వారు వాపోయారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి సంఘీభావంరైతుల ఆందోళన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు రోడ్కెక్కిన ఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో శుక్రవారం జరిగింది. వారిని కలిసి సంఘీభావం తెలిపారు. అదనపు కలెక్టర్ వీరబ్రహ్మయ్యతో ఫోన్‌లో మాట్లాడడంతో రెండు లారీలను పంపించారు. అనంతరం ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదన్నారు. బోనస్ చెల్లింపులో జాప్యం నెలకొనడంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. రైతు సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు.. కీలక వ్యాఖ్యలు చేసిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్.



**అమెరికా** భారత్–పాక్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్–పాక్ వివాదం అమెరికాకు సంబంధించిన విషయం కాదన్నారు. అయినప్పటికీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించేలా ప్రోత్సహిస్తున్నారని.. తాము చేయగలిగేది పరిస్థితి మరింత తీవ్రం కాకుండా ప్రోత్సహించడమేనన్నారు. కానీ, తాము యుధ్యంలో పాల్గొనబోమన్నారు. అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. విస్తృత ప్రాంతీయ యుద్ధం.. అణుయుద్ధానికి దారితీయకూడదని.. అలా జ ం ్ ౦ గ ్ బ ో త ో ం ది అనుకోమన్నారు. ఈ విధంగా స్పందించారు.డొనాల్డ్ ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో వ్యాఖ్యలను ఉటంకిస్తూ.. వీలైనంత త్వరగా ఉద్రిక్తతలు తగ్గాలని అమెరికా కోరుకుంటుందని అన్నారు. భారత్‌కు పాకిస్తాన్‌తో కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. ఉద్రిక్తతలను తగ్గించమని రెండు దేశాలను ప్రోత్సహించగలమని.. తాము మధ్యలో జోక్యం చేసుకోమన్నారు. అయితే, రెండు దేశాల మధ్య ప్రాంతీయ యుద్ధం అణు యుద్ధంగా మారొచ్చని వాన్స్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది జరిగితే ఖచ్చితంగా వినాశకరమైందన్నారు. ఈ పరిస్థితి రావొద్దని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడంలో సహాయం చేస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. సహాయం చేయడానికి తాను ఏదైనా చేయగలిగితే, అంతకు తాను సిద్ధంగా ఉన్నానని ట్రంప్ పేర్కొన్నారు. భారతదేశం, పాకిస్తాన్ ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడం ఆపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# భారత సైన్యానికి మద్ధతుగా మైసమ్మ ఆలయంలో పూజలు




**కడ్తాల్ :** పాకిస్థాన్‌తోజరుగుతున్న పోరులో భారత సైన్యంగెలుపొందాలని, ఆపరేషన్ సిందూర్‌విజయవంతం కావాలని కోరుతూ శుక్రవారం మండలంలోని మైసిగండి మైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు మైసమ్మ ఆలయంలో అమ్మ వారికి అభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు.యుద్ధంలో దాయాది దేశం పాకిస్తాన్ తగిన గుణపాఠం చెప్పాలని, ధర్మా పోరాటానికి అమ్మ వారు అండగా ఉండాలని భక్తులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, చంద్రయ్య, రాములు, కృష్ణగౌడ్, శ్రీనివాస్, విజయ్‌గౌడ్, బాలబ్రహ్మాచారి, శ్రవణ్, అర్చకులు భానుప్రకాశ్‌శర్మ, సంతోశ్, ఆనంద్, వెంకటరమణ పాల్గొన్నారు.

# భారత సైన్యానికి సలాం.. మీ ధైర్య సాహసాలకు రుణపడి ఉంటాం.






ఆపరేషన్ సిందూర్' కొనసాగుతున్న వేళ దేశ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత సైన్యం శత్రుదేశం పాకిస్థాన్ డ్రోన్లను గాల్లోనే కూల్చేస్తూ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూస్తోంది. ఈ నేపథ్యంలో యావత్ దేశం ఆర్మీకి మద్ధతుగా నిలుస్తోంది. ప్రాణాలకు తెగించి మరీ దాయాది వ్యూహాల్ని నీరుగారుస్తున్న సైనికుల ధైర్యసాహసాలను పలువురు పొగుడుతున్నారు. ఈ క్రమంలోనే స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా తన సంఘీభావం తెలియజేశాడు.'భారత ఆర్మీకి సెల్యూట్. మీ ధైర్య సాహసాలకు రుణపడి ఉంటాం. శుత్రువుల ఎత్తులను చిత్తు చేస్తున్న మీకు యావత్ భారతం వెన్నంటి ఉంటుంది అని విరాట్ తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు. 'భారత్, పాకిస్థాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల వేళ మన సైన్యం అసమాన ధైర్య సాహసాలను ప్రదర్శిస్తోంది. ఈ కష్ట సమయంలో మన ఆర్మీ యోధులు దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్నారు. అందుకే.. సైన్యానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. అందరి తరఫున ఆర్మీకి మద్ధతు, హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. దేశం కోసం సైనికులు, వాళ్ల కుటుంబసభ్యులు చేసే త్యాగాలు భారత్‌ను గొప్ప దేశంగా మారుస్తున్నాయి. జై హింద్' అని కోహ్లీ తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో వెల్లడించాడు.భద్రతా జాగ్రత్తలు..సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నందున పలువురు ఆటగాళ్లు భారత సైన్యానికి మద్దతుగా పోస్టులు పెడుతున్నారు. ప్రతిఒక్కరు దేశానికి మద్దతుగా నిలవాలని, సహనాన్ని పాటిస్తూ అధికారులు సూచించే భద్రతా జాగ్రత్తలు పాటించాలని భారత జట్టు వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ దేశ ప్రజలను కోరాడు. హిట్‌మ్యాన్ మాదిరిగానే కోహ్లీ సైతం సైన్యానికి సంఘీభావం తెలుపుతూ.. ప్రజల్ని అప్రమత్తంగా ఉండాలని విన్నవించాడు.ఐపీఎల్ 18వ సీజన్‌లో అర్ధ శతకాలతో చెలరేగుతున్న కోహ్లీ.. ఆర్సీబీ తొలి టైటిల్ కలను సాకారం చేయాలనే కసితో ఉన్నాడు. అయితే.. గురువారం ఢిల్లీ, పంజాబ్ మ్యాచ్ అర్ధాంతరంగా రద్దు చేసిన బీసీసీఐ వారం రోజుల పాటు ఐపీఎల్‌ను వాయిదా వేసిన విషయం తెలిసిందే. దేశం కంటే ఏదీ ఎక్కువ కాదని చెప్పిన బీసీసీఐ పరిస్థితులు చక్కబడ్డాక ఐపీఎల్ తదుపరి మ్యాచ్‌లకు కొత్త షెడ్యూల్ ప్రకటించనుంది.ఇవి కూడా చదవండి భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా రక్త నిల్వలు అందుబాటులో ఉంచాలి : డాక్టర్ రఘు నెల రోజుల్లోనే యూటర్న్.. ముంబైకి ఆడనున్న యశస్వీఅర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన

# సరిహద్దుల్లో ఉద్రిక్తతలు.. భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో శుక్రవారం స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. జమ్మూ, పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌లపై దాడికి విఫల ప్రయత్నాలను భారత్ విజయవంతంగా తిప్పికొట్టింది. ఈ క్రమంలో శుక్రవారం మార్కెట్లు భారీ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. గత సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 78,968.34 వద్ద నష్టాల్లో మొదలైంది. సెన్సెక్స్ ప్రారంభంలోనే 400 పాయింట్లు పతనమైంది. ప్రస్తుతం సెన్సెక్స్ 800 పాయింట్ల నష్టంతో 79,533.84 పాయింట్ల వద్ద కొనసాగుతు న్నది. మరో వైపు నిఫ్టీ 260.8 పాయింట్లు తగ్గి 24,013 పాయింట్ల వద్ద కదలాడుతున్నది. మార్కెట్‌లో దాదాపు 555 షేర్లు లాభపడగా.. 2618 షేర్లు నష్టపోయాయి. మరో 109 షేర్లు మాత్రం మారలేదు.నిఫ్టీలో టైటాన్, లార్సెన్, భారత్ ఎలక్ట్రికల్, టాటా మోటార్స్, హీరో మోటోకార్ప్, ఎస్‌బీఐ, ఏషియన్ పేయింట్స్, ఓఎన్‌జీసీ, విప్రో లాభపడ్డాయి. జియో ఫైనాన్షియల్, ట్రెంట్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టీపీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎటర్నల్, గ్రాసిమ్ నష్టాల్లో కొనసాగుతున్నాయి. మార్చి 31తో ముగిసిన త్రైమాసికంలో ఏకీకృత లాభం 25 శాతం పెరిగి రూ.5,497 కోట్లకు చేరుకున్నట్లు లార్సెన్ అండ్ టూబ్రో నివేదించిన తర్వాత 4 శాతానికిపైగా పెరిగింది. టైటాన్ కంపెనీ కూడా 4 శాతానికి పైగా పెరిగింది. మార్చి త్రైమాసికంలో టాటా గ్రూప్ సంస్థ ఏకీకృత లాభంలో 13 శాతం పెరిగినట్లు తెలిపింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు గురువారం రూ.2,007.96 కోట్ల విలువైన షేర్లనుకొనుగోలుచేశారనిఎక్స్ఛేంజ్‌డేటాతెలిపింది

# భారత మార్కెట్ బేఫికర్.. పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల ప్రభావం తాత్కాలికమే

**దీర్ఘకాలంలో లాభాల్నే పంచిన చరిత్ర దేశీయ సూచీలది ఒడిదొడుకుల్ని దాటుకొని మదుపరుల పెట్టుబడులు ప్రస్తుత పరిస్థితుల్లో నిపుణుల సూచనలేంటి?భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తకర పరిస్థితులు నెలకొన్నాయి.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'.. దాయాదిని ఆర్థికపరంగానూ కోలుకోలేని దెబ్బతీస్తున్నది.రెండు రోజుల్లో పాకిస్థాన్ స్టాక్ ఎక్సే ంజ్ 10వేల పాయింట్లకుపైగా నష్టపోయింది. భారతీయ స్టాక్ మార్కెట్లూ ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. అయితే భయపడాల్సిందేమీ లేదని ఈక్విటీల గత చరిత్రనే చెప్తున్నది.**




**ముంబై,** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'.. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల్ని తీవ్రతరం చేసింది. ఇరు దేశాల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇవి అటు పాకిస్థాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్, ఇటు భారతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లనూ ప్రభావితం చేస్తున్నాయి. బుధ, గురువారాల్లో పాకిస్థాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఏకంగా 10వేల బుధవారం లాభాల్లో ముగిసినా.. గురువారం మాత్రం దేశీయ సూచీలు నష్టాలకే పరిమితమయ్యాయి. అయితే ఈ నష్టాలు తాత్కాలికమేనని గతంలో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకున్నప్పుడు భారత స్టాక్ అర్థమవుతున్నది.ఇదీ సంగతి.1999 నుంచి చూస్తే ఇప్పటిదాకా భారత్-పాక్ మధ్య చోటుచేసుకున్నాయి. ఇందులో మెజారిటీ సమయాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు మదుపరులకు లాభాలనే పంచాయి. అమెరికా స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదైన టాప్-500 కంపెనీల షేర్ల తీరుతెన్నులను ప్రతిబింబించే ఎస్‌అండ్‌పీ 500 ఇండెక్స్‌తో పోల్చితే ఆయా సమయాల్లో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ, 30 షేర్ల సెన్సెక్స్ ప్రదర్శన ఎంతో మెరుగ్గా ఉన్నది మరి. ఆయా ఘటనలు జరిగిన రోజుల్లో సూచీ నష్టాలకు లోనైనా.. ఆ తర్వాత మాత్రం లాభాల్లోనే దూసుకెళ్లింది. ప్రతీసారీ సూచీలు త్వరగానే కోలుకున్నాయి. ముఖ్యంగా దాయాది దేశానికి ధీటుగా భారత్ స్పందించిన ప్రతిసారీ మదుపరుల్లో ఉత్సాహం ఉరకలెత్తింది. విదేశీ మదుపరులూ పెట్టుబడుల ప్రవాహానికి మద్దతు పలకడం గమనార్హం. కార్గిల్ యుద్ధం, పార్లమెంట్‌పై ఉగ్రదాడి, ముంబై ఉగ్రదాడులు, పఠాన్ కోట్ దాడి.. ఆ పోర్ట్‌ఫోలియో మదుపరులు (ఎఫ్‌పీఐ) ప్రాధాన్యతనిచ్చారు.ఆతిథ్య, విమాన, రక్షణ షేర్లను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయి. కలగడం వల్ల హోటల్స్, ఏవియేషన్ కంపెనీల షేర్లు నష్టాలకు గురవుతుంటే.. డిఫెన్స్ వచ్చిపడుతున్నది. పరిస్థితులు చక్కబడ్డాక పుంజుకుంటున్నాయి. అయితే డిఫెన్స్ చెప్తున్నాయి.దేశీయ మార్కెట్‌కు వార్ సెగ 'ఆపరేషన్ సిందూర్', ఆ తర్వాత భారత్-పాక్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో భారతీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 411.97 పాయింట్లు లేదా 0.51 శాతం కోల్పోయి 80,334.81 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 80,927.99 వద్దకు పెరిగినా.. మరో దశలో 79,987.61 వద్దకు క్షీణించింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 140.60 పాయింట్లు లేదా 0.58 శాతం పడిపోయి 24,273.80 వద్ద నిలిచింది. ఇంట్రా-డేలో 264.20 పాయింట్లు పతనం కావడం గమనార్హం. అయితే బుధవారం సూచీలు లాభాల్లోనే స్థిరపడ్డ విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజా నష్టాలు.. మదుపరుల సంపదను రూ.5 లక్షల కోట్లకుపైగా హరించుకుపోయేలా చేశాయి. ఈ ఒక్కరోజే రూ.5,00,037.74 కోట్లు దిగజారి బీఎస్ఈ రూ.4,18,50,596.04 కోట్లకు బ్యాంకింగ్ నష్టాల్లో పాక్ సూచీ పాకిస్థాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (పీఎస్ఎక్స్)లో నష్టాల వరద పారుతున్నది. పాక్ కవ్వింపు చర్యలకు భారత్ ధీటుగా బదులిస్తుండటం, అంతర్జాతీయ సమాజం నుంచి దాయాది దేశంపై పెరుగుతున్న ఒత్తిళ్ల నడుమ.. మదుపరులు పెద్ద ఎత్తున పెట్టుబడుల ఉపసంహారణలకు దిగుతున్నారు. ఈ క్రమంలోనే గురువారం మరో 6,500 పాయింట్లదాకా పీఎస్ఎక్స్ ఇండెక్స్ పతనమైంది. 6,482.21 పాయింట్లు లేదా 5.89 శాతం క్షీణించి 1,03,526.82 వద్ద ముగిసింది. బుధవారం 3,521 పాయింట్లు (3.10 264.20 పాయింట్లు పతనం కావడం శాతం) పడిపోయిన విషయం తెలిసిందే. ఒకానొక దశలోనైతే 6,561 పాయింట్లు దిగజారింది. గురువారం సైతం ఇంట్రా-డేలో 6,948.73 పాయింట్లు కోల్పోయింది. దీంతో ఈ రెండు రోజుల్లోనూ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌ను పీఎస్ఎక్స్ వర్గాలు ఆపేశాయి. ఈ నష్టాల దెబ్బకు పాక్ ఆర్థిక మంత్రిత్వ శాఖ చెప్తున్న ధైర్య వచనాలు కూడా ఏమాత్రం ఫలితాన్నివ్వలేకపోతున్నాయి. మొత్తానికి గత రెండు రోజుల్లో 10వేల పాయింట్లకుపైగా నష్టాలను పీఎస్ఎక్స్ మూటగట్టుకున్నది. అప్రమత్తత అవసరం 'ఆపరేషన్ సిందూర్'తో భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తక్షణమే మార్కెట్ ఒడిదొడుకులకు దారితీశాయి. అయితే పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నది. కార్గిల్ వార్, ముంబై ఉగ్రదాడుల సమయాల్లో 4 శాతం.. పార్లమెంట్ దాడి, బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్ వేళల్లో 3 శాతం చొప్పున సెన్సెక్స్, నిఫ్టీ క్షీణించాయి. కానీ ఇది తాత్కాలికం. దీర్ఘకా లంలో ఇన్వెస్టర్లకు మంచి లాభాలనే పంచాయి.

# నెల రోజుల్లోనే యూటర్న్.. ముంబైకి ఆడనున్న యశస్వీ



ఐపీఎల్ 18వ సీజన్‌లో దంచికొడుతున్న యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్యూటర్న్ తీసుకున్నాడు. వచ్చే సీజన్ నుంచి గోవా కు ఆడాలనుకున్న అతడు తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. దేశవాళీలో ఇంతకుముందు లానే ముంబైజట్టుకే ఆడేందుకు సిద్ధమయ్యాడీ చిచ్చరపిడుగు. ఈ క్రమంలోనే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోసం రాసిన లేఖను వెనక్కి తీసుకున్నాడీ యువకెరటం. అంతేకాదు వచ్చే రంజీ సీజన్‌లో తన పేరును పరిశీలించాలని ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు అప్పీల్ చేసుకున్నాడు యశస్వీ.దాంతో, ఈ యంగ్‌స్టర్ రాకతో తమ జట్టు బ్యాటింగ్ బలం పెరుగుతుందనుకున్న గోవాకు నిరాశే మిగిలింది. వచ్చే దేశవాళీ సీజన్‌కు తనను ముంబై క్రికెటర్‌గానే పరిగణించాలని యశస్వీ ఎంసీఏకు లేఖ రాశాడని పీటీఐ పేర్కొన్నది. 'వచ్చే ఏడాది నుంచి గోవాకు దేశవాళీ క్రికెట్ ఆడాలనే ఆలోచనను విరమించుకున్నా. అందుకే.. ఎంసీఏ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోరుతూ రాసిన లేఖను ఉపసంహరించుకుంటున్నా.అండర్ -19 నుంచి ముంబైకి టీమిండియా భవిష్యత్ తారగా ఎదుగుతున్న యశస్వీ అండర్ -19 నుంచి ముంబైకి ఆడుతున్నాడు. ఈ లెఫ్ట్ హ్యాండర్ 2019లో ఆ జట్టు తరఫునే ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకూ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఈ యంగ్‌స్టర్ 53.93 సగటుతో 863 పరుగులు సాధించాడు. అందులో రెండు శతకాలు, రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక వ్యక్తిగత స్కోర్.. 181.అయితే.. గత సీజన్‌లో ముంబై సారథి అజింక్యా రహానేకిట్ బ్యాగ్‌ను యశస్వీ తన్నాడని.. అందుకే అతడిని పక్కన పెట్టేశారనే వార్తలు వినిపించాయి. ఈ నేపథ్యంలోనే యశస్వీ జట్టు మారాలని నిర్ణయించుకున్నాడు. ముంబైకి గుడ్ బై చెప్పేసి గోవా తరఫున బరిలోకి దిగాలని అనుకున్నాడు. కానీ, చివరకు తన ఆలోచనను విరమించుకొని.. మళ్లీ తన సొంత టీమ్‌కే ఆడేందుకు సన్నద్ధం అవతున్నాడీ కుర్రాడు.

# ఐపీఎల్‌కు వారం రోజులు బ్రేక్ త్వరలోనే కొత్త షెడ్యూల్ ప్రకటన




భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల ప్రభావం ఐపీఎల్ 18వ సీజన్‌పై పడింది. ఆటగాళ్ల భద్రత దృష్ట్యా గురువారం ధర్మశాలలో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ అర్ధాంతరంగా ఆపేసిన బీసీసీఐ.. మెగా టోర్నీని నిరవధికంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే. అయితే.. శుక్రవారం మధ్యాహ్నం మరో ప్రకటనలో వారం రోజుల పాటు ఐపీఎల్ మ్యాచ్‌లకు బ్రేక్ ఇస్తున్నట్టు బీసీసీఐ వివరించింది. అనంతరం పరిస్థితులను బట్టి.. ప్రభుత్వ ఆదేశాలను బట్టి లీగ్ కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటామని ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ వెల్లడించాడు.ధర్మశాలలో పంజాబ్, ఢిల్లీ మ్యాచ్‌ను రద్దు చేసిన బీసీసీఐ ఆటగాళ్ల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఐపీఎల్‌ను వారం పాటు వాయిదా వేసింది. అప్పటికీ సాధారణ పరిస్థితులు నెలకొనకుంటే ఫ్రాంఛైజీ యజమానులతో మాట్లాడి టోర్నీ నిర్వహణపై ఓ నిర్ణయానికి రానుంది బీసీసీఐ. ప్రస్తుతానికైతే ఐపీఎల్ 18వ సీజన్‌ను వారం రోజులకు వాయిదా వేశాం. బీసీసీఐ, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్, ఐపీఎల్ జట్ల యజమానులతో మాట్లాడాకే ఈ నిర్ణయం తీసుకున్నాం.ఆ తర్వాత మిగతా 16 మ్యాచ్‌ల షెడ్యూల్‌పై త్వరలోనే ప్రకటన వెలువరిస్తాం. ఫ్రాంఛైజీ యజమానులు, బ్రాడ్‌క్యాస్టింగ్, స్పాన్సర్‌షిప్ సంస్థలతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటాం. మాకు భారత సైన్యంపై పూర్తి విశ్వాసం ఉంది. అయితే.. అందరి భద్రతను దృష్టిలో పెట్టుకొని ఐపీఎల్ మ్యాచ్‌లను వారానికి వాయిదా వేశాం అని బీసీసీఐ అధికారి ఒకరు వివరించారు.ఎలాంటి ఆదేశాలు రాలేదు ఐపీఎల్ వాయిదా గురించి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని ఛైర్మన్ అరుణ్ ధుమాల్ చెప్పాడు. 'ఆపరేషన్ సిందూర్ తర్వాత దేశ సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులను గమనిస్తున్నాం. పరిస్థితులు కాస్త ఉద్రిక్తంగానే ఉన్నాయి. కానీ ఇప్పటివరకూ మాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. అయితే.. ఆటగాళ్లు, సహాయక సిబ్బందిని తరలించడం కష్టమైన పని. అందుకే.. ఐపీఎల్ ఫ్రాంఛైజీలు, మీడియా, బ్రాడ్‌కాస్టింగ్ సంస్థలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకుంటాం' అని అరుణ్ వెల్లడించాడు.

# రూపాయికి చిల్లులు.. 81 పైసలు పడిపోయిన విలువ



**ముంబై,** దేశీయ కరెన్సీకు మరిన్ని చిల్లులు పడ్డాయి. భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య యుద్ధమేఘాలు కమ్ముకుంటుండటంతో దేశీయ కరెన్సీ భీకర నష్టాల్లోకి జారుకున్నది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 81 పైసలు నష్టపోయి 85.58 వద్ద ముగిసింది. గడిచిన రెండేండ్లలో ఒకేరోజు ఇంతటి స్థాయిలో పతనం చెందడం ఇదే తొలిసారి.ఇరు దేశాల ఫారెక్స్ మార్కెట్లో అలజడి సృష్టించిందని ఫారెక్స్ ట్రేడర్ వెల్లడించారు. 84.61 వద్ద ప్రారంభమైన దేశీయ కరెన్సీకు మరిన్ని చిల్లులు పడ్డాయి. భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య యుద్ధమేఘాలు కమ్ముకుంటుండటంతో దేశీయ కరెన్సీ భీకర నష్టాల్లోకి జారుకున్నది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 81 పైసలు నష్టపోయి 85.58 వద్ద ముగిసింది.డాలర్-రుపీ ఎక్స్ఛేంజ్ రేటు ఇంట్రాడేలో 84.52 నుంచి 85.77 శ్రేణిల్లో కదలాడింది. చివరకు ఫారెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 81 పైసలు కోల్పోయి 85.58 వద్ద ముగిసింది. సెప్టెంబర్ 22, 2022న పడిపోయిన 83 పైసల తర్వాత ఇదే రెండో అతిపెద్ద పతనం.

# కెనరా బ్యాంక్ ఆకర్షణీయం



## క్యూ4లో రూ.5,070 కోట్ల లాభం

**ముంబై, :** ప్రభుత్వరంగ సంస్థ కెనరా బ్యాంక్ అంచనాలకుమించి రాణించింది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను బ్యాంక్ రూ.5,070 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.3,951 కోట్ల నికర లాభంతో మొండి బకాయిల కోసం నిధుల కేటాయింపులు తగ్గుముఖం పట్టడం, ఇతర ఆదాయం భారీగా పెరగడం వల్లనే లాభాల్లో భారీ వృద్ధి నమోదైందని బ్యాంక్ ఎండీ, సీఈవో కే సత్యనారాయణ రాజు తెలిపారు.వడ్డీయేతర ఆదాయం ఏడాది ప్రాతిపదికన 21.74 శాతం ఎగబాకి రూ.6,351 కోట్లుగా నమోదైంది. గత త్రైమాసికంలో కొత్తగా రూ.2,655 కోట్ల రుణాలు మొండి బకాయిల జాబితాలోకి చేరాయని, అలాగే బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 3.34 శాతం నుంచి 2.94 శాతానికి దిగొచ్చింది. మొండి బకాయిలను రూ.1,831 కోట్లకు తగ్గాయని ఆయన చెప్పారు. మరోవైపు, గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.4 లేదా 200 శాతం డివిడెండ్‌ను బ్యాంక్ బోర్డు ప్రతిపాదించింది.

# కియా కారెన్స్ క్లావిస్ మోడల్




**న్యూఢిల్లీ, :** దక్షిణ కొరియాకు చెందిన వాహన సంస్థ కియా.. దేశీయ మార్కెట్‌కు మరో మాడల్‌ను పరిచయం చేసింది. కారెన్స్ విభాగాన్ని మరింత బలోపేతం చేయడంలోభాగంగా 'క్లావిస్' మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దేశీయంగా అత్యంత ప్రజాదరణ పొందిన మల్టీ-పర్పస్ వాహనమైన కారెన్స్‌లోనే ఇది ప్రీమియం వెర్షన్‌ను ప్రవేశపెట్టింది. ప్రస్తుతానికి ధర, ఇతర వివరాలు వెల్లడించలేదు. 1.5 లీటర్ల పెట్రోల్, డీజిల్ ఇంజిన్ కలిగిన ఈ మాడల్‌లో ఆరు స్పీడ్ గేర్లు, 26 ఇంచుల డిస్‌ప్లే వంటి ఫీచర్స్‌తో తీర్చిదిద్దింది.ఈ మాడల్ కోసం దేశవ్యాప్తంగా ఉన్న డీలర్ల వద్ద రూ.25 వేలు ముందస్తుగా చెల్లించి బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని కంపెనీ నేషనల్ హెడ్, హర్దీప్ సింగ్ తెలిపారు. ఈ నూతన మాడల్‌తో మల్టీపర్పస్‌తోపాటు ఎస్‌యూవీ విభాగంలో పోటీ మరింత తీవ్రతరంకానున్నదన్నారు. గడిచిన సంవత్సరంలో 60 వేల యూనిట్ల వాహనాలను విక్రయించగా, ఈ నూతన మాడల్‌తో ఈ ఏడాది 20-25 శాతం వృద్ధిని సాధించే అవకాశాలున్నాయని పేర్కొన్నారు.

## అల్లు వారబ్బాయిని పెళ్లెప్పుడు అని అడిగిన సుమ..

# షాకింగ్ సమాధానం ఇచ్చాడుగా..!

శ్రీ విష్ణు నటిస్తున్న తాజా చిత్రం సింగిల్. ఈ మూవీకి సంబంధించిన టీజర్ ఇటీవల విడుదల కాగా, ఇది భారీ అంచనాలు పెంచింది.అయితే తాజాగా సింగిల్ ప్రమోషన్స్ లో భాగంగా టాలీవుడ్ సింగిల్స్‌ని గెస్ట్‌లుగా పిలిచి ఫన్నీ ప్రశ్నలు వేశారు. ఈ క్రమంలో భాగంగా అల్లు శిరీష్‌ని యాంకర్ సుమ పెళ్లి ఎప్పుడు అని అడిగేసింది. మా అమ్మానాన్నలకంటే ఎక్కువగా మీరే అడుగుతున్నారు.. ఏమైనా సంబంధాలు చూస్తారా? అని సుమకి శిరీష్ కౌంటర్ వేశాడు. అంతేకాకుండా తనకి సింగిల్ లైఫ్ చాలా బాగుంది అని, పెళ్లి చేసుకోవద్దని చాలా మంది చెబుతున్నారని శిరీష్ అన్నాడు.తన తండ్రి అల్లు అరవింద్ కూడా పదేళ్ల నుండి పెళ్లి చేసుకోమని వెంటపడుతున్నాడట. అయితే పెళ్లి చేసుకోమని ఎంత అడిగిన శిరీష్ మాత్రం మూవీపై ఆసక్తి



చూపడం లేదని తెలుస్తుంది. పెళ్లి కంటే సింగిల్‌గా ఉంటేనే బాగుంటుందని అల్లు శిరీష్ అంటున్నాడు. మీ ఇంట్లోనే బెస్ట్ ఎగ్జాంపుల్ ఉంది.. బన్నీ పెళ్లి చేసుకుని హాయిగా ఉన్నాడు కదా అని సుమ అంటే.. నేను సింగిల్‌గా కూడా హ్యాపీగానే ఉన్నాను కదా అని రివర్స్ పంచ్ వేశాడు శిరీష్. దాంతో శిరీష్ ఇక తన నిర్ణయం మార్చుకునేలా కనిపించడం లేదంటూ హ్యాండ్సప్ అనేసింది సుమ.సారీ అరవింద్ గారు.. మీరు పదేళ్ల నుంచి చేయలేనేది నేను ఒక్క ఈవెంట్‌లో ఎలా చేయగలను అంటూ అక్కడినుండి వెళ్లిపోయింది సుమ. శిరీష్ ఇంకా సింగిల్ లైఫ్‌నే కోరుకుంటున్నాడని, అందుకే శిరీష్‌ను సింగిల్స్‌కు బ్రాండ్ అంబాసిడర్ అని చెప్పేసింది సుమ.ఒకప్పుడు డిఫరెంట్ లుక్‌తో కనిపించే అల్లు శిరీష్ ఇప్పుడు వెరైటీ లుక్‌లో దర్శనం ఇచ్చాడు. తన లుక్‌ను, హెయిర్ స్టైల్‌ను పూర్తిగా మార్చేశాడు. ఏదైనా సినిమా కోసం ఇలా మారిపోయాడా? లేదంటే నార్మల్‌గానే లుక్ ఛేంజ్ చేశాడా? అన్నది తెలియాల్సి ఉంది. ఊర్వశీవో రాక్షసివో సినిమా షూటింగ్, ప్రమోషన్స్ టైంలో అను ఇమాన్యుయేల్‌తో క్లోజ్‌గా ఉన్నారని, వారిద్దరు పెళ్లి చేసుకోనున్నారని ప్రచారం జరిగింది. కాని అవన్నీ పుకార్లుగానే మిగిలిపోయాయి.

## రోజా, మంచు లక్ష్మీ మాస్ డ్యాన్స్.. బిత్తరపోతారు

ప్రస్తుతం జీ తెలుగులో సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సక్సెస్ ఫుల్‌గా సాగుతుంది. తాజాగా ఫైనల్ ఎపిసోడ్ జరగగా, ఈ కార్యక్రమానికి మంచు లక్ష్మీ, రోజా గెస్ట్‌లుగా హాజరయ్యారు. అంతేకాదు చిందులేసి గత్తరలేపారు. యాంకర్ రవి ఓ స్పెషల్ వీడియోని షేర్ చేయగా, అందులో వారి డ్యాన్స్ చూసి నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేశాడు. ఈ కార్యక్రమానికి యాంకర్ రవి హెూస్ట్ గా ఉన్నాడు .మంచు లక్ష్మి, రోజా గెస్ట్‌లుగా హాజరై మాస్ డ్యాన్సులు చేసారు. వారి డ్యాన్స్‌కి సంబంధించిన వీడియోని రవి తన సోషల్ మీడియాలో షేర్ చేసాడు.తొలుత యాంకర్ రవి, మంచు లక్ష్మి కలిసి మాస్ డ్యాన్స్ చేయగా, ఆ తర్వాత రవి, రోజా కలిసి డ్యాన్స్ వేశారు. అనంతరం రవి, మంచు లక్ష్మి, రోజా ముగ్గురూ కలిసి డ్యాన్స్ వేశారు. ప్రస్తుతం ఈ డ్యాన్స్ నెట్టింట వైరల్‌గా మారింది. మంచు లక్ష్మీ, రోజాలు ఈ రేంజ్‌లో మాస్ డ్యాన్స్ వేస్తారా అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. రవి వీడియోని



కొంచెం ఫాస్ట్ మోడ్ లో పెట్టడంతో వారు మరింత మాస్ గా డ్యాన్స్ వేసినట్టు అనిపిస్తుంది. ప్రస్తుతానికి ప్రోమో నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇక వీరిద్దరు షోలో మాములు రచ్చ చేసి ఉండరని కొందరు కామెంట్ చేస్తున్నారు.ఈ ఆదివారం (మే 11) రాత్రి 9 గంటలకి ఫినాలే ఎపిసోడ్ టెలికాస్ట్ కాబోతుంది.వైసీపీలో ఉన్నప్పుడు మంత్రిగా ఉన్న రోజా షోస్‌కి దూరంగా ఉంది. ఎప్పుడైతే వైసీపీ దారుణంగా ఓడిందో ఇక రోజా మళ్లీ బుల్లితెరవైపు అడుగులు వేసింది. డ్రామా జూనియర్స్ షోలో జడ్జీగా కొనసాగుతున్నారు. ఇందులో అనిల్ రావిపూడి మరో జడ్జీగా ఉన్నారు. ఈ షోని సుడిగాలి సుధీర్ హెూస్ట్ చేస్తున్నాడు. ఇప్పుడు సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ ఫినాలేకి గెస్టుగా వచ్చారు. యాంకర్ రవి-అషూరెడ్డి ఈ షోని హెూస్ట్ చేస్తుండగా, ఇందులో మొత్తం 16 జంటలు టైటిల్ కోసం పోటీ పడ్డాయి. మరి చివరిగా టైటిల్ గెలిచేది ఏ సీరియల్ టీమ్ అనేది

## రౌడీ హీరో బర్త్ డే స్పెషల్..14 ఫస్ట్ లుక్ రిలీజ్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ నేడు తన 36న పుట్టినరోజుని జరుపుకుంటున్నారు. ఇక విజయ్ బర్త్‌డే కానుకగా ఆయన నటిస్తున్న సినిమాల్లో నుంచి అప్‌డేట్స్ వస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కింగ్‌డమ్ నుంచి కొత్త పోస్టర్ విడుదల కాగా.. తాజాగా తన నెక్స్ట్ ప్రాజెక్ట్ వీడి14కి సంబంధించి బర్త్‌డే విషెస్ తెలుపుతూ కొత్త పోస్టర్‌ను పంచుకుంది చిత్రయూనిట్. అయితే ఈ పోస్టర్‌లో విజయ్ ముఖాన్ని చూపించలేదు. చేస్తున్నట్లుగా ఉంది. కేవలం వీపు భాగాన్ని మాత్రమే చూపించారు. ఈ పోస్టర్‌లో విజయ్ కండల తిరిగిన శరీరంతో ఆకట్టుకుంటున్నాడు. దీంతో ఈ పోస్టర్ క్షణాల్లో వైరల్ అవ్వగా, అభిమానులు సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు శ్యామ్ సింగరాయ్ దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించబోతుంది. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో



రాయలసీమ నేపథ్యంలో 1854 1878 మధ్య కాలంలో జరిగే ఆసక్తికర కథాంశంతో రూపొందనుంది. దీంట్లో విజయ్ ఓ యోధుడి పాత్రలో కనిపించనున్నట్లు చిత్ర వర్గాలు ఇప్పటికే ప్రకటించాయి. ఈ సినిమాలో రష్మిక కథానాయికగానటించబోతున్నట్లు సమాచారం.

## మద్యం మత్తులో హంగామా.. 'జైలర్' నటుడు వినాయకన్ అరెస్ట్

రజనీకాంత్ జైలర్ సినిమాతో గుర్తింపు తెచ్చుకుని మలయాళ చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన నటుడు వినాయకన్‌ను కేరళ పోలీసులు అరెస్ట్ చేశారు. మద్యం మత్తులో ఓ హెూటల్‌లో సిబ్బందితో వాగ్వాదానికి దిగడంతో ఆయనను పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై ఆయనను విడుదల చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వినాయకన్ ఓ సినిమా షూటింగ్ నిమిత్తం ఈ నెల 2వ తేదీ నుంచి కొల్లంలోని ఓ హెూటల్‌లో బస చేస్తున్నారు. గురువారం ఆయన హెూటల్ నుంచి చెక్ అవుట్ చేస్తుండగా మద్యం మత్తులో సిబ్బందితో గొడవపడ్డారు. దీంతో హెూటల్ సిబ్బంది అంచలుమూడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వినాయకన్‌ను అదుపులోకి



తీసుకుని వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కేరళ పోలీస్ చట్టంలోని సెక్షన్ 118 (ఎ) కింద కేసు నమోదు చేశారు. ఈ సెక్షన్ ప్రకారం, బహిరంగ ప్రదేశంలో మద్యం మత్తులో ఉంటే చర్యలు తీసుకుంటారు.ఈ ఘటనపై పోలీసు అధికారి మాట్లాడుతూ, వినాయకన్ బాగా మద్యం తాగి ఉన్నారు. ఆయన పోలీసులతో సహా అందరినీ గట్టిగా అరుస్తూ అసభ్య పదజాలంతో దూషించారు" అని తెలిపారు. వినాయకన్‌తో పాటు ఉన్న వారిలో ఒకరు పూచీకత్తు సమర్పించడంతో ఆయనను స్టేషన్ బెయిల్ పై విడుదల చేసినట్లు పోలీసులు వెల్లడించారు.కాగా, నటుడు వినాయకన్ గతంలోనూ పలుమార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. కొద్ది నెలల క్రితం మద్యం మత్తులో తన ఇంటి పక్కన వారితో గొడవపడినందుకు ఆయనను మందలించారు. అంతకుముందు కొచ్చి విమానాశ్రయంలో సీఐఎస్ఎఫ్ సిబ్బందితో వాగ్వాదానికి దిగడం కూడా జరిగింది. తాజా ఘటనతో ఆయన మరోసారి వార్తల్లో నిలిచారు.

## నాని-సుజీత్ మూవీకి లైన్ క్లియర్ టైటిల్ కూడా ఫిక్స్ అయినట్టేనా?

నేచురల్ స్టార్ నాని వరుస సక్సెస్‌లతో దూసుకుపోతున్నాడు. ఆయన నిర్మాతగా వ్యవహరించిన కోర్టు చిత్రం మంచి విజయం సాధించింది. ఇక నటుడిగా హిట్ 3తో పెద్ద సక్సెస్ సాధించాడు. ఇక ఇప్పుడు ది ప్యారడైజ్ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీతోను పెద్ద హిట్ కొడతాడని భావిస్తున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ పై అభిమానులు భారీ అంచనాలు అయితే ఉన్నాయి. రియలిస్టిక్ డ్రామాగా ఈ మూవీతో సరికొత్త చరిత్ర సృష్టిస్తాడని అంటున్నారు. అయితే లైనప్ చాల పెద్దగానే ఉన్నట్టు తెలుస్తుంది. నానికి చాలా కాలం క్రితమే సుజీత్ దర్శకత్వంలో ఓ సినిమా చేయాల్సి ఉంది.అయితే సుజిత్.. పవన్ కళ్యాణ్‌తో ఓజీ చేస్తుండగా , ఈ ప్రాజెక్ట్ చాన్నాళ్లుగా పెండింగ్‌లో ఉంది. రాజకీయాల్లో పవన్ బిజీగా ఉండటంతో మధ్యలో షూటింగ్ నిలిచినా, రీసెంట్ గా ఆయన డేట్స్ ఇచ్చి మరల సెట్స్ పైకి వచ్చారు. ఓజీ వచ్చే ఆగస్టు-సెప్టెంబర్ లో విడుదల కానుందని తెలుస్తుంది. ఆ తర్వాత సుజీత్ పూర్తి స్థాయిలో నాని ప్రాజెక్ట్



పై ఫోకస్ చేయనున్నాడు. దసరా తర్వాత ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభమవుతాయని, వచ్చే ఏడాది ప్రారంభంలో చాన్నాళ్లుగా పెండింగ్‌లో ఉంది. రాజకీయాల్లో షూటింగ్ మొదలవుతుందని టాక్ వినిపిస్తోంది. నాని రీసెంట్‌గా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ సినిమా 2027లో రిలీజ్ అవుతుందని చెప్పడం మనం చూశాం.ఈ ప్రాజెక్ట్ కు బ్లడీ రోమియో అనే టైటిల్ ను ఫిక్స్ చేశారని ఇప్పటికే ఫిల్మ్ నగర్ లో గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తారని సమాచారం. ఇక ఇదిలా ఉంటే నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వం వహించిన హిట్ సినిమాతో ఇప్పటికే రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టారు నాని. ఇప్పుడు ప్యారడైజ్ మూవీ సెట్స్ లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతునా న్రు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఆ భారీ హిట్ అవుతుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు

## 'సింగిల్' మూవీ రివ్యూ.. మళ్లీ హిట్టు కొట్టిన శ్రీవిష్ణు.!

సినిమా పేరు : సింగిల్ తారాగణం: శ్రీవిష్ణు, కేతిక శర్మ, ఇవానా, వెన్నెల కిశోర్, వీటీవీ గణేష్..దర్శకత్వం: కార్తీక్ రాజు నిర్మాతలు: విద్య కొప్పినీడి, భాను ప్రతాప్, రియాజ్ చౌదరి..నిర్మాణం: గీతా ఆర్ట్స్‌విడుదలకు ముందే మంచి బజ్ క్రియేటైన సినిమా 'సింగిల్'. ప్రతిష్ఠాత్మక గీతా ఆర్ట్స్ నుంచి వస్తున్న సినిమా కావడంతో సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. శ్రీవిష్ణు, కేతిక, ఇవానా.. ఇలా ఓ కొత్త కాంబినేషన్ కుదరడం కూడా సినిమాపై అంచనాలు ఏర్పడానికి ఓ కారణంగా చెప్పొచ్చు. ప్రమోషన్స్ విషయంలో మేకర్స్ ఎక్కడా రాజీ పడలేదు. విభిన్నంగా ముందుకెళ్లారు. దాంతో ఈ సినిమా చూడాలనే ఉత్సుకత ఆడియన్స్‌లో మొదలైంది. ఎట్టకేలకు శుక్రవారం 'సింగిల్' విడుదలైంది. మరి అనుకున్నట్లు అందరి అంచనాలను 'సింగిల్' నిజం చేసిందా? అనే ప్రశ్నకు సమాధానం తెలుసుకునే ముందు.. అసలు ఈ సినిమా కథేంటో తెలుసుకుందా.కథ:విజయ్(శ్రీవిష్ణు) ఓ బ్యాంక్‌లో ఉద్యోగి. తోటివారంతా లవర్స్‌తో సెటిలైపోతుంటే.. తానుమాత్రం ఇంకా సింగిల్‌గానే ఉండటం విజయ్ భరించలేకపోతుంటాడు. అలాంటి సందర్భంలో తనకు పూర్వ(కేతిక) తారసపడుతుంది. తొలి ప్రేమలోనే తను ప్రేమలో పడిపోతాడు. ఆమెను ప్రేమలో పడేసేందుకు సమస్త ప్రయత్నాలూ చేస్తుంటాడు. ఇదిలావుంటే.. హరిణి(ఇవానా) అనే డాన్స్ టీచర్ విజయ్‌ని ప్రేమిస్తూ వుంటుంది. విజయ్‌ని ఎలాగైనా ప్రేమలో పడేసేందుకు తను ప్రయత్నిస్తుంటుంది. మరి పూర్వని విజయ్ ప్రేమలో పడేశాడా? హరిణి విజయ్ ఇద్దరిలో ఎవరి ప్రేమ గెలిచింది? ప్రేమ అంటూ గెలిస్తే.. మరి ఈ సినిమాకు 'సింగిల్' అనే టైటిల్ ఎందుకు పెట్టారు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ.విశ్లేషణ:'సింగిల్' అనేది నిజంగా ఓ సింపుల్ కథ. ఇలాంటి కథలతో సినిమాలు చేస్తే సక్సెస్ తేలిగ్గా కొట్టేయొచ్చు. ఇదొక సరదాగా సాగిపోయే ట్రైయాంగిల్ లవ్‌స్టోరీ. క్యారెక్టర్ల మధ్య సాగే కన్‌ఫ్యూజనే ఈ సినిమా కథనం. రెండున్నర గంటలపాటు హాయిగా నవ్వుకునేలా దర్శకుడు




కార్తీక్‌రాజు ఈ సినిమాను మలిచాడు. సినిమా బిగినింగ్ నుంచి ఎండింగ్ దాకా ఎక్కడా బోర్ కొట్టదు. హీరో తొందరపడి ఓ అమ్మాయిని పోగొట్టుకుంటాడు. ఆలస్యం చేసి మరో అమ్మాయిని దూరం చేసుకుంటాడు. ఈ నేపథ్యంలో ఈ ముగ్గురి మధ్య సాగిన డ్రామాను చాలా ఆసక్తికరంగా తెరకెక్కించాడు దర్శకుడు కార్తీక్‌రాజు. పైకి అల్లరిగా సరదాగా కనిపిస్తున్నా.. అంతర్లీనంగా మంచితనం, బాధ్యత కలిగిన వ్యక్తిగా హీరోను చూపించడం బావుంది. శ్రీవిష్ణు, వెన్నెల కిశోర్ కాంబినేషన్‌లో వచ్చే సన్నివేశాలన్నీ కడుపుబ్బా నవ్వించాయి. అలాగే.. ఇద్దరు హీరోయిన్లతో శ్రీవిష్ణు సీన్స్ కూడా యువతరాన్ని కట్టి పడేస్తాయి. కేవలం నవ్వించడానికి మాత్రమే రూపొందిన సినిమా ఇది.నటీనటులు:శ్రీవిష్ణు తన కామెడీ టైమింగ్‌తో అద్భుతంగా నటించాడు. తన గత చిత్రాలను మించి జోష్‌గా ఇందులో కనపడ్డారాయన. నవ్వించడం మాత్రమే కాదు, ఎమోషనల్ సన్నివేశాలను కూడా తనదైన రీతిలో రక్తికట్టించాడు. ఈ సినిమాలో శ్రీవిష్ణు తర్వాత చెప్పుకోవాల్సిన క్యారెక్టర్ వెన్నెల కిశోర్. శ్రీవిష్ణుకు సరైన సపోర్ట్‌ని అందించి, సినిమా విజయంలో కీలక పాత్ర పోషించాడు వెన్నెల కిశోర్. ఆయన కామెడీ సినిమాకు ప్రధాన బలం. ఇక హీరోయిన్లు కేతిక, ఇవానా చాలా అందంగా కనిపించారు. చక్కగా నటించారు. వీటీవీ గణేష్ కామెడీ సినిమాకు మరో ఎస్సెట్. సినిమాలో చాలా చిన్న పాత్ర పోషించారు డా.రాజేంద్రప్రసాద్. ఆయన చేయదగ్గ పాత్ర అయితే కాదది. ఇక ఆయన నటన గురించి కొత్తగా చెప్పాల్సిన పనేముంది? మొత్తంగా ఇందులో పాత్ర ధారులంతా తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు.సాంకేతికంగా:ఓ చిన్న కథను.. అద్భుతమైన కథనంతో ముందుకు నడిపించిన దర్శకుడు కార్తీక్‌రాజును నిజంగా అభినందించాలి. మూడు పాత్రల చుట్టూ ఈ కథను తిప్పుతూ ఎక్కడా విసుగు లేకుండా సినిమాను రన్ చేశారాయన. నిజానికి చెప్పుకునేంత గొప్ప కథ కాదిది. కానీ చిన్న లైన్‌ని రెండున్నర గంటలపాటు హాయిగా నవ్వుకునేలా మలిచాడు దర్శకుడు. డైలాగులు కూడా బాగా రాసుకున్నాడు. కొన్ని కామెడీ డైలాగులు బాగా పేలాయి. వేల్‌రాజ్ సినిమాటోగ్రఫీ కూడా చాలా బావుంది. స్క్రీన్ అంతా రిచ్‌గా ప్రజెంట్ చేశారాయన. విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ కూడా బావుంది. ఎడిటింగ్, ప్రొడక్షన్ వ్యాల్యూస్ అన్నీ బావున్నాయి. బరువైన కథ, కథనాలను ఆశించి, ఈ సినిమాకు వస్తే నిరాశే మిగులుతుంది. కేవలం కాసేపు హాయిగా నవ్వుకోవాలనుకుంటే 'సింగిల్' బెస్ట్ ఆప్షన్.బలాలు:కథనం, నటీనటుల నటన, దర్శకత్వం, కెమెరా, మ్యూజిక్..లహీనత:కేవలం కథ రేటింగ్: 3.5/5

## భారత్-పాక్ మధ్య ఉద్రిక్తత.. అప్రమత్తంగా

# ఉండాలని రాజమౌళి విజ్ఞప్తి

భారత్ పాకిస్తాన్ దేశల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో, ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, భారత సైన్యానికి తన మద్దతును తెలియజేస్తూ దేశ ప్రజలకు ఒక ముఖ్యమైన సందేశాన్నిచ్చారు. దేశాన్ని ఉగ్రవాదం నుండి కాపాడుతున్న సాయుధ బలగాలను ఆయన ప్రశంసించారు. ఈ సున్నితమైన సమయంలో ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు."మన దేశాన్ని ఉగ్రవాదం నుండి కాపాడుతున్న ధైర్యవంతులైన మన భారతీయ సాయుధ బలగాలకు వందనం. వారి ధైర్యం స్ఫూర్తితో, శాంతి మరియు ఐక్యతతో కూడిన భవిష్యత్తును నిర్మించడానికి మనం ఒక దేశంగా కలిసి నిలబడదాం. మీరు భారత సైన్యం యొక్క కదలికలను చూసినట్లయితే, వారి ఫోటోలను లేదా వీడియోలను తీయవద్దు. వాటిని షేర్ చేయవద్దు. ఇలా చేయడం వలన మీరు శత్రువుకు సహాయం చేస్తున్న ప్రమాదం ఉంది. ధృవీకరించని వార్తలు లేదా పుకార్లను ఫార్వర్డ్ చేయడం



ఆపండి. మీరు శబ్దం సృష్టించాలని శత్రువు కోరుకుంటున్నాడు. ప్రశాంతంగా, అప్రమత్తంగా, సానుకూలంగా ఉండండి. విజయం మనదే, అని రాజమైళి రాసుకోచ్చాడు.సినిమాలభారత్ - పాకిస్తాన్ దేశల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో, ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, భారత సైన్యానికి తన మద్దతును తెలియజేస్తూ దేశ ప్రజలకు ఒక ముఖ్యమైన సందేశాన్నిచ్చారు. విషయానికొస్తే, రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుతో కలిసి 'ఎస్ఎస్ఎంబీ29 ఇలా చేయడం వలన మీరు శత్రువుకు సహాయం చేస్తున్న ప్రమాదం ఉంది. ధృవీకరించని వార్తలు లేదా పుకార్లను ఫార్వర్డ్ చేయడం ఆపండి. మీరు శబ్దం సృష్టించాలని శత్రువు కోరుకుంటున్నాడు. ప్రశాంతంగా, అప్రమత్తంగా, సానుకూలంగా ఉండండి. విజయం మనదే, అని రాజమైళి రాసుకోచ్చాడు. అనే ప్రాజెక్ట్ చేస్తున్నాడు. ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. రచయిత విజయేంద్ర ప్రసాద్ కథను అందిస్తున్నాడు.

## పాకిస్థాన్ కంటెంట్‌ను నిలిపివేయాలని లకు కేంద్రం ఆదేశం

ఇండో %-% పాక్ ఉద్రిక్తతలు నేపథ్యంలో భారత ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పాకిస్థాన్ నటులపై నిషేధం విధించిన భారత ప్రభుత్వం ఓటీటీలపై పడింది. దేశంలోని ఓటీటీ (%ాు%) వేదికల్లో పాకిస్థాన్‌కు చెందిన పాటలు, సినిమాలు, వెబ్ సిరీస్‌లు, పాడ్‌కాస్ట్‌ల స్ట్రీమింగ్‌ను తక్షణమే నిలిపివేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ గురువారం కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. జాతీయ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. భారతదేశంలో జరిగిన పలు ఉగ్రదాడుల్లో పాకిస్థాన్‌కు చెందిన ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ప్రమేయం ఉన్నట్లు గుర్తించామని తెలిపింది. సమాచార సాంకేతిక పరిజ్ఞాన చట్టం 2021లోని నిబంధనల ప్రకారమే ఈ ఆదేశాలు జారీ చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి



వస్తాయని ప్రభుత్వం తేల్చి చెప్పింది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియో, డిస్నీ హాట్‌స్టార్ వంటి ప్రముఖ ఓటీటీ వేదికలతో పాటు అన్ని మీడియా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లు, మధ్యవర్తులు పాకిస్థాన్‌కు చెందిన సినిమాలు, వెబ్ సిరీస్‌లు, పాటలు, పాడ్‌కాస్ట్‌లు మరియు ఇతర స్ట్రీమింగ్ కంటెంట్‌ను నిలి పివేయాలని ఆదేశించింది. సబ్‌స్క్రి ప్షన్ ద్వారా లేదా ఇతర మార్గాల్లో అందుబాటులో ఉంచినా ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది.ఈ చర్యల వలన గతంలో పాకిస్థాన్-నిర్మిత సినిమాలు, డ్రామాలను ప్రదర్శించిన భారతీయ ఓటీటీ వేదికలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. మరోవైపు ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యను భారతీయ చలనచిత్ర నిర్మాతలు, కళాకారులు స్వాగతించారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656